జి.వి.రెడ్డి అండ్ కో (రిజి)
H.O. గోపాలపురం. తూ.గో.జిల్లా.
బొల్లి వగైరా దర్శచర్మవ్యాధులకు
★ ప్రత్యేక చికిత్స ★
250 శాస్త్రీయ ఆయుర్వేదౌషధములు లభించును
కేటలాగు సలహాలకు నేడే వ్రాయండి
బ్రాంచి : మెయిన్ రోడ్ హనుమకొండ.

ఆంధ్రపత్రిక

కంచి
ధర్మవరం
బెంగుళూరు
బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు గవర్నరుపేట విజయవాడ.

Regd. No. M 5745 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 39

ఆదివారం 10-5-1964 ★★★ THE ANDHRAPATRIKA (WEEKLY EDITION) MADRAS 10 పుటలు : 13 నయాపైసలు

వస్త్రం, ఆహారపదార్థాల ధరల అదుపుకోసం గట్టిచర్యలు

భువనేశ్వర్ తీర్మానం అమలుకు వ్యక్తమయిన కాంగ్రెస్ ఉపసంఘం నివేదిక

ధాన్యవ్యాపారంపై వచ్చే రెండేళ్లలో ప్రభుత్వాధిపత్యం : బొంబాయి ఏ.ఐ.సి.సి. సభలో నివేదికపై చర్చ ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 9 :

ప్రజాస్వామ్యంపైన, సామ్యవాదంపైన భువనేశ్వర్‌లో జరిగిన కాంగ్రెస్ మహాసభ చేసినతీర్మానాన్ని అమలు పరచే మార్గాలను సూచించడానికై నియమించబడిన కాంగ్రెస్ ఉపసంఘం నివేదిక వివరాలు వెల్లడయినవి. తా మాశిస్తున్న సామ్యవాదవ్యవస్థ నెలకొని అది సత్యం కావాలి అంటే ఆహారపదార్థాల ధరలను, వస్త్రాలు వంటి నిత్యజీవితావసరవస్తువుల ధరలను క్రమబద్ధం చెయ్యడానికి వచ్చే రెండేళ్లలోను గట్టిచర్యలను తీసుకోవలసిందని ప్రభుత్వాన్ని ఈ ఉపసంఘంవారు ఆనివేదికపరంగా కోరారు.

ఈ అక్టోబరు నెంవేడ్డానికి, తృతీయ ప్రణాళికాంతానికి ఆహారధాన్యాల వ్యాపారంలో ఆధిపత్యం ప్రభుత్వం చేబట్టడం అవసరమని కూడా కాంగ్రెస్ ఉపసంఘం అభిప్రాయపడింది.

శ్రీయుతులు థేబర్, సాదిక్‌అలీ, సి. సుబ్రహ్మణ్యం, ఎన్. ఎన్. ఎస్. మిశ్రా, బలిరామ్‌భగత్, మానేక్‌లు సభ్యులుగా గల ఈ ఉపసంఘాన్ని కాంగ్రెస్ అధ్యక్షులు నియమించినప్పుడు విషయం పరిశీలకులు విశదమే. ఉపసంఘంవారు ప్రధాన మంత్రిని, కాంగ్రెస్ అధ్యక్షుని, ఇతర కాంగ్రెస్ నాయకులను మాత్రమే కాక దేశంలోని ప్రముఖ రాజకీయ పత్రికలనుకూడా కలుసుకొని అభిప్రాయాలు తెలుసుకొన్నారు

32 పేజీలు కల ఈ నివేదిక పై మే 15 వ తేదీనుంచి మూడు రోజులపాటు బొంబాయిలో జరుగగల ఏ. ఐ. సి. సి సమావేశంలో చర్చిస్తారు

పార్టీ వ్యవస్థలోని, ప్రభుత్వ యంత్రాంగంలోని లోటుపాట్లు గురించికూడా ఉపసంఘం ప్రస్తావించింది.

గత కొంతకాలం పభుత్వరంగంలో కమానాయకులు పలితాలు ఆశించినవలెనగా లేకపోడానికి కారణం పన్నుగడల లోపంకాదని ఈమలు విధానంలో లోపమే నని ఉపసంఘం వ్యక్తపరచింది.

ప్రస్తుత సమయంలో దీనిని అధిగమించడమే ప్రభుత్వం యొక్క, కాంగ్రెస్ సంస్థయొక్క, దేశంయొక్క ధ్యేయంకాదగునన్నది.

తృతీయ పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలను సాధించడానికి తరాతి ప్రణాళికల ఫలితాలను త్వరితంగా పొందడానికి వీలుగా అర్థికరంగంలోని అన్ని విభాగాలలోను మరింత శీఘ్రంగా అభివృద్ధి సాధించేందుకు జాతీయ స్థాయిలో కృషి సాగించవలెనన్నది. సమాజంలో కలవారికి లేనివారికి మధ్యవున్న వ్యత్యాసాన్ని తగ్గించడానికి కృషి సాగించవలసిన ఆవశ్యకతను కూడా వివరించింది.

తగినంత దృఢనిశ్చయంతో పని చేస్తే పదే కొలది సంవత్సరాలలో మొత్తం జాతీయోత్పత్తిలో [illegible] శాతానికి ఏడువంతుల పెరుగుదల సాధ్యంకావచ్చునని ఆశాభావాన్ని ఉపసంఘం ప్రకటించిందికూడా.

గౌహతి, మే 8: అస్సాంలో గతవారం అంతటా వర్షాలు పడినందువల్ల బ్రహ్మపుత్ర, ఆ నది తాలూకు ఉపనదులు పొంగుచూపుతున్నాయి.

నదుల ఎగువ భాగంలో బాగా వర్షాలుపడిన కారణంచేత ఈ పొంగు సంభవిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.

సరిహద్దు ప్రాంతం అడవుల్లో దావాగ్ని

జమ్మూ, మే 8 : సరిహద్దు సమీపంలో వున్న పర్వతాటవులలో మూడురోజులుగా దావాగ్ని చెలరేగి విరవిహారం చేస్తున్నట్లు వాషింగ్టనుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది. ఇందువల్ల నష్టం ఎంత వాటిల్లిందో ఇంకా తెలియరాలేదు. కాని అధికంగానే వుండవచ్చు నమకుంటున్నారు.

దోర్జీ హత్యకేసులో నిందితుని మృతి

కలకత్తా, మే 9 కి. శ జిగ్మీదోర్జీ హత్యసందర్భంలో అరెస్టు చేయబడిన వ్యక్తులలో ఒకరైన భూటాన్ సైన్యం మాజీ కార్పొరల్‌మేజర్ జనరల్ శ్రీ బహాదుర్‌గ్యాల్ నిన్న భూటాన్‌లో మరణించారని ఇక్కడకు అధికారపూర్వకమైన సమాచారం అందింది

ఏప్రిల్ 27 వ తేదీన ఆయన నిర్బంధంలో [illegible] గుండె బ్లీడింగ్‌తో తమ్మలతో [illegible] చెల్పబడిందని, అప్పటి నుండి ఆయన జాలా జబ్బుగా ఉన్నారని కలకత్తాలోని భూటాన్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ప్రకటించారు

తెలియజేశారు

మే 15 వ తేదీనుంచి మూడు రోజులపాటు బొంబాయిలో జరుగగల ఏ. ఐ. సి. సి సమావేశంలో చర్చిస్తారు

పార్టీ వ్యవస్థలోని, ప్రభుత్వ యంత్రాంగంలోని లోటుపాట్లు గురించికూడా ఉపసంఘం ప్రస్తావించింది.

గత కొంతకాలం పభుత్వరంగంలో కమానాయకులు పలితాలు ఆశించినవలెనగా లేకపోడానికి కారణం పన్నుగడల లోపంకాదని ఈమలు విధానంలో లోపమే నని ఉపసంఘం వ్యక్తపరచింది.

ప్రస్తుత సమయంలో దీనిని అధిగమించడమే ప్రభుత్వం యొక్క, కాంగ్రెస్ సంస్థయొక్క, దేశంయొక్క ధ్యేయంకాదగునన్నది.

తృతీయ పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలను సాధించడానికి తరాతి ప్రణాళికల ఫలితాలను త్వరితంగా పొందడానికి వీలుగా అర్థికరంగంలోని అన్ని విభాగాలలోను మరింత శీఘ్రంగా అభివృద్ధి సాధించేందుకు జాతీయ స్థాయిలో కృషి సాగించవలెనన్నది. సమాజంలో కలవారికి లేనివారికి మధ్యవున్న వ్యత్యాసాన్ని తగ్గించడానికి కృషి సాగించవలసిన ఆవశ్యకతను కూడా వివరించింది.

తగినంత దృఢనిశ్చయంతో పని చేస్తే పదే కొలది సంవత్సరాలలో మొత్తం జాతీయోత్పత్తిలో [illegible] శాతానికి ఏడువంతుల పెరుగుదల సాధ్యంకావచ్చునని ఆశాభావాన్ని ఉపసంఘం ప్రకటించిందికూడా.



గోదావరిరోడ్డు వంతెన ఖర్చు మొత్తం ఆంధ్రే భరించాలట

టి. టి. కె. సూచన : మంత్రి ఏ. సి. ఢిల్లీయాత్ర తిరిగి విఫలం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, మే 8 :

రాజమండ్రివద్ద రైలు-రోడ్డు వంతెన నిర్మాణానికి సంబంధించి మునుపటి రాష్ట్ర పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారి రెండవసారి ఢిల్లీయాత్ర కూడా విఫలమైనట్లు తెలుస్తున్నది.

శ్రీ సుబ్బారెడ్డి ఢిల్లీ నుండి ఇనాళ ఉదయం తిరిగి వచ్చారు. ఢిల్లీలో ఆయన రోడ్డు వంతెనను మంజూరు చేయవలసిన అవసరము గూర్చి కేంద్ర అర్థికమంత్రికి నచ్చచెప్పటానికి ప్రయత్నించారు.

కేంద్ర అర్థికమంత్రి ఇంకా అర్థికసహాయం చేసే విషయంలో మొండిగా వున్నట్లు, చర్చలలో ఒక దశలో రోడ్డు వంతెనకు అయ్యే ఖర్చు రు 2.5 కోట్లను రాష్ట్ర ప్రభుత్వమే ఎందుకు భరించరాదని శ్రీ సుబ్బారెడ్డిని అడిగినట్లు తెలుస్తోంది. రు 6 కోట్లు ఖర్చుతో రైలువంతెన నిర్మానమునకు దిగడమే పొరపాటుగా శ్రీ కృష్ణమాచారి భావిస్తున్నట్లు కనిపిస్తుంది.

కేంద్ర అర్థికమంత్రి అసహకార ధోరణి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కలతగా వుంది. ఎందుకు అయిన ఇంత వ్యతిరేకముగా వున్నారో వారికి అంతుపట్టడము లేదు.

అయినా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఈ సందర్భములో తమ ప్రయత్నాలను విరమించదలచలేదు. సగము ఖర్చు భరించే పద్ధతిన అతకోర్కె నెరవేరేవరకు 'రాబర్టు బ్రూస్' వలె మరల మరల ప్రయత్నించదలచింది.

శ్రీ తెన్నేటి విమర్శ

హైదరాబాద్, మే 8: "గోదావరి రైలు రోడ్డు వంతెన వ్యవహారములో భారత అర్థిక మంత్రియొక్క నిర్వచనము ప్రాంతీయ విద్వేషానికి పరాకాష్ఠ. ఇంతకు గోదావరి రైలు-రోడ్డు వంతెనపై న ఖర్చులయ్యే డబ్బు సాధారణ పౌరుడు అచ్చేసినన్నలోదిగాదు. ఇది కేవలం రైల్వే ప్రయాణీకులున్ను, రైల్వేలపై నడవాలయ్యే సరుకుపైన వసూలు అయ్యే డబ్బున్ను అయిపున్నది." అని శ్రీ తెన్నేటి విశ్వనాథముగారు గోదావరి రైలువంతెనపై కేంద్ర అర్థికమంత్రి వైఖరిని విమర్శిస్తూ చెప్పారు.

శ్రీ విశ్వనాథము ఇంకా ఇలా అన్నారు. "అ డబ్బు పెట్టుటకు రైల్వేశాఖవారు అంగీకరించారు. అర్థికమంత్రియొక్క ఆమోదము అవేది కేవలం లాంఛనప్రాయమైనది. అయినప్పటికీ అర్థికమంత్రి అడ్డుతున్నారంటే ఇది కేవలం ప్రాంతీయదృష్టి, ప్రాంతీయ విద్వేషంతోకూడుకొన్నదిఅని ప్రజలు గమనించగలరు. మనోవేశాల్యము అన్నటువంటిది ఉన్నట పదవులోకి వెళ్లినా పట్టువదదు ఏ వ్యక్తికీ తన స్వభావాన్నిమించి ప్రవర్తించడము అన్నది దుర్లభము. (వతి ప్రాంతములోను అసమానత్వము లొలించి సౌకర్యాలు సమానము చేస్తామని శపథమువట్టిన అగ్రగామంత్రులకు తాము మంత్రిగా వున్నంతవరకు ఈ పని జరుగదని చెప్పుట అధికారోచితముగాలేదు. ప్రధానమంత్రి ఈ విషయాన్ని గుర్తించగలరని ఆశిస్తున్నాను.

మనిలాలో ప్రేలుళ్లు

మనిలా, మే 8 : మనిలాలో రెండు ఘోరమైన ప్రేలుళ్లు జరిగి ఒక పెద్ద భవనంలో సంభవించిన అగ్నిప్రమాదంవల్ల 28 మంది మరణించారు, 27 మంది తీవ్రంగా గాయపడ్డారు.

ఈ ప్రమాదం సంభవించిన భవనం ఆరు అంతస్తులది. మనిలా మధ్యభాగంలో వుంది. భవనం ఆడుగు భాగంలో రెండు ప్రేలుళ్లు జరిగిన అనంతరం నిప్పు ముట్టుకుంది.

పాకిస్తానీ దురాక్రమణను విస్మరించటం మంచిదట!

అబ్దుల్లా ధర్మపన్నాలు : నెహ్రూతో తమ చర్చలు "ముందుకు సాగుతున్నట్లు" వెల్లడి

బొంబాయి, మే 8 : ఇటీవల తాముచేసిన ప్రకటనలు భారతదేశంమీద పాకిస్తాన్ జరిపిన దురాక్రమణను ఉపేక్షించలేదా? అని నేడు ఇక్కడ ఒక విలేఖరి షేక్ అబ్దుల్లాను ప్రశ్నించగా, భారత - పాకిస్తాన్ దేశాల మధ్య స్నేహ, సామరస్యాలను నెలకొల్పాలంటే "గతాన్ని విస్మరించి, మన్నించుకొనటం సర్వోత్తమం" అని ఆయన ప్రత్యుత్తరమిచ్చారు.

ఆదివారంనాడు హజ్‌యాత్రనుంచి తిరిగివస్తున్న తమ సోదరుని కలుసుకునేందుకు షేక్‌అబ్దుల్లా నేడు ఢిల్లీనుంచి ఇక్కడకు వచ్చారు. ఆయనతోపాటు ఆయన కుమారుడు డా॥ ఫరూక్ అబ్దుల్లాకూడా వచ్చారు.

శ్రీ అబ్దుల్లా కాంతాక్రుజ్ విమానాశ్రయంలో విలేఖరులతో మాట్లాడుతూ, తాము ఈ నగరానికి రావటంలో "రాజకీయాలతో సంబంధంలేదని, మరొకవిషయంకూడా తాము ఇక్కడకు రావచ్చునని చెప్పారు.

షేక్‌అబ్దుల్లా ఆయనబృందం, రాజభవన్‌కు వెడుతుండగా విమానాశ్రయం గేటువద్ద కొంతమంది హిందూమహాసభ కార్యకర్తలు నల్లకండల ప్రదర్శనం జరిపారు.

"అబ్దుల్లా తిరిగివెళ్లాలి". 'అబ్దుల్లాను అరెస్టు చెయ్యాలి" అంటూ ప్రదర్శకులు కేకలు పెట్టారు.

నగరంలో ఉండగా ఏ బహిరంగ కార్యక్రమంలోనూ షేక్‌అబ్దుల్లా పాల్గొనబోరని డా॥ ఫరూఖ్ అబ్దుల్లా చెప్పారు, అయితే ఆయన (షేక్ సాహెబ్) వలువురు "పాతమిత్రులను" కలుసుకుంటారు. స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ ఎం. ఆర్. మసానీ శనివారంనాడు ఆయనను కలుసుకుంటారు. స్వతంత్ర కాశ్మీర్‌కోసం షేక్‌అబ్దుల్లా చేస్తున్న వాదాన్ని తిరస్కరిస్తూ నిన్న ఒక వక్తవ్యం చేసిన కొందరు కాంగ్రెసు ముస్లిం నాయకులకూడా, ఆయనను ఈ నగరంలో ఉండగా కలుసుకోవాలని ఆలోచిస్తున్నారు.

ఇదమిత్థమైన ప్రతిపాదనలపై చర్చలు

న్యూఢిల్లీ, మే 8: కాశ్మీర్‌సమస్య పరిష్కారానికి ప్రధాని శ్రీ నెహ్రూతో కొన్ని ఇదమిత్థమైన ప్రతిపాదనలు చర్చించామనీ, అయితే ఈ దశలో వివరాలు వెల్లడించటం సముచితంకాదనీ షేక్‌అబ్దుల్లా నేడు ఇక్కడ చెప్పారు.

శ్రీ నెహ్రూతో మీ చర్చలు ఎలా జరుగుతున్నాయి? అని తాము బొంబాయికి బయలుదేరేముందు విలేఖరులు ప్రశ్నించగా "మేము ముందుకు వెడుతున్నాం." అని షేక్ చెప్పారు.

ప్రశ్న: "ఏ విషయంలో ముందుకు వెడుతున్నారు?"

జవాబు: "భారతపాకిస్తాన్ దేశాలమధ్య శాశ్వతమైన మైత్రిని సాధించగల పరిష్కారం కనుగొనే యత్నంలో."

తాము 10 వ తేదీ సాయంత్రంగాని, 11 వ తేదీ ఉదయంగాని బొంబాయినుంచి ఢిల్లీకి తిరిగి వెళ్లగలమనీ, 13 వ తేదీన శ్రీనగర్‌కు బయలుదేరగలమనీ శ్రీ అబ్దుల్లా చెప్పారు.

ప్రధానమంత్రితో ఇప్పుడు మీరు చర్చిస్తున్న ప్రతిపాదనలను శ్రీనగర్‌కు బయలుదేరి వెళ్లేలోగా వెల్లడించగలరా? అని ఒక విలేఖరి ఆయనను ప్రశ్నించాడు.

"అది సాధ్యమవుతుందని నేను అనుకోను" అని షేక్‌అబ్దుల్లా ప్రత్యుత్తరమిచ్చారు. ముందుఆనలు మే 13 వ తేదీన తాము శ్రీనగర్‌కు బయలుదేరి వెళ్లేలోగా శ్రీ నెహ్రూతో తాము జరుపుతున్న చర్చలు తుదిరూపం ధరిస్తాయో లేదో అచ్చితంగా చెప్పజాలమన్నారు. ఒకవేళ ఆ పని జరిగినా "నా ప్రతిపాదనలను అనతివిక్కానికి (పాకిస్తాన్‌కు) కూడా నచ్చచెప్పవలసి ఉంటుంద"ని ఆయన తెల్పారు.

భారత ప్రభుత్వంతో తాము ఒక ఒప్పందానికి రాగలిగి, అది పాకిస్తాన్‌కు కూడా ఆమోదనీయమైతే ఉభయ దేశాల మధ్య లాంఛనప్రాయంగా చర్చలు ప్రారంభమవుతాయన్నారు. అట్లా జరుగకపోతే కొత్త ప్రయత్నం చేయవలసి వస్తుందని చెప్పారు

శ్రీ అబ్దుల్లా ఈనేల శ్రీమతి ఇందిరా గాంధీతో కొంతసేపు మంతనాలు జరిపారు శ్రీయుతులు మొరార్జీదేశాయ్, జి. పార్థసారథి బి. శివరావులను కూడా కలుసుకున్నారు.

అంతకుముందు పాలధీర్జీలోని జామా మసీదులో జరిగిన ఒక సమావేశంలో మాట్లాడుతూ, కాశ్మీర్ సమస్యను తాము సంకుచితమైన దృష్టితోకాక. భారత-పాకిస్తాన్ ఉపఖండంలో నివసిస్తున్న యావన్మంది ప్రజలకు శాంతి, సౌఖ్యం లభించజెయ్యాలన్న విశాల దృక్పథంతో పరిశీలిస్తున్నామన్నారు.

ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల మహాసభకు చైనా తిరస్కృతి

సాంకేతికులను రష్యా ఉపసంహరించినందువల్ల దెబ్బతిన్నట్లు ఒప్పుకోలు

పెకింగ్, మే 9: ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల మహాసభ జరగాలంటూ రష్యా చేసిన సూచనను చైనా తిరస్కరించింది. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో తొందరగా చీలికలు తెచ్చిపెట్టడానికి రష్యా ఈ ఎత్తు ఎత్తినట్లు చైనా ఆరోపిస్తున్నది.

ఈ వ్యవహారం పై రష్యా కమ్యూనిస్టు పార్టీకి చైనా కమ్యూనిస్టు పార్టీ వ్రాసిన ఉత్తరం నిన్న ప్రకటింపబడింది. అటువంటి సభను జరపాలంటే వాలుగ్గా దేశాన్నాన్నాపాలు జరగవలసి ఉంటాయి అని ఇందులో చైనా కమ్యూనిస్టుపార్టీ రష్యా కమ్యూనిస్టు పార్టీకి వ్రాసింది

ఈ ఉత్తరంలో ఇంకా ఇలా ఉంది: చైనా లేటూ పాల్గొనకుండా మీరు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసే పక్షంలో మీరుకోరుతున్నామని చెబుతున్నారే, ఆ ఐకమత్యాన్ని మీరే వీటిపాలు చేసినట్లవుతుంది. అప్పుడు అంతర్జాతీయ కమ్యూనిస్టుఉద్యమంలో వచ్చే చీలికలకు మీరే బాధ్యత వహించవలసి ఉంటుంది

అప్పుడు చైనా వ్రాసిన ఈ ఉత్తరాన్ని బట్టి చూస్తే రష్యా చైనాల మధ్యవిభేదాలు పరిష్కార దుస్సాధ్యాలని తేలుతున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు. అంతేగాక చైనావారు ఈ తగాదా పూర్వంకన్నా తీవ్రంగా ఇకముందు సాగించ దలచినట్లు గూడా భావమవల్ల పరిణామం అవుతున్నదంటున్నారు.

ఈ ఉత్తరాన్ని రష్యాకు చైనా మే 7 న వ్రాసింది. ఇది నిన్న సమగ్రంగా వార్తాసంస్థలే బాగ్రిగా ప్రకటింపబడింది.

సరిహద్దులలో ఉన్న అల్ప సంఖ్యాక వర్గాలను రెచ్చగొట్టడానికి, వేలకొద్దీ చైనా సిపాయిలు రష్యాలో ప్రవేశించడానికి రష్యా ప్రయత్నాలు చేసింది ప్రజల మధ్య విభేదాలు తెచ్చిపెట్టడానికి కృషి చేసింది.

1. ఒకరష్యాలోను, భారతదేశంలోని జాతీయ అభివృద్ధి నిరోకులలోను తప్ప తక్కిన వారంతాఖరుగు పొరుగు రాజ్యాలలో అన్ని సరిహద్దు తగాదాలను చైనా పరిష్కరించుకోగల్గింది

"చైనాకు రష్యా సహాయం స్టాలిన్ హయాములో ప్రారంభమైంది. అయితే ఆ ఆ సహాయానికి బదులుగా చైనా రష్యాకు ఖనిజాలు, ముడి పదార్థాలుతో ఇచ్చి బాకీ తీర్చుకుంది.

"చైనానుంచి రష్యా తన సాంకేతికులను ఉప సంహరించినందువల్ల చైనాలో సామ్యవాద పునర్నిర్మాణం దెబ్బతిని పోయింది. చైనా పట్ల రష్యా ఆచరించిన ఘోరకార్యం ఇది."

బారక్ నదిలో బోటు మునక; ఇద్దరిమృతి

25 మంది గల్లంతు

సిల్చార్, మే 9: మొన్నరాత్రి సదర్‌ఘాట్ సమీపంలో బారక్‌నదిలో ఒక ప్రయాణికుల పడవ మునిగిపోటంలో ఇద్దరు వ్యక్తులు మరణించారని, మరో 25 మంది జాడ తెలియటంలేదని తెలుస్తున్నది. ఈ 25 మందిలో స్త్రీలు, పిల్లలు కూడా ఉన్నారు.

పడవలోని మరో 31 మంది ప్రయాణికులలో 21 మంది నీళ్లలోఈది ఒడ్డుచేరుకున్నారని నిన్న ఇక్కడకు చేరిన అధికార వార్తలు తెల్పుతున్నాయి. మిగతా 11 మందిని గమించి ఆస్పత్రిలో చేర్చారు. తర్వాత వారిలో ఒకరు మరణించారు.

పడవ మోదుగుల బరువుకుమించి ఎక్కువ మందిని ఎక్కించుకున్నారని, నిర్మాణంలో ఉన్న బారక్ వంతెన తాలూకు విద్యుత్ తీగ ఒకటి తగిలి పడవ మునిగిపోయిందని తెలుస్తున్నది. మరణించిన ఇద్దరు వ్యక్తుల దేహాలు దొరికాయి.

ప్రమాదం జరిగిన వెంటనే డెప్యూటీ కమీషనరు, ఇతర ఉన్నతాధికారులు ఆ ప్రాంతానికి వెళ్లి ప్రాథమిక ద్యాపులు జరిపారు.

అమెరికాకు భారత్‌నుంచి నూలువస్త్రాల ఎగుమతి

2½ సంవత్సరాలపాటు అమలులో ఉండేవిధంగా ఒప్పందం

వాషింగ్టన్, మే 9: భారత్-అమెరికా దేశాల మధ్య నూలు వస్త్రాల వ్యాపారానికి సంబంధించి కుదుర్చుకున్న ఒక ద్విపక్ష ఒప్పందాన్ని ఈ రెండుదేశాలు నిన్న ఇక్కడ ప్రకటించాయి. ఈ ఒప్పందం 1964 ఏప్రిల్ నుంచి 2½ సంవత్సరాల పాటు అమలులో ఉంటుంది.

1962 ఫిబ్రవరిలో జినీవాలో రూపొందిన అంతర్జాతీయ నూలువస్త్రాల దీర్ఘకాలిక ఏర్పాట్ల తాలూకు నాలుగవ అధికరణం క్రింద ఈ ఒప్పందం కుదుర్చుకొనటం జరిగింది.

భారతదేశంనుంచి అమెరికాకు నూలు వస్త్రాల ఎగుమతులను క్రమబద్ధంగా అభివృద్ధిపరచే విధంగా ఉభయదేశాలు ఈ ఒప్పందాన్ని రూపొందించుకున్నాయి.

ఈ సంవత్సరం ఫిబ్రవరిమాసంలో రెండు దేశాలమధ్య జరిగిన మంతనాల ఫలితంగా ఈ ఒప్పందం కుదిరింది.

కొన్నిరకాల నూలువస్త్రాల ఎగుమతి పరిమితులను ఇది నిర్దిష్టంగా పేర్కొన్నది.

ప్రధానంగా ఇదురకాల వస్త్రాల ఎగుమతులను మొదటి ఆరుమాసాలకుగాను 1 కోటి 85 లక్షల చదరపు గజాలకు పరిమితం చేయబడింది. ఈ ఎగుమతులను క్రమేణ సాలుసరి 3 కోట్ల 70 లక్షల చదరపు గజాలకు అభివృద్ధిపరచటం జరుగుతుంది.

ఈ ఎగుమతులను నిరోధించవలసిందిగా దీర్ఘకాలిక ఏర్పాట్ల తాలూకు మూడవ అధికరణంక్రింద అర్థించకుండా ఉండటానికి అమెరికా ప్రభుత్వం అంగీకరించింది.

ఒప్పందాన్ని కట్టుదిట్టంగా అమలు చేయడానికి అవసరమైన సమాచారాన్ని పరస్పరం ఇచ్చిపుచ్చుకొనడానికి ఉభయదేశాం ప్రభుత్వాలు అంగీకరించాయి.

భారత ప్రతికూల ప్రచారంచేసే పాక్ ప్రతినిధివర్గం

దర్శనం ఇవ్వటానికి శ్రీలంక ప్రధాని శ్రీమతి బండారనాయకే నిరాకరణ

కొలంబో, మే 8: శ్రీలంక ప్రధాని శ్రీమతి బండారనాయకే పాకిస్తానీ అనధికార ప్రతినిధి వర్గానికి దర్శన మిచ్చేందుకు నిరాకరించారు.

ఈ పాకిస్తానీ ప్రతినిధివర్గం కాశ్మీర్‌పై పాకిస్తానీ దృక్పథం వివరించే నెపంలో భారత ప్రతికూల ప్రచారం సాగించటమే ఇందుకు కారణం.

ఆసియా ఆఫ్రికాలలో అనేకదేశాలు ఇందుకై పర్యటించిన ఈ ప్రతినిధివర్గం గతమాసం శ్రీలంక వచ్చివున్నది. అప్పుడువారు ప్రధాన మంత్రిని కలుసుకొనటం కుదరలేదు. అందువల్ల తూర్పు ఆసియాలో మరికొన్ని దేశాలలో సంచారంచేసి స్వదేశం తిరిగి వెళ్లేటప్పుడు ఇక్కడ దిగి శ్రీమతి బండారనాయకేను కలుసుకోవాలని వారు కోరారు. కాని వారికి దర్శనమివ్వటానికి ప్రధాని నిరాకరించారు భారత ప్రతికూల ప్రచారాన్ని సమర్థించినట్లు అవుతుందనే ఉద్దేశంతోనే ఆమె ఈ వారిని కలుసుకొనటానికి నిరాకరించారని తెలిసింది.

అనలు ఆ ప్రతినిధివర్గం ఇక్కడ దిగేందుకే అనుమతి నిరాకరింపబడినట్లు ఒక పత్రిక ప్రచురించింది. దీనిపై వ్యాఖ్యానించటానికి శ్రీలంక విదేశీ వ్యవహారాలశాఖ ప్రతినిధి నిరాకరించారు.

స్థాపితం 1920
రెడ్డి అండ్ కో. (రిజిస్టర్డు)
గోపాలపురం, తూ.గో. జిల్లా
కుష్ఠు బొల్లి మహాపాడ వగైరా చర్మ సుఖ వ్యాధులకు ప్రత్యేక చికిత్సు.
శాస్త్రీయ ఆయుర్వేద ఔషధములు లభించును
→ కేటలాగు సలహా ఉచితము.
* గవర్నమెంటు వారిచే గుర్తించబడి 40 వ టెండరుగా రిజిష్టరుకాబడిన పురాతన సంస్థ
* మా బ్రాంచి ఆఫీసులు *
నెల్లూరు — 17/61 బ్రంకు రోడ్డు (వేబుమొదలియారు వర్క్సుషాపు సమీపం)
విజయవాడ - గాంధీ నగరం (దాలూకా ఆఫీసు ఎదుట)
సికింద్రాబాదు — 3560 కింగ్సువే
వాల్తేరు — ఆర్. ఎస్. పోస్టు



సింకియాంగ్ వ్యవహారంపై చైనా ఆరోపణ

1964 ఫిబ్రవరిలో రష్యాకు వ్రాసిన ఇంకో ఉత్తరంలో సింకియాంగ్ వ్యవహారాలను గూర్చి చైనా ప్రస్తావించింది. సింకియాంగ్ రాష్ట్రంలో రష్యా విధ్వంసక చర్యలు సాగిస్తున్నట్లు చైనా ఆరోపించింది.

"రేడియో ప్రసారాలద్వారా, పత్రికలద్వారా

* వర్గ ప్రకటనలు *

కావలెను

మీ ప్రాంతములో వస్త్రాలు, శాలువలు, విక్రయించి, ప్రాపిడెంటు ఫండు, ఉచితబహుమతులతో రు. 300 సంపాదించుకోండి. వివరములకు: Lion Fabrics, Ludhiana

ఏజంట్లు కావలెను

"ఖబర్దార్" తెలుగు వార పత్రిక.సంలీచందా రు 5 వలె10న.పై - ఏజంట్లు, బ్రాంచి ఆఫీసర్లుకండి.83సుబేదారుపేటనెల్లూరు.

కావలెను

P U C; H.S.C. S.S.L.C; S.S.C; పాసు లేక ఫెయిల్ విద్యార్థులు,లేక ల పరీక్షలకు హాజరయినవారు టెలిగ్రాఫ్ శాఖలో రు.120 నుండి రు. 160 జీతంపై ఉద్యోగాలు పొందుటకు టెలిగ్రాఫిస్టులు, సిగ్నలర్లు అసిస్టెంటు స్టేషన్‌మాస్టర్ల శిక్షణ పొందుటకై దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రస్పెక్టస్‌కు, దరఖాస్తు ఫారములకు రు 1 పంపాలి. ఫారములు కలిగినవారు వెంటనే పూర్తిచేసిపంపి త్వరగా చేరాలి. శిక్షణ కాలం: 60 వని రోజులు Manager, Telegraph Training Centre, Gandhi Nagar, Bellary. Regd.byGovt

తిరుమల-తిరుపతి దేవస్థానములు తిరుపతి

అప్రెంటిస్టు కండక్టర్ నోటీసు

1374 ఫసలీలో అనగా 1-7-64 నుండి 30-6-65 వరకు ఒక సంవత్సరమునకు తిరుమల తిరుపతి దేవస్థానములకు సంబంధించిన దేవస్థానములు, క్యాంటీన్లు, డైరీ ఫారము, పిట్లకు కావలసిన, ఈ క్రింద కనబరచిన వస్తువులు నగ్గైరాలు సప్లయి చేయుటకు కంట్రాక్టు చేయగోరువారు 1-6-64 లేదీ సాయంత్రం 4 గంటలలోగా తిరుమల తిరుపతి దేవస్థానము ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారి ఆఫీసుకు సీళ్లువేసిన కండక్టర్లు చేరునట్లు పంపుకోవలయును. పై కండక్టర్లను ఆ లేదీ సాయంకాలం 4-30 గంటలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుచేగాని వారిచేతికారము పొందిన యితర అధికారులచేగానితెరువబడును

తిరుమలలోను, తిరుపతిలోను, గోశాల యందును, పశువులు,ఎనుగులు,గుఱ్ఱములు పిట్లకు కావలసిన మేత అనగా (1) ఎండువరికసువు (2) వచ్చికసువు (3) జొన్నచొప్ప (4) రాగిచొప్ప (5) తుంగభద్రబు (6) మఱియరాగి అకుదినుసులు (7) అవిశాకు వగైరా వస్తువులు సప్లయిచేయుటకున్ను, దేవస్థానములకున్ను దేవస్థానమునకు సంబంధించిన యితర సంస్థలకున్ను కావలసిన కూరగాయలు, తమలపాకులు, 'గూనలు' అనే మట్టి పాత్రలు వగైరాలు సప్లయిచేయుటకున్ను, ఉత్సవములలో కావలసిన మల్లాబులు, బురుసులు, వగైరా దానాలందా సప్లయిచేయుటకున్ను, ఉత్సవములలో ఊరేగింపులు, వాహనములు మోయుటకున్ను, వాషింగ్‌టన్ లైట్లు, పెట్రోమాక్సు లైట్లు, బుల్లాంపులు పిట్లను మోయుటకు కావలసిన మజ్జార్లను సప్లయిచేయుటకున్ను, టెండరు కండిషన్లు, ఫారములు యితర వివరములు తెలుసుకొనగోరువారు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారి ఆఫీసులో ఆఫీసుపని యొక్కకాలములో విచారించి తెలిసికొనవచ్చును.

(సం) బి. నరసింగరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
టి.టి.డి. దేవస్థానం, తిరుపతి.

చేతిపనులలో స్త్రీలకు శిక్షణ

పి రీజినల్ హాండిక్రాఫ్ట్స్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ ఫార్ ఉమన్, విద్యానగర్, యూనివర్సిటీ రోడ్, హైదరాబాదు. ఆంధ్రమహిళాసభ

ఆంధ్ర, మద్రాసు, మైసూరు, కేరళ, మరియు పాండిచ్చేరి రాష్ట్రములోని స్త్రీ అభ్యర్థులనుండి బుక్ - బైండింగ్; సేమత మరియు వెదురుపని, పోర్టపని(ఫాన్సీ); బోమ ఆ లయారి (సాఫ్ట్ & ఉవన్); అద్దకము మరియు టెక్స్‌టైల్ పింటింగులో హైదరాబాదునందు 1964 జూను రెండవ వారములనుచి జరుగు క్రాఫ్ట్స్‌మన్‌షిప్ కోర్సులో ప్రవేశమునకై దరఖాస్తులుకోరబడుచున్నవి.

ఆల్ ఇండియా హాండీక్రాఫ్ట్స్ బోర్డువారి చేయబడిన కోటా అలాట్‌మెంట్ల ప్రకారము, దక్షిణప్రాంతమందలి స్టేట్ పబ్లిసిటీ బెల్ ఫెర్ బోర్డ్స్, కమ్యూనిటి డెవలప్‌మెంటు సెంటర్స్ మరియు వాలంటరీ వుమన్స్ ఆర్గనైజేషనలచే అభ్యర్థులకు పూర్వీ యివ్వబడియుండవలెను. నిజమైన నివాసంలముగా ముగిసి లోడినే లందు ఉద్యోగములో యివ్వబడవలెను.

కాల పరిమితి:-ఒక క్రాఫ్టును ఒక సం॥.

అభ్యర్థినులు క్రింద తెలిపిన అవసరమైన యోగ్యతలతో సంతృప్తికరముగ వుండవలెను.

(1) వయస్సు: 18 నుంచి 30 వరకు.

(2) ఎస్. ఎస్. ఎల్. సి.లేక దానికి సమానము లేక VIII తరగతి (V.F.) పాసయి యుండి (వాళ్ళు ఇన్‌స్ట్రక్టర్లుగా పనిచేయుచుండవలెను.

(3) శరీర పరిస్థితి: (మెడికల్ సర్టిఫికేట్‌ను సంపవలయును.)

(4) డ్రాయింగులో ప్రవేశము. పర్యటనపు అనుభవము సరియు చేయునంతలో ఆసక్తి యిష్టతి యుండవలయును.

బోధ భాష: ఇంగ్లీషు/హిందీ.

అభ్యర్థినులకు నెలకు 55/-రూ. స్టయిపండు యివ్వబడును.

ట్యూషనుపీలు వసూలు చేయబడదు.

పరిపూర్ణ వివరాలు ఫారము, నియమ వివరములను ఆఫీసరు పంపిన చిరునామాగల కవరునకు 0-30 న. పై స్టాంపులు అతికించి పంపి పొందవచ్చును.

దరఖాస్తు చేయుటకు ఆఖరు తేది: 30-5-1964

పై పైన అభ్యర్థులు, ఎక్కువ సమాచారము అంటే మీరు ఒక వారం రోజులలోగా ఆఫీసు ఆఫీసర్లతో సంప్రదించగలరు.

కావలెను

క్రింద తెలిపిన సబ్జక్టులందు I లేక II వ తరగతి ఎం. ఎ. లేక బి. ఎ. (హానర్సు) గాని ఎం.ఎస్‌సి. లేక బి ఎస్‌సి.(హానర్సు)లో అనుభవముగల లెక్చరర్లు కావలెను. స్త్రీలకు ప్రాధాన్యత కలదు. ఇంగ్లీషు, తెలుగు, ఎకనమిక్సు, పారిటిక్సు, ఫిజిక్సు మరియు కెమిస్ట్రీ. రర స్పాండెంటు జె. ఎం. జె. కాలేజి ఫర్ విమెన్, తెనాలి వారికి వ్రాయుచు రిసీటు రిజిస్ట్రారు, ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు వారికికూడా పంపవలెను.

విద్యావసతులు

తెలుగు మీడియం "ఫతిమా మల్టీపర్పస్ హయ్యర్ సెకండరీ పాఠశాలకు చేరిన రెజిడెంట్ హాస్టలులో బాలబాలికలకు కలదు. ఇండియన్ నాట్యము, విస్తారమైన గ్రౌండ్సు, గాలి చక్కగా వీచు వడుకగదులు, ఆటలాడుచుదులు, చదువుటకు కూటాము, ప్రైవేటు గదులు, ఎక్కువైన ఆరోగ్య భోజన వసతులు గలవు. న్యాయమైన చార్జీలు. ప్రస్పెక్టస్సునకు వ్రాసినవారికి పంపబడును. రెవరెండు మదర్ సుపీరియర్ ఫతిమా హైస్కూలు, కాజిపేట్, వరంగల్, జిల్లా ఆంధ్రప్రదేశ్.

కావలెను

అన్ని సౌకర్యములతో విశాలమైన గదులు లభించును. ప్రత్యేకముగా ఏజెంట్సుకు స్టూడెంట్సుకు మాత్రం రూములు కావలసిన వెంటనే వ్రాయగలరు. శ్రీ రాజరాజేశ్వరి లాడ్జి, పానుమాన్ పేట. క్రొత్త బిడ్జినద్వారా విజయవాడ-3.

పరీక్ష పుస్తకములు

ఆంధ్రప్రదేశ్ సర్వీస్ కమీషన్ గైడ్ S. S. L. C Standard 1964 Edition రు. 4/- రైల్వేసర్వీస్ కమీషన్ గైడ్‌రు. 3/- స్టడీక్ బుక్ డిపో, రాజమండ్రి-2.

సాంకేతిక విద్య

రేడియో ఇంజనీరింగ - ప్రభుత్వముచే గుర్తింపబడిన పారిశ్రామిక పాఠశాల సర్టిఫికేటు కోర్సు-చక్కని ఉద్యోగావకాసములుగలవు. సేమసర్ రేడియో టెలివిజన్ ఇన్‌స్టిట్యూటు, పెంకట్ పేశ అగ్రహారం, మద్రాసు-4. 16 ఏండ్ల అనుభవముగల ఉత్తమ సంస్థ. ప్రస్పెక్టస్‌కు రు. 0-50 నయాపైసలు పంపుకొని పొందవలెను.

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ - నోటిఫికేషన్

ఈ యూనివర్సిటీ వారిచే ముద్రింపబడి ప్రచురణ చేయబడిన యీ క్రింద తెలిపిన పాఠ్యపుస్తకములు యూనివర్సిటీ ఆఫీసు, తిరుపతిలో 15-5-64 మొదలు అమ్మకమునకు లభించును.

1. 1965 ఎస్. ఎస్. ఎల్. సి. మరియు మెట్రిక్యులేషను పరీక్షల డిటెయిల్డు స్టడీకి తెలుగు మరియు సంస్కృత పాఠ్యపుస్తకములు } ఆంధ్ర మరియు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రాంతములు
2. 1965 ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలకై హిందీ పాఠ్యపుస్తకములు } —డిటో—
3. 1965 ప్రీ-యూనివర్సిటీ పరీక్షలకై ఇంగ్లీషు & తెలుగు సెలెక్షనులు (పద్యము మరియు గద్యము) 1964 పరీక్షలకు నిర్ణయించిన పాఠ్యపుస్తకములే 1965 పరీక్షలకుకూడ నిర్ణయించబడినవి } శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీకి మాత్రము
4. —డిటో— VII ఫారము (అయిటము 3 లోని రీతిగ) } ఆంధ్ర మరియు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రాంతములకు
5. 1965 మూడు సంవత్సరాల డిగ్రీ పరీక్షలకు డిటెయిల్డు స్టడీకి తెలుగు సెలెక్షన్లు (పద్యము & గద్యము) 1963 పరీక్షలకు నిర్ణయించిన పాఠ్యపుస్తకములే 1965 కు కూడ నిర్ణయించబడినది } శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రాంతములకు మాత్రము

పాఠశాలలు, కాలేజీలు మరియు స్టూడెంట్ల కో—ఆపరేటివ్ స్టోర్లకు మాత్రమే పాఠ్యపుస్తకములు సప్లయిచేయబడును.

ప్రైవేటు అభ్యర్థులు పుస్తకముల మొత్తము సొమ్మును చెల్లించి, రిజిస్ట్రారువారికి వేరుగా వ్రాయవచ్చును. ఆర్డరు ఫారములు మరియు యితర వివరములకు స్వంత అడ్రసుగల 25 న. పై॥ స్టాంపువేసిన కవర్లను జతపర్చి అర్జీచేసికొనవచ్చును.

యూనివర్సిటీ ఆఫీసు, తిరుపతి, 2-5-64 } బి. సుబ్బారావు, రిజిస్ట్రారు.

దక్షిణ రైల్వే

నెం. M/P3/(MISC)/71

ఎంప్లాయిమెంటు నోటీసు నెం. M/P 3 Misc/171

మద్రాసు డివిజనులోని క్రింద తెలిపిన ఖాళీలకు షెడ్యూలు తెగలకు మాత్రము చెందిన అభ్యర్థుల వద్దనుండి దరఖాస్తులు కోరబడుచున్నది.

బ్రాంచి	కేటగిరి	జీతం స్కేలు	ఖాళీల సంఖ్య	రిక్రూటింగు అధికారి	అందుకొను చివరి తేది
మెకానికల్	కలాసీలు	రు.70-85	3	డివిజనలు	30-5-64
ట్రాఫిక్	పోర్టర్లు	70-85	4	సూపరింటెండెంటు	30-5-64
వర్క్సు బ్రాంచి	గేంగ్‌మెన్	70-85	4	వర్క్సనల్	30-5-64
ఇతర బ్రాంచీలకు మరియు పానల్‌కు		70-85	4	దక్షిణరైల్వే, రాయపురం,మద్రాసు13	30-5-64
			15		

II. క్రింది షరతులు తృప్తికరముగ నుండవలెను:

(1) వయస్సు: 15-2-64 తేదినాటికి 18-30 సం॥ ల మధ్య నుండవలెను.
(2) కనీస విద్యార్హతలు · Nill.
(3) 56 పౌన్లు తూకమును పైకెత్తకలిగియుండవలెను.

దరఖాస్తులను కవర్లలోనుంచి మీద "మద్రాసు డివిజనులో కలాసీ/పోర్టరు/గేంగ్‌మెన్ ఉద్యోగానికి దరఖాస్తు" అని వ్రాసి డివిజనల్ సూపరింటెండెంటు/వర్క్సనల్/దక్షిణ రైల్వే, రాయపురం, మద్రాసు-13 వారి ఉద్యోగాధికారికి నేరుగా పంపవలెను. వారి పేరునకు పంపకూడదు.

III. దరఖాస్తులు క్రింది వివరములను కలిగియుండవలెను:

(1) రిక్రూట్‌మెంటు నోటీసునకు రెఫరెన్సు, దరఖాస్తు చేసిన ఉద్యోగము.
(2) అభ్యర్థియొక్క పేరు:
(3) తండ్రిపేరు మరియు ఉద్యోగము:
(4) జాతి, కులము, మతము:
(5) నివాసస్థలపు అడ్రసు:
(6) విద్యార్హతలు:
(7) సాంకేతిక అర్హతలు యేవైనవున్న ఆ వివరములు:
(8) పుట్టిన తేది:
(9) రెండు ఐడెంటిఫికేషన్ మార్కులు:
(10) రైల్వేలో ఉద్యోగము చేసినయెడల ఏ హోదాలో చేసిన వివరము మరియు దానిని వదలుటకు కారణము.
(11) వివాహమై నవారా లేక ఒక్కరా. వివాహమైనచో బ్రతికియున్న భార్యల సంఖ్య.
(12) అభ్యర్థి తెలుపదలచిన యితర వివరములు.
(13) నడపడిక సర్టిఫికేట్లను ఒసగిన యిద్దరు పెద్దమనుష్యుల పేర్లు & అడ్రసు
(ఎ)
(బి)

IV. దరఖాస్తులలో వయస్సు, అర్హతలను తెలుపు రెండు స్కూలు సర్టిఫికేట్ల ఫోటో కాపీలు. విద్యావధిసించని అభ్యర్థులైనచో గుర్తించిన బరు సర్టిఫికేట్ల కాపీలు. అభ్యర్థులు షెడ్యూల్డు తెగకు చెందినవారమని తెలుపుటకు క్రింద తెలిపిన యే ఒక్కరి చేతనైనను సర్టిఫికేటు దాఖలుచేయవలెను.

(ఎ) డిస్ట్రిక్టు మేజిస్ట్రేటు/అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేటు/కలెక్టరు/డిప్యూటీ కమీషనరు/అడిషనల్ డిప్యూటీ కమీషనరు/డిప్యూటీ కలెక్టరు/1 క్లాస్ స్టయిపెండరీ మాజిస్ట్రేటు/సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు/తాలూకా మేజిస్ట్రేటు/ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేటు/ఎక్స్‌ట్రా అసిస్టెంటు కమీషనరు (1-క్లాస్ స్టయిపెండరీ మేజిస్ట్రేటు హోదాకు తక్కువ కానిది.)

(బి) చీఫ్ ప్రెసిడెన్సి మేజిస్ట్రేటు/అడిషనలు చీఫ్ ప్రెసిడెన్సి మేజిస్ట్రేటు/ప్రెసిడెన్సి మేజిస్ట్రేటు.

(సి) తహసీల్దారు హోదాకు తక్కువగాని జెనెమ్యా డివిజనలు ఆఫీసర్లు.

(డి) అభ్యర్థి / లేక వారి కుటుంబము సాధారణంగా నివసించు ప్రాంతమందలి సబ్ డివిజనలు ఆఫీసరు.

డివిజనల్ సూపరింటెండెంటు ఆఫీసు, వర్క్సనల్ బ్రాంచి, రాయపురం. } డివిజనల్ సూపరింటెండెంటు

క్రీడారంగం

హైదరాబాద్‌ను ఓడించి ఫైనలుకు మైసూర్ రాక

అనంతపురం ఫుట్‌బాల్ పోటీ ఫలితం

అనంతపురం, మే 8: నేరిక్కడ సంజీవరెడ్డి స్టేడియమ్‌లో నిజాం గోల్డ్‌కప్ ఫుట్‌బాల్ టోర్నమెంటు రెండవ సెమిఫైనలులో మైసూర్ రాష్ట్ర ఫుట్‌బాల్ జట్టు హైదరాబాద్ ఎలివెన్‌ను ఒకే ఒక గోలుతో ఓడించి ఫైనల్సులో మరొక హైదరాబాద్ టీము సెంట్రల్ పోలీస్ లైన్సుతో పోటీచేసే అర్హత సంపాదించుకొన్నది.

లోగడ మైసూర్, హైదరాబాద్ ఎలెవన్‌లు రెండవ సెమిఫైనలులో ముమ్మారు పోటీచేసినవి కాని మూడుసార్లు అవి "డ్ర" అయినవి.

ఈ సారి మైసూర్ గెలిచిందడం న్యాయమే అనిపించింది. వారికి పైన్ తమ్మయ్య, ఇంకా జయరామ్, బావన్న, దశరథ్ చాలా నేర్పుగా, యుక్తితో ఆడినారు.

రక్షణ, పురోగామి వ్యూహములు రెండింటిలోను హైదరాబాద్‌వారికంటె మైసూర్‌వారే మిన్నయని అనిపించినారు, హైదరాబాద్ ఫార్వర్డ్‌లు ఆశించినంతగా, అవసరమైనంతగా శక్తి యుక్తులను ప్రదర్శించలేక పోయినారు. రెండుటీముల వద్దుల సేర్పులివి:

మైసూర్: గోపీనాథ్, రంగస్వామి తమ్మయ్య, జయరామ్; క్రిష్ణ, నాగేంద్ర పుష్పశేఖర్, మనోహరన్, బావన్న, చంద్ర దశరథ్.

హైదరాబాద్: ఆజాద్, ఆజం (జానియర్), జయసుద్దీన్, ఖైరుద్దీన్, సెబాస్టియన్, ఎడ్వర్డ్, జేమ్స్, ఆరిఫ్ అలీబక్రి, సత్యనారాయణ్, జల్కికర్, అబ్దుల్లా, రిఫరీ: కరీముద్దీన్.

సెంట్రల్ పోలీస్ లైన్స్ (హైదరాబాదు) నిరుడు ఈ టోర్నమెంటులో ద్వితీయస్థానం సహించివున్నారు.

మద్రాసులో రెండు రోజులు కుస్తీ టెస్ట్

మద్రాసు, మే 8: మే 9, 10 తేదీలలో రాత్రి ఏడు గంటలకు ఇచ్చట ఎస్. ఐ. ఏ. ఏ. గ్రౌండ్స్‌లో ఒలింపిక్ పద్ధతిలో బారత్-న్యూజిలాండ్ కుస్తీ టెస్ట్‌పోటీ జరుగుతుంది. 10 పోటీకి డాక్టర్ పి. వి. చెరియన్ అధ్యక్షత వహించగా, బరువుమతులు పంచిపెట్టుతారు. [illegible] పట్టిన [illegible] న్నాడు. వీరు తమ్మ [illegible] 18 [illegible] భారత జట్టు హైదరాబాద్‌నుంచి విమానంలో నేటి మధ్యాహ్నమిక్కడకు వచ్చింది. న్యూజిలాండు టీముకూడా మధ్యాహ్నమే మద్రాసు చేరింది.

పస్తాదులందరిలోకి మనుడుగా భావించబడుతున్న శ్రీ మాల్యా (భారతీయుడు-ఫ్లయివెయిట్ తరగతికి చెందినవారు) టోకియో ఒలింపిక్స్‌లో స్వర్ణపతకాన్నే సాధించగలనని ధైర్యాన్ని ఒక గోష్ఠిలో వ్యక్తపరిచారు.

తణుకులో బాడ్మింటన్ పోటీలు

తణుకు, మే 7: ఇచ్చటి స్పోర్ట్స్‌మన్ అసోసియేషన్ తరపెట్టిన బాల్ బాడ్మింటన్ టోర్నమెంటుకు నిన్న డాక్టర్ బి. సోమరాజు ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ యర్రాప్రగడ రాజగోపాలరావు జాతీయ పతాకను ఎగురవేశారు.

శ్రీ పెనుమత్స రామకృష్ణరాజు క్రీడా సంఘ పతాకను ఎగురవేశారు.

స్పోర్ట్స్‌మన్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ వారణాసి వెంకటేశ్వరరావు క్రీడాకారుల నుద్దేశించి ప్రసంగించారు.

నిన్నటి పోటీల ఫలితములిని:

జాలి బేడ్‌మింటన్ క్లబ్బు, పాలకొల్లు "బి" టీమువారు వెంకటేశ్వర ఫెన్స్ జగన్నాథ గిరి టీమువారి పై మూడు గేమ్సులో వెగ్గిరి. 29-8; 15-29; 29-19 పాయింట్లు.

బాబు ఫెన్సు-నరసాపురం వారు యువజన కాంగ్రెసు, తణుకు టీము వారిని రెండు గేమ్సులో ఓడించారు. స్కోరు వివరము: 29-19; 29-8 పాయింట్లు.

మంత్రుల పర్యటనలు

హైదరాబాద్, మే 8: ప్రజారోగ్యమంత్రి డా. ఎం.చెన్నారెడ్డి మే 13న నార్కెట్‌పల్లి వెడతారు.. నల్గొండలో జిల్లా యువజన ఉత్సవాలను ప్రారంభిస్తారు. 14న తిరిగి వస్తారు.

హోంమంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ మే 10 తేదీన బెంగుళూరు వెడతారు. మర్నాడు బయలుదేరి త్రివేంద్రం వెడతారు. 11, 12 తేదీలలో దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశములో పాల్గొంటారు. 13 మద్రాసు మీదుగా రాజధాని తిరిగివస్తారు.

మునిసిపల్ పరిపాలనా శాఖమంత్రి శ్రీ అల్లాటి వెంకట్రామయ్య మే 14న విమానములో బొంబాయి వెడతారు. 18వ తేదీకి తిరిగివస్తారు.

కేంద్ర వ్యవసాయ మంత్రి డా.రాంసుభాగ్ సింగ్ విజయవాడనుండి విమానములో మే 11న హైదరాబాద్‌కు వస్తారు. ఆ రోజునే బయలుదేరి వెడతారు.

హైద్రాబాద్ వార్తలు

రక్షణ కృషిపై తెలుగు నాటకాలు

రాష్ట్రప్రభుత్వ బహుమతులు

హైదరాబాద్, మే 8: రక్షణకృషి, జాతీయ సమైక్యతపై తెలుగు నాటకాల పోటీలో ఉత్తమైన వానికి మూడు బహుమతులు ఇస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రకటించింది. మొదటి బహుమతి రు 1000లు రెండవ బహుమతి రు 500లు, మూడవ బహుమతి రు 300లు ఇస్తారు. నాటకము రెండు గంటలు ప్రదర్శించేట్టుగా ఉండాలి. రచయితలు తమ రచనలను సెప్టెంబరు 1లో సమాచారశాఖ డైరెక్టరుకు అందజేయాలి.

వరంగల్లు చైర్మన్‌పై అవిశ్వాసం; పి.సి.సి. ఆదేశం

హైదరాబాద్, మే 8: వరంగల్లు పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఉమారెడ్డికి వ్యతిరేకముగా వచ్చిన అవిశ్వాస తీర్మానమును ఖండించవలసిందిగా కవున్సిలర్లకు ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఆదేశము పంపింది. తీర్మానము 11వ తేదీన ప్రతిపాదించబడుతుంది.

అనుబంధ శాసనసంఘం

హైదరాబాద్, మే 8: అనుబంధ శాసన సంఘం మే 5వ తేదీన సమావేశమై ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతం) మద్యనిషేధం చట్టము క్రింద చేసిన నిబంధనలను పరిశీలించడానికి మరల మే 21, 22 తేదీలలో శాసనసభ కమిటీ రూములో సమావేశము గావాలని నిశ్చయించారు.

శిస్తు రిమిషనులు

హైదరాబాద్, మే 8: వరద దెబ్బతిన్న విశాఖపట్నంజిల్లా యలమంచిలి, అనకాపల్లి, చోడవరం, భీమునిపట్నం, నర్సిపట్నం, శృంగవరపుకోట తాలూకాలోని గ్రామాలకు, కృష్ణా జిల్లా బందరు, దివి, గుడివాడ, కైకలూరు, విజయవాడ, గన్నవరం, నూజివీడు తాలూకాలకు 1373 ఫసలీకి ప్రభుత్వము శిస్తు రెమిషన్ మంజూరు చేసింది. నాల్గు అణాలలో పటుకుపూర్తిగా 4 అణాలకుమించి 6 అణాలలోపు పంటకు సగము రెమిషన్ ఇస్తారు.

ఇదేవిధముగాపశ్చిమ గోదావరిజిల్లా భీమవరం ఏలూరు, తాడేపల్లిగూడెం తాలూకాలలో వరద దెబ్బతిన్న 98 గ్రామాలకు, తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురం, తుని,పిఠాపురం,కాకినాడ, తాలూకా గ్రామాలకుకూడా శిస్తు రిమిషన్ మంజూరు చేశారు.

నెల్లూరు, మే 7: కామిశెట్టి లక్ష్మీకాంతమ్మ చనిపోయినందున ఆవెజ్ఞాపకార్థముగ ఈమె మాతృశ్రీ కామిశెట్టి సుబ్బాయుడు, భర్త శ్రీ ఆదిశేషయ్యగార్లు, నెల్లూరులో అనేక మందికి అన్నదానం చేశారు. (స్వ.వి.)

మద్రాసు వార్తలు

మద్రాస్ మ్యూజియం అభివృద్ధి

15 సంవత్సరాల పథకము

మద్రాస్, మే 8: మద్రాస్ మ్యూజియం అభివృద్ధికిగాను మద్రాస్ ప్రభుత్వము 15 సంవత్సరాల ప్రణాళికను తయారు చేశారు. ఈ పథకమును ఆమోదించి. ధన సహాయం చేసే నిమిత్తము భారత ప్రభుత్వానికి పంపనున్నారు.

ఈ పథకము క్రింద ప్రతి 5 సంవత్సరాలకు రు. 23 లక్షలు కావలసి ఉంటుంది. ప్రీహిస్టారిక్ గ్యాలరీని ఆధునిక పద్ధతుల్లో పునర్నిర్మాణముచేసి మమిస్‌మాటిక్ గ్యాలరీని ఏర్పాటు చేయ దలచారు.

నాల్గవ ప్రణాళికలో రు. 10 లక్షల ఖర్చుతో పిల్లలకు ఉపయోగించే ప్రదర్శన శాలను ఏర్పాటు చేయదలచారు.

మ్యూజియం అభివృద్ధికి సంబంధించి నాల్గవ ప్రణాళికా పరిపాలనలో చిన్న 'గ్రాఫిక్ పరిశోధనశాల' ఏర్పాటు చేయదలచారు. ఇందు కోసము రు. 55 వేలు ఖరీదు చేసే యంత్రాలను తూర్పు జర్మనీనుండి తెప్పించదలచారు. తపాలా బిళ్ళల గ్యాలరీ, బొమ్మల ప్రదర్శన విభాగమును కూడా ఏర్పాటు చేస్తారు. మ్యూజియంకు ప్రక్కనవున్న నేషనల్ ఆర్టు గ్యాలరీని రీని ప్రభుత్వమువారు తీసుకున్నారు.

డి. ఎం. కె. నాయకులకు శిక్షలు

మధుర, మే 8: మధురజిల్లా ద్రవిడ మున్నేట్రకజగము కార్యదర్శి శ్రీ ఎస్. మత్తు, మరో నలుగురికి నేడు మధురజిల్లా జూనియర్ మేజిస్ట్రేటు జారీయ గౌరవానికి భంగ కలుగకుండా నిరోధించే చట్టముక్రింద ఒక సంవత్సరము కఠినశిక్ష విధించారు. ఐ. పి. సి. శిక్షన్ 120 (బి) క్రింద 6 నెలలు, 143 క్రింద మూడు నెలల శిక్ష విధించారు.

ఈ కేసులో శాసన సభ్యుడు శ్రీ యం. కరుణానిధి, డి. యం. కె. ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ తిరుచ్. సి. కటరాజన్‌లతో సహా మరో 9 మంది నిందితులకు 6 నెలల శిక్ష విధించారు.

దొంగను పట్టుకున్నందుకు బహుమతి

మద్రాస్, మే 8: మెరినాలో మే 2వ తేదీన రు 15 విలువైన పాకెట్ నోటుపుస్తకమును నిర్వరిస్తున్న ఆదోని (22)ని పట్టుకున్నందుకు గుంటూరు మండి వచ్చిన మస్తానియా అనేవారికి పోలీసుకమిషనర్ రు 25 లు బహుమతి ఇవ్వనున్నారు.

ధోబీఖానాలు

మద్రాస్, మే 8 మేయరు శ్రీ ఎస్. కృష్ణమూర్తి నిన్న ఒక అంచలవారీ కార్యక్రమం నమునరించినగరములో ధోబీఖానాలను ఎక్కువచేయ నున్నట్లు రజకులకు తెలియజేశారు.

టాక్సీల సమ్మె

మద్రాస్ మే 8: తమిళనాడు టాక్సీ డ్రయివర్ల సంఘం ఆదేశానుసారం మే 10వ తేదీని టాక్సీ, ఆటోరిక్షా డ్రయివర్లు కోర్కెలదినము పాటిస్తారు. టాక్సీ కోఆపరేటివు సొసైటీ డ్రయివర్లకు లభిస్తున్న సౌకర్యాలను డ్రయివర్లు అందరికి లభింపజేయాలని కోరుతున్నారు.

ధాన్యము పంట: వర్తకుల అసంతృప్తి

మద్రాస్ మే 8: వర్తకుల దృష్ట్యా ఈ సంవత్సరము ధాన్యముపంట సంతృప్తికరముగా లేదు. మిల్లులు నడపడానికి తగినంత ధాన్యము కూడా లేదని మద్రాస్ ఆపోధాన్య వర్తకుల సంఘం అంటున్నది. మార్కెట్‌లోకి వస్తున్న ధాన్యములో చాలా భాగమును సహకార సంఘాలు కొంటున్నాయి. సహకార సంఘాలు రైతులవద్ద ధాన్యముతో పోలిస్తే మిల్లర్ల దగ్గరవున్నవి చాలా తక్కువగానే. ఒకవేళ సరిపడిన దాన్యము పుట్టుందని తెలుస్తున్నది.

వ్యాపార నీతినియమాలు: కేంద్రంచే ముసాయిదా

మద్రాస్ మే 8: వుత్పత్తిదార్లు వర్తకులు అనుసరించవలసిన నీతి నియమాలను ముసాయిదాను కేంద్రం తయారుచేసింది. ఈ అష్టసూత్ర ధర్మాలు వుత్పత్తిదార్లు, టోకు వర్తకులు చిల్లర వర్తకులకు వర్తిస్తుంది.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7 ఉ॥ మ॥ 1.50; సా॥ 7;- ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

సోమవారం, 11 మే

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లు

ఉ. 6—30 సుప్రభాతం 6—45 భక్తిరంజని 6—55 సూక్తి సుధా వళి 7—30 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి 8—15 బృందగానం 9—00 వాతావరణ సూచన. మ. 12—30 కార్మికుల కార్యక్రమము 1—00 ఇయర్ 1—30 లలిత సంగీతము 1—40 హిం. సా. 2—00 బి వలె సా. 6—00 స్థానిక ప్రకటనలు 6—05 ప్రాం. వా. 6—15 ప్రసుతాంశం 6—20 హిందీలో మాగజైన్ కార్యక్రమం 7—15 భాస్కరిగీత్ 7—30 ఆం. ప్రసంగం. 9—15 ఉ. వా. 9—30 రసమ్రవేవ్: విచిత్రవీణ 9—45 రసమయి 10—00 విజయవాడవలె 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

కడప

(252.1 మీటర్లు)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

సా. 6-00 నుండి రా. 9-30 వరకు

89.42 మీటర్లు

8—00 ఎ వలె.

42.02 మీటర్లు

మ. 12—30 ఎ వలె 2—00 వాతావరణ సూచన,

60.12 మీటర్లు

సా. 6—00 ఎ వలె 6—20 గ్రామస్థుల కార్యక్రమము 7—15 గ్రామస్థుల కార్యక్రమము 7—30 టి. టి. సీత 8—30 ఢిల్లీనుంచి రిలే 8—40 పరిచయపత్రం 8—50 విరామ సంగీతం 8—55 ఎ వలె 9—15 ఆం. కార్యక్రమం. 9—25 విరామ సంగీతం 9—30 ఎ వలె 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు

ఉ: 6—30 శుభోదయం 6—45 భక్తిరంజని 6—55 సూక్తి ముక్తావళి 7—15 ప్రసార విశేషాలు 7—20 చదరంగం 7—30 జంధ్యాల సత్యనారాయణమూర్తి 8—15 లలిత సంగీతం 8—30 హైదరాబాదు వార్తలు. మ. 12—30 కార్మికుల కార్యక్రమము 1—00 జంధ్యాల సత్యనారాయణమూర్తి 1—30 లలిత సంగీతం 1—40 హిం. వా. 2—00 వాతావరణ సూచన

సా. 6—00 స్థానిక ప్రకటనలు 6—05 ప్రాం. వా. 6—15 నేటి విశేషం 6—20 గ్రామస్థుల కార్యక్రమము 7—15 గ్రామస్థుల కార్యక్రమము 7—30 సంగీత కచేరీ 8—30 ఢిల్లీనుంచి రిలే 8—40 లలిత సంగీతం 8—55 ఆం. ప్రసంగం 9—25 వాద్య బృందము 9—30 ఆం. ప్రసంగం. 9—40 విరామ సంగీతం

కడప జిల్లా పరిషత్తు

(1) కడపజిల్లా పరిషత్తు మరియు పంచాయతి సమితి అధికారములోనున్న కార్యాలయములలో పని చేయుటకు ఈ క్రింద వివరించిన ఉద్యోగములకు 25—5—64 వ తేదీలోగా దరఖాస్తులు కోరబడుచున్నవి.

(2) ఎన్నుకొనబడిన అభ్యర్థులు రావలసిన శిక్షణను నిర్ణీత స్థలములలో పొందవలయును. దరఖాస్తులు తెల్ల కాగితములపై స్వహస్తముతో ఈ క్రింద కనవరచిన వివరములతో పంపవలయును.

(1) అభ్యర్థి పూర్తి పేరు.
(2) తండ్రి పేరు.
(3) ప్రస్తుత నివాసము.
(4) శాశ్వత చిరునామా.
(5) కులము (6) పుట్టిన స్థలము, తేది.
(7) విద్యార్హతలు (యెజుకేషనల్ మరియు టెక్నికల్)
(8) ఏ ఉద్యోగమునకు దరఖాస్తు పెట్టుకొన్నది.
(9) గత 5 సం. రములలో అభ్యర్థి సంవత్సరము పైబడి నివసించిన స్థలములు, నివాసములు.
(10) ఇదివరకున్న ఉద్యోగములో ఉండిన స్థలములు, వివరములు.
(11) ఏ రూపకముగా రుసుము చెల్లించబడినది—చెలాను లేక పోస్టలు ఆర్డరు నెంబరు, తేదీ (కడప జిల్లాలోని అభ్యర్థులు రుసుమును చలాను మూలముగనే చెల్లించవలెను.)
(12) అభ్యర్థి నడవడికను తెలుపు ఇద్దరు పెద్ద మనుష్యుల సర్టిఫికెట్లు (13) అభ్యర్థి తనకు.

(3) దరఖాస్తు కడపజిల్లా పరిషత్తు సెక్రటరీగారి పేర పంపవలెను. ఏ ఉద్యోగమునకు దరఖాస్తు పెట్టుచున్నారో ఆ ఉద్యోగము పేరును కవరుపైన స్పష్టముగా వ్రాయవలయును. దరఖాస్తు పై భాగమునకూడా ఉద్యోగ వివరము వ్రాయవలెను. యోగ్యతా పత్రములయొక్క నకలు కాపీలను మాత్రమే బాధ్యత కలిగిన ఉద్యోగివద్ద అటెస్టు చేయించి పంపవలయును. అర్హతలు, వయోపరిమితి, షరతులు, నిబంధనలు ప్రతి ఉద్యోగమునకు ఎదురుగా వివరింపబడియున్నవి. ప్రతి ఉద్యోగమునకు వేరు వేరు దరఖాస్తులను, అందుకు కావలసిన సర్టిఫికెట్లను పంపుకొనవలయును. ఒకే దరఖాస్తులో పలురకముల ఉద్యోగములకు పెట్టినచో మొదలు కనవరిచిన ఉద్యోగమునకే ప్రధాన్యమివ్వబడును. ఇందు ప్రచురించబడిన ఉద్యోగములకు మాత్రమే దరఖాస్తులు పెట్టుకొనవలయును.

(4) ప్రతి అభ్యర్థి రు. 5 —అక్షరాలా ఐదు రూపాయలు కడప జిల్లాలోని గవర్నమెంటు ట్రెజరీలలోకాని, స్టేటు బ్యాంకీలలోగాని లేక పోస్టల్ ఆర్డరు ద్వారా కాని, కడపజిల్లా పరిషత్తు పండ్సు ఖాతాకు చెల్లించి సదరు చలానను తమ దరఖాస్తుకు జతపరచి పంపవలెను. ఈ కనువరచిన రుసుము ప్రచురణ తేదీకి తర్వాత చెల్లించి యుండవలయును. మనియార్డరు ద్వారా లేక పోస్టేజి స్టాంపుల ద్వారా లేక మరి యే ఇతర విధముగా రుసుము చెల్లించిన అంగీకరింపబడదు. ఎట్టి పరిస్థితిలోను కట్టిన రుసుము తిరిగి ఇవ్వబడదు.

(5) షెడ్యూలు కులములు, షెడ్యూలు తెగలు లేక వెనుకబడిన జాతులకు చెందిన అభ్యర్థులకు వయోపరిమితి 5 సం. లకు సడలించబడును షెడ్యూలు కులములు, లేక షెడ్యూలు తెగలు, లేక వెనుకబడిన జాతులకు చెందిన వారమని తెలుపగోరు అభ్యర్థులు మరియు మిలిటరీలో పని చేసి యుండినవారు తమ దరఖాస్తులవెంట తాలూకా తహశీల్‌దారువద్దనుండిగాని ఇండిపెండెంటు డిప్యూటీ తహశీల్‌దారువద్దనుండిగాని, పొందిన సర్టిఫికెటును తీసికొని తమ దరఖాస్తులవెంట జతపరిచి పంపుకొనవలయును.

పై షెడ్యూలు కులములు, జాతులవారు వెనుకబడిన తరగతులవారు సరిఅయిన సర్టిఫికెట్టును జతపరచి యుండిన రుసుము చెల్లించవలసిన అవసరములేదు.

క్రైస్తవ మతము స్వీకరించిన షెడ్యూలు కులమువారు, షెడ్యూలు తెగలవారు తాము వెనుకబడిన జాతుల వారమని రుజువు చేసుకొనుటకు ఆ ప్రాంతముయొక్క పాస్టరువద్ద సర్టిఫికెట్టును పొంది, ఆ ప్రాంతపు తహశీల్‌దారువద్దగాని, ఇండిపెండెంటు డిప్యూటీ తహశీల్‌దారువద్దగాని రెండవ సంతకము (Counter Signature) చేయించిన సర్టిఫికెట్టును జతపరచి పంపవలయును.

పైన తెలుపబడిన విషయములు లేని దరఖాస్తులు అంగీకరింపబడవు. ఇదివరకే ఉద్యోగములలో యున్నవారు తమ దరఖాస్తులను తాము పని చేయు ఆఫీసు అధికారుల ద్వారా పంపుకోవలయును.

వరుస నెం. (1)	ఉద్యోగము పేరు (2)	ఖాళీలు సుమారు (3)	జీతము స్కేలు (4)	తే1—4—64 నాటికి వయస్సు (5)	కనీస విద్యార్హతలు (6)
I (1)	బి.ఇ.డి. అసిస్టంట్లు (లెక్కలు)	2 స్త్రీలకు	రు. 130—5 155—7½—200—10—250. (రు.145 తో ప్రారంభము)	17 సం॥కు పైన 55 లకు లోపల	బి. ఏ. లేక బి. యస్ సి, లెక్కల గ్రూపు మెయిన్ మరియు బి. టి. లేక బి. ఇ. డి. ట్రైనింగ్.
(2)	సైన్సు బి. ఇ. డి. అసిస్టంట్లు.	21 (3 స్త్రీలకు)	"	"	బి. ఏ. లేక బి. యస్. సి. ఫిజిక్సు లేక కెమిస్ట్రి మెయిన్, మరియు బి. ఇ. డి. లేక బి. టి. లేక యల్. టి. ట్రైనింగు.
(3)	సోషియల్ బి. ఇ. డి. అసిస్టంట్లు.	3 స్త్రీలకు	"	"	బి. ఏ. హిస్టరి మరియు లేక ఎకనమిక్సు మెయిన్ మరియుబి.ఇ.డి.లేక బి.టి.లేక యల్.టి.ట్రైనింగ్
II	బి. ఇ. డి. అసిస్టంట్లు ఉన్నత పాఠశాలకు.				
(1)	నాచురల్ సైన్సు బి. ఇ. డి. లేక షార్టు సర్టిఫికెట్టు ట్రైనింగు అయినవారు.	7	180—7½—200—10—300—15—375.	"	యం. ఏ. లేక యం. యస్. సి. మరియు నాచురల్ సైన్సు(బాటనీ లేక జంతుశాస్త్రము మెయిన్ మరియు బి.ఇ.డి. లేక బి. టి. లేక యల్. టి. ట్రైనింగ్ బి. ఏ. లేక బి. యస్. సి. మరియు నాచురల్ సైన్సు మెయిన్ మరియు బి. ఇ. డి. షార్టు సర్టిఫికెటు ట్రైనింగ్.
(2)	ఫిజికల్ సైన్సు యస్.యస్.సి. బి.ఇ.డి. మరియు షార్టు సర్టిఫికెటు ట్రైనింగు.	4	180—7½—210—10—300—15—375.	"	ఎం. ఏ. లేక యం. యస్. సి. మరియు నాచురల్ సైన్సు (బాటనీ లేక జంతుశాస్త్రము) మెయిన్ మరియు బి.ఇ.డి. లేక బి.టి., యల్. టి. ట్రైనింగ్ బి. ఏ. లేక బి. యస్. సి. మరియు నాచురల్ సైన్సు మెయిన్ మరియు బి. ఇ. డి. షార్టు సర్టిఫికెటు ట్రైనింగ్ అయియుండవలయును.
(3)	లెక్కలు యల్.టి. బి.ఇ.డి. లేక షార్టు సర్టిఫికెటు ట్రైనింగు.	4	"	"	ఎం. ఏ. లేక యం. యస్. సి. లెక్కలు మైన్ సబ్జక్టుగాకలిగి, బి.ఇ.డి. లేక బి. టి. లేక యల్. టి. ట్రైనింగ్‌గాని, బి. ఏ. లేక బి. యస్. సి. లెక్కలు మెయిన్ సబ్జక్టుగాకల్గి, షార్టు సర్టిఫికేట్ ట్రైనింగ్ యుండవలెను.
III. (1)	తెలుగు పండితులు గ్రేడు—1.	12 (4 గురు స్త్రీలకు)	130—5—155—7½—200—10—250. రు. 145 ప్రారంభము చేయబడును.	"	ఓరియంటల్ ట్రైనింగు సర్టిఫికెట్టు ఆంధ్ర శ్రీ వెంకటేశ్వర, ఉస్మానియా, లేక మద్రాసు యూనివర్సిటీల తెలుగు యస్. యల్. సి. లోనన పండిట్ ట్రైనింగుకు సమానమైన సర్టిఫికెట్టు సెకండరి గ్రేడు సర్టిఫికెట్టుకు సమానమైన సర్టిఫికెట్టు. యస్. యస్. యల్. సి. మార్కుల స్టేటుమెంటు జత పరచవలెను.
(2	తెలుగు పండితులు గ్రేడు—2.	66 (6 గురు స్త్రీలతో సహా)	80—4—100 5—150.	"	ఓరియంటల్ ట్రైనింగు సర్టిఫికెట్టు ఆంధ్ర లేక వెంకటేశ్వర, ఉస్మానియా, లేక మద్రాసు యూనివర్సిటీల తెలుగులో యస్.యస్.ఎల్.సి.కి గాను పండిట్ ట్రైనింగుసమానమైన సర్టిఫికెట్టు హైయర్ గ్రేడ్ టీచర్ ట్రైనింగ్‌కు సమానమైన సర్టిఫికెట్టును లేక సామాన్య విద్యార్హతలు లేకున్నను.
(3)	హింది పండితులు.	12 (4 స్త్రీలతోసహా)	80—4—100 5—150.	"	ఓరియంటల్ బిరుదు, హిందియందు లేక హిందూస్తాన్ ప్రచారక సభవారి ప్రచారక డిప్లమోగాని లేక దానికి సమానమైన గవర్నమెంటు వారిచే నిర్ణయించబడి నటువంటిదిన్ని, తరదు ఫారము విద్యార్హతతోగాని లేక 8 వ స్టాండర్డు (ఇంగ్లీషుతో) సామాన్య విద్యార్హత లేకున్నను పరవాలేదు.
IV. (1)	ఫిజికల్ ఎజుకేషన్ టీచర్లు గ్రేడు—1.	10 (5 స్థానములు స్త్రీలకు)	110—4—130 5—155—7½ 180.	"	సెకండరీ గ్రేడు టీచరు సర్టిఫికేట్‌లో ఇంటర్మీడియెట్ పరీక్షయందు ఉత్తీర్ణత, ఏ రికగ్నైజుడు యూనివర్సిటీలోగాని పొంది, గవర్నమెంటు హయ్యర్ గ్రేడు ఫిజికల్ ఎజుకేషన్ టి. టి. సి. సర్టిఫికేటు కల్గి యుండవలెను.
(2)	ఫిజికల్ ఎజుకేషన్ టీచర్లు గ్రేడు—2.	14 (7 స్థానములు స్త్రీలకు)	80—4—100 5—150.	"	యస్. యస్. యల్. సి. పరీక్ష పూర్తిచేసి, ఫిజికల్ ఎజుకేషన్‌యందు గవర్నమెంటు టి. టి. సి. సర్టిఫికేట్ పొందియుండవలెను.
V. (1)	డ్రాయింగ్ టీచర్లు	40	"	"	యస్. యస్. యల్. సి. పాసై, ఫ్రీహ్యాండ్ అవుట్ లైను మరియు మాడలు డ్రాయింగునందు హయ్యర్ గ్రేడు ఉత్తీర్ణతపొంది మరియు గవర్నమెంటువారి టి.టి.సి. సర్టిఫికేట్ కల్గి వుండవలెను.
VI. (1)	కుట్టువని టీచర్లు	6 (స్త్రీలు)	"	"	కుట్టువనియందు గ్రూపు సర్టిఫికేట్ లేక డ్రెస్ మేకింగ్ (దుస్తుల తయారీ)నందు సర్టిఫికేటు టి. టి. సి. సర్టిఫికేటుతో సహా, థర్డుఫారము లేక సమానమైన 8 వ తరగతినందు ఉత్తీర్ణత కల్గి యుండవలెను.
VII. (1)	సంగీత ఉపాధ్యాయులు	6 (స్త్రీలు)	"	"	యస్. యస్. యల్. సి. పూర్తి చేసినవారు లేక హయ్యర్ గ్రేడు టీచరు ట్రైనింగు సర్టిఫికేట్ కలవారు, లేక థర్డుఫారము లేక 8 వ తరగతియందు (ఇంగ్లీషుతోగాని లేక ఇంగ్లీషు లేకగాని) పాసైనవారు ఇండియన్ మ్యూజిక్‌నందు డిప్లమోగాని లేక శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయమువారిచే యివ్వబడిన ఇండియన్ మ్యూజిక్‌నందు హయ్యర్ గ్రేడు టి. టి. సి. గాని పొందియుండవలెను.
VIII.	కార్పెంటర్ (ఉడ్‌వర్కు)	2	80—4—100 5—150.	"	నవర్నమెంటు టీచర్స్ సర్టిఫికేట్ లోయర్ గ్రేడు ఉడ్ వర్కునందు (టి. టి. సి. నందు లోయరు ప్యాసైన లేక 8 వ స్టాండర్డు ఇంగ్లీషుతో పొంది యుండవలెను.
IX.	ఉర్దూ మున్షి గ్రేడు—1.	1	130—5—155 7½—200—10 250.	" "	వోరియంటల్ టైటిల్ శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీయందుగాని, ఉస్మానియా లేక మద్రాసు యూనివర్శిటీయందుగాని ఉర్దూ మున్షీ—1. యస్. యస్. యల్. సి. పూర్తి అయిన పండిట్ ట్రైనింగు లేక సెకండరీ గ్రేడు ట్రైనింగు (యస్. యస్. యల్. సి. మార్కుల స్టేటుమెంటు జత పరచవలెను.
X.	తెలుగు హయ్యర్ గ్రేడు టీచర్లు (ఎలిమెంటరీ స్కూళ్లకు)	100	65—2—95	"	తెలుగు హయ్యర్ గ్రేడు లేక జూనియర్ బేసిక్ ట్రైనింగ్.
XI.	ఉర్దూ హయ్యర్ గ్రేడు టీచర్లు (ఎలిమెంటరీ స్కూళ్లకు)	10	65—2—95	"	ఉర్దూ హయ్యర్ గ్రేడు, లేక జూనియర్ బేసిక్ ట్రైనింగు.
XII.	తెలుగు సెకండరీ గ్రేడు టీచర్లు (ఎలిమెంటరీ స్కూళ్లకు.)	25	80—4—100 5—150	"	తెలుగు సెకండరీ గ్రేడు లేక సీనియర్ బేసిక్ ట్రైనింగ్.
XIII.	టైపిస్టులు (హయ్యర్ గ్రేడు)	6	80—4—100—5—150 స్పెషల్ పే రు. 10	18 సం. ల పైబడి మరియు 30 సం.ల లోగా	యస్. యస్. యల్. సి. పాసుగాని దానికి సమానమైన పరీక్షగాని మరియు టైపురైటింగు హయ్యర్ గ్రేడు సర్టిఫికేట్ ఉండవలెను.
XIV.	రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లు (ఇండియన్ మెడిసిన్)	32	90 —ఫిక్సెడ్ నల్‌సిడీ	వయో పరిమితి లేదు.	ఆయుర్వేదిక్ బోర్డు హైదరాబాదు వారిచే నమోదు చేయబడిన రిజిస్ట్రేషను సర్టిఫికేటు గల ఆయుర్వేదిక్ ప్రాక్టీషనర్స్ 'ఏ' క్లాసు 'బి' క్లాసుగలవారు. "ఏ" క్లాసు రిజిస్ట్రేషన్ మెడికల్ ప్రాక్టీషనర్స్ మాత్రమే (జి. సి. ఐ. యం., యల్.ఐ.యం.)
XV.	మెడికల్ ఆఫీసర్లు (యల్. యఫ్. డిస్పెన్సరీలు	3	125—5—160—7½—220.	18 సం. లపైన 27 సం. ల లోపల	
XVI.	(1) గ్రామ సేవకులు (విలేజ్ లెవలు వర్కర్లు)	20	80—4—120—5—150	18 సం. ల పైన 30 సం. ల లోపల	యస్. యస్. యల్. సి. పరీక్షలో ఉత్తీర్ణులు లేక సమానమైన అర్హత.
	(2) గ్రామ సేవికలు	10	"	18 సం. పైన 35 సం.లోపల	యస్. యస్. యల్. సి. ప్యాసు లేక థర్డు ఫారము పాసు మరియు చేతిపనులయందు ట్రైనింగు పొందియుండవలెను.

(సం) జి. వి. రాయపరాజు,
సెక్రటరీ, జిల్లాపరిషత్తు, కడప.

లంచగొండితనం నిరోధక వ్యవస్థ

ప్రత్యేకశాఖ ఏర్పాటుకు ఆలోచన: ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) విజయవాడ, మే 9:

అవసరమైతే లంచగొండితన నిరోధకశాఖవంటి ప్రత్యేక వ్యవస్థను పెయ్యాలని అనుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి చెప్పారు.

గత బుధవారం భీమవరం పురపాలక మంచినీటి సరఫరా పథకానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా, తమకు జరిపిన సన్మానానికి కృతజ్ఞత తెల్పుతూ ముఖ్యమంత్రి యింకా ఇలా అన్నారు: "ఈ పట్టణములో మురుగునీరు పోయి చెరువులో పడటము, ఆ నీటిని మనము వినియోగించుకోవలసిరావడం దురదృష్టం. నేడు మంచినీటి సరఫరానికి శంకుస్థాపన చేసుకున్నాము. అయితే దీని అమలుకు యింకా కొంత చిక్కు తేకపోలేదు. జీవితభీమా సంస్థ నుంచి ఈ పురపాలకసంఘం రు. 20 లక్షలు అప్పు తీసుకున్నది. మీరు మంచివారు గనుక తీరుస్తారని యీ అప్పుడు హామీ యివ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది. కాని పద్దీ విషయంలో కొంత తేడా వచ్చింది.

సరిపెట్టి బడగలదని, ఈ కార్యక్రమం త్వరలోనే నిర్విఘ్నముగా కొనసాగ గలదనీ విశ్వసిస్తున్నాను."

వాల్గవ పథకానికి మొదటి రెండు సంవత్సరాలు పూర్తి అయ్యేనాటికి రాష్ట్రములోని అన్నిగ్రామాలకు, పట్టణాలకు మంచినీటి సరఫరా కాగలదని ముఖ్యమంత్రి అన్నారు. ఈ విషయమై ఆయన యిట్లా అన్నారు: "కొన్ని పట్టణాలలో యీ పథకాలు పూర్తి అయినవి. ఒకటి రెండు సంవత్సరాలలో మరి కొన్ని అవుతాయి. గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్యానికి భంగములేని రీతిని ఏర్పాటు చేసుకున్నాము. కొన్ని గ్రామాలలో ఎంత లోతున అయినా నీరులేదు. అందుచేత చిన్న గ్రామాలలో కూడా కొన్ని లక్షల రూపాయలు ఖర్చుచేయవలసి వచ్చింది. రాష్ట్రములోని పురపాలక సంఘాల అభివృద్ధికి, మురికివాడల నిర్మూలన, మంచినీటి సరఫరా మున్నగు పథకాలకు వాల్గవ ప్రణాళికలో రు 50 కోట్లు కేటాయించాలని ఆలోచనలో వుంది.'

మూడవ ప్రణాళికకు రెట్టింపుకు తక్కువ కాకుండా వాల్గవ ప్రణాళికను రూపొందించుకున్నాము.

మురికివాడల నిర్మూలనకు మనము తగిన శ్రద్ధవహించడం లేదు. డబ్బు ఖర్చులేకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి వీలుగా సన్నా రోడ్లు, మురికి కాల్వలను బాగుచేయడంవంటి పనులను పురపాలక సభ్యులు, సిబ్బంది అమలుచేయడానికి శ్రద్ధవహించాలి."

ఆహారపదార్థాలలో జరుగుతున్న కల్తీకి ముఖ్యమంత్రి ఆందోళనను వెలిబుచ్చుతూ, దీనిని అరికట్టడానికి ప్రభుత్వము శ్రద్ధ తీసుకుంటున్నదని అన్నారు. ఈ విషయమై ఆయనయిట్లా విధంగా చెప్పారు: "ఈ కల్తీనిరోధక చట్టాన్ని అమలుపరచడంలో ఎంతైనా లోపమున్నదని అనుకుంటాను. దీనిని అమలు చేయడానికి మీరు, మీ ఉద్యోగులు శ్రద్ధ వహించాలి. నేడు ఎంతవరకు వచ్చిందంటే కల్తీలేని మనుష్యుడైనా దొరుకుతున్నాడా? దీనిని గురించి పురపాలక సంఘాలు ఎంతవరకు శ్రద్ధ తీసుకుంటున్నాయి? అనేంతవరకు వచ్చింది. అధికారాలు ఉన్నవాటిని పురపాలక సంఘాలు వినియోగించడంలేదు. రాష్ట్రం మొత్తంపై యిందుకు తగిన బాధ్యత వహించవలసివుంది. అవసరమైతే లంచగొండితన నిరోధక శాఖవంటి ప్రత్యేక వ్యవస్థను పెయ్యాలని అనుకుంటున్నాము. అయితే, ఇది బెదిరింపు కాదు. కల్తీ యిలాగే సాగితే ప్రజల మనుగడే దుర్భరయి అవుతుంది. అందుచేత యీ విషయాన్ని గురించి పరిశీలిస్తున్నాము. కొన్ని సందర్భాలలో ప్రభుత్వంలోపాటు పురపాలక సంఘాలుకూడా నిర్మొగమాటముగా వ్యవహరించాలి."

నూతన సమగ్ర పురపాలకబిల్లు యీ ఏడాదిలోనే చట్టమయ్యే అవకాశమున్నదని చెబుతూ, చట్టాల అభివృద్ధికి ప్రణాళికలను రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి పురపాలక సంఘాలకు సూచించారు.

పురపాలక సంఘాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య మాట్లాడుతూ, పట్టణాన్ని ఆదర్శముగా రూపొందించడములో కౌన్సిలర్లు పోటీ పడాలని, పురపాలకసంఘాలు తలపెట్టిన మంచి పనులను పౌరులు ప్రోత్సాహపరచాలని అన్నారు. ప్రజారోగ్య రక్షణకు భీమవరం పురపాలక సంఘం చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, మురికివాడల నిర్మూలనకు ప్రతి పురపాలక సంఘము పూనుకోవాలని అన్నారు.

పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ గాదిరాజు జగన్నాథరాజు మంత్రులకు స్వాగతవచనం సమర్పిస్తూ యిట్లా అన్నారు. "ఈ మంచి నీటి పథకమునకు రు 32 లక్షలు ఖర్చవుతుందని అంచనా. ఇందు రు 20 లక్షలు పైగా అప్పుగా యిస్తించవలసి దిగా జీవిత భీమా సంస్థను మేము అర్థించియున్నాము. అందులకు వారి అమోదము పొందగల్గితిమి. రు 12 లక్షలు లోపుగా పురపాలక సంఘము భరించుటకు సంకల్పించింది. లోగడ రు 3 లక్షలు డిపాజిట్ చేయడము జరిగింది. ఇప్పుడు రు 1 లక్ష డిపాజిట్ చేయుటకు సిద్ధముగా యున్నాము. భీమా సంస్థకు, ప్రభుత్వానికి మధ్య వద్దీరేటును గూర్చి సంప్రతింపులు జరుగుతున్నవి. దీనిని సర్దుబాటు చేసి, ఆ సొమ్ము మంజూరు అయ్యేటట్లు చూడవలసిందిగా కోరుతున్నాము."

కమీషనర్ శ్రీ సయ్యద్ హుస్సేన్ వందన సమర్పణ చేశారు.

లావోస్ సంకీర్ణ ప్రభుత్వ నిర్వహణ

రాజుతో ఫౌమా చర్చలు

వియంటియేన్, మే 8: సంకీర్ణ ప్రభుత్వ నిర్వహణకు తాము తీసుకోదలిచిన చర్యలను రాజుకు తెలియజేసేందుకు ప్రధాని సౌవన్న ఫౌమా లువాంగ్ ప్రబాంగ్ వెళ్లారు.

ఈ చర్యలను పెథెట్‌లావోవర్గం తిరస్కరించింది. అయినా అవి అమలు జరుగుతాయని దక్షిణవ్యాన్నికి చెందిన ఉప ప్రధాని జనరల్ ఫౌమినోసవాన్ అన్నారు.

సంకీర్ణ ప్రభుత్వాన్ని మార్చుచేసే ప్రయత్నాలను తాము సైనికంగా గాని, రాజకీయంగా గానీ ఎదుర్కొంటామని పెథెట్‌లావోపక్షం ప్రతినిధి అన్నారు.

కాశ్మీర్‌పై భుట్టో అపప్రచారం

చాగ్లా ఖండన

ఐక్యరాజ్యసమితి, మే 8: కాశ్మీర్‌లో కర్ఫ్యూ విధింపబడినట్లు పాక్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో సాగిస్తున్న అపచారాన్ని భారత ప్రతినిధి శ్రీ చాగ్లా ఖండించారు.

"నిరాధారంగా శ్రీ భుట్టో ఇటువంటి ఆరోపణలు చెయ్యడం బాధ్యతా రహితత్వానికి పరాకాష్ఠగా ఉన్నది" అన్నారు.

మంగళవారంనాడు మండలిలో తమ ప్రసంగంలో శ్రీ భుట్టో ఇటువంటి ఆరోపణ చేశారు. ఆ ఆరోపణను గురించి నిన్న శ్రీ చాగ్లా మండలిలో తమ ప్రసంగంలో "ప్రస్తావించి" ఒక బాధ్యతగల ఒక దేశం ప్రతినిధి ఈ సభముందు అబద్ధాలు, బాధ్యతా రహితమైన మాటలు చెప్పగా విని నేను ఆశ్చర్యం చెందాను. దిగ్భ్రాంతి పొందాను. ఇదంతా భారతదేశం వాదాన్ని న్యాయపరచడానికి జరుగుతున్న యత్నం" అన్నారు.

తమ ప్రసంగంలో ఇంకోచోట శ్రీ చాగ్లా బెలూచిస్తాన్‌లో పాకిస్తాన్ జరుపుతున్న అమానుషత్వాలను గూర్చి ప్రస్తావించి, "బహుశా పాక్ విదేశాంగమంత్రి బెలూచిస్తాన్ అని చెప్పడానికి కాశ్మీర్ అనిలనివుంటారు" అన్నారు

శ్రీనగర్, మే 7: జమ్ము—శ్రీనగర్ రోడ్డులో, మండా సమీపాన ఈనెల 4 వ తేదీ రాత్రి ఒక బాంబు ప్రేలిందంటూ కొన్ని పత్రికలలో పడిన వార్తను కాశ్మీర్ ప్రభుత్వం నేడు ఖండించింది.

పోలీసులు ఇంతవరకూ జరిపిన దర్యాప్తులో మండా ప్రాంతంలోగాని, ఆ సమీపాన గాని బాంబు ప్రేలిన గుర్తు లేవి కనిపించలేదని ఈ సాయంత్రం జారీ చేయబడిన—అధికార ప్రకటన తెలియజేసింది.

కాలేజి విద్య మెరుగు పరచడానికి చర్యలు

చతుర్థ ప్రణాళికలో చేర్పు: వి. కె. ఆర్. వి. రావు
వెల్లడి: అనుబంధ కళాశాలలపై వ్యాఖ్య

న్యూఢిల్లీ, మే 8: అనుబంధ కళాశాలల్లో విద్యార్థుల సంబంధించిన పరిస్థితులను మెరుగుపరిచేందుకు నాల్గవ ప్రణాళికలో తగు ఏర్పాటు ఉంటాయని ప్రణాళికాసంఘం సభ్యుడు డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు నేడు యిచ్చట కళాశాలల ఉపాధ్యక్షుల సమావేశాన్ని ప్రారంభిస్తూ తెలియజేశారు.

ఈ సమావేశాన్ని విశ్వ విద్యాలయాల విరాళాల సంఘం అండర్—గ్రాడ్యుయేట్ విద్యా వ్యవహారాలను గురించి చర్చించడానికి ఏర్పాటు చేసింది. ఈసందర్భంలో డాక్టర్ రావు విశ్వ విద్యాలయాల అధ్యాపకులకు కళాశాలల అధ్యాపకులకు మధ్య జీతభత్యాలు, ఉద్యోగ నియమాలు మున్నగు వాటిలో వ్యత్యాసాన్ని తగ్గించవలె నన్నారు.

అండర్ గ్రాడ్యుయేట్ విద్యా సమస్యల పరిశీలక సంఘం, శిక్షణ ప్రమాణాల దృష్ట్యానే కాక అధ్యాపకుల ఉద్యోగనిబంధనలు, ప్రతిపత్తి కూడా దృష్టిలో పెట్టుకొని సూచనలు చెయ్యదగునని చెప్పారు.

కళాశాలలను ఎఫిలియెట్ చేసుకోవడానికి అమలులోవున్న షరతులు గురించి మహాసభ పరిశీలించవలె నన్నారు. గ్రంథాలయ నిర్వహణ షరతులు, ఉద్యోగ భద్రతకు సంబంధించిన షరతులు కళాశాలల్లో అమలు పరచబడవలెనని డాక్టర్ రావు వక్కాణించారు

విశ్వ విద్యాలయాలలోని, కళాశాలలోని మేధావులు వీలైనంతగా అభివృద్ధి కృషి సాగించవలెనన్నారు. 12 లక్షలమంది కళాశాల విద్యార్థులు, 60 వేలమంది అధ్యాపకులు మేధావివర్గం వారని, వారు కళాశాల అభివృద్ధి కృషిలో ప్రత్యక్షాసక్తి చూపవలెనని డాక్టర్ రావు కోరారు.

అట్టి కృషి నిర్వహణలో ప్రణాళికా సంఘం, విశ్వ విద్యాలయాల విరాళాల సంఘం సహాయం తప్పక ఉండగలదని అభయమిచ్చారు.

విశ్వ విద్యాలయాల విరాళాల సంఘం అధ్యక్షుడు డాక్టర్ కె. ఎస్. కొఠారి సభాధ్యక్ష స్థానంనుంచి ప్రసంగినూ, ఆధునిక విద్య మరీ వ్యయభరితమై పోతున్నదని, విద్య క్రమాభివృద్ధిలో ప్రభుత్వం మరింత బాధ్యత వహించాలని అన్నారు.

విశ్వవిద్యాలయాల, కళాశాల విద్యార్థులలో కనీసం నాల్గవవంతు మందిని 'రీడర్'లుగా తయారు చెయ్యాలని, అధ్యాపకులలో నాల్గవ వంతు మందికి వనతి సదుపాయం కలుగజేయాలని, అధ్యాపకులకు, విద్యార్థులకు ఆరోగ్య వైద్య సహాయక పథకం అమలు పరచవలెనని చతుర్థ ప్రణాళికలో తలపెట్టినట్లు ఆయన సూచించారు.

అధ్యాపకుల జీతాల బాధ్యతను ప్రభుత్వం వహించగలనన్నారు. విశ్వ విద్యాలయాలలో నేమి, కళాశాలలోనేమి, అధ్యాపకులకు, ఉపాధ్యాయులకు తగు జీతాలివ్వకపోతే విద్యారంగంలో ఘన విజయాలు సాధించ వీలుపడదని చెప్పారు.

ఆర్థికాభివృద్ధిని సాధించే కార్యక్రమాలను చేబట్టాలి

పురపాలక సంఘాలకు మంత్రి శ్రీ ఆలపాటి సలహా

తాడేపల్లిగూడెం, మే 8: పురపాలకసంఘాలు, పంచాయతీల అభివృద్ధికి రు 50 కోట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కేటాయించిందని మున్సిపల్ పరిపాలనశాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యమొన్న ఇక్కడ చెప్పారు.

స్థానిక పురపాలక సంఘం వారు తమకు పౌరసన్మానం జరిపిన సందర్భంగా సన్మాన పత్రానికి సమాధానము చెబుతూ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ఇంకా ఇలా అన్నారు: పురపాలక సంఘాలు కూడా ఆర్థికాభివృద్ధిని సాధించే కార్యక్రమాలను చేబట్టాలి. మీ పురపాలక సంఘము ఇప్పుడు పొందుతున్న 10 శాతంవన్నుల ఆదాయము ఇందుకు చాలదు. గనుక దీనిని 15—20 శాతానికి పెంచుకోవాలి. అప్పుడే మీరు కోరే "టాడ్ మార్కెట్" అభివృద్ధి పనులు కున్నూ లెవెల్ క్రాసింగ్, రైల్వే వోవర్ బ్రిడ్జి వగైరా పనులకూ మా తోడ్పాటు ఉపకరిస్తుంది. నిధులకై రిజర్వు బ్యాంకు వారిని కోరి ఉంటిమి. వడ్డీ రేటు లేదాలుగా ఉంటున్నది."

మున్సిపల్ కార్యాలయ భవన ఆవరణలో జరిగిన ఈ సన్మాన సభకు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపినీడు (ఎం. ఎల్. ఏ) అధ్యక్షత వహించారు. మున్సిపల్ ఛైర్మన్ శ్రీ కె. వెంకటరావు సన్మాన పత్రాన్ని మంత్రిగారికి సమర్పించారు.

స్థానిక లయన్సు క్లబ్ వారు కూడా శ్రీ దారా కృష్ణారావు భవనమున మంత్రిగార్కి అల్పాహార విందు చేసి సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ టి. వీరభద్రరావు (ఎం. ఎల్. సి.) అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షుడు శ్రీ పసల సూర్యచంద్రరావు తమ భవనమున మంత్రిగార్కి అల్పాహార విందొసగారు.

విచ్ఛిన్నకర నినాదాలు: సి. పి. ఐ. హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 7: "స్వతంత్ర కాశ్మీర్", "జనవాక్యం", "స్వయంనిర్ణయాధికారం"వంటి నినాదాలు ప్రజాస్వామిక వేషంలో కనిపించినా, అవి "విచ్ఛిన్నకరము, వంచన తత్కమయిన నినాదాల"ని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సెక్రటేరియేట్ నేడు చేసిన ఒక ప్రకటనలో హెచ్చరిక చేసింది.

ఈ నినాదాలను ఆమోదించిన వెంటనే సమైక్యభారతం విచ్ఛిత్తి ప్రారంభమవుతుందనికూడా ఆ పత్రిక పేర్కొన్నది. "వాటి వల్ల హిందు, ముస్లిం మతతత్వాలు రెండూ బలపడుతాయి. హిందూ-ముస్లిం కొట్లాటలు, హత్యాకాండ ప్రారంభమవుతాయి" అని వివరించింది.

షేక్ అబ్దుల్లాను కారాగారంనుంచి విడుదల చె

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ నిజవైశాఖ బ॥ త్రయోదశి
1964 జం॥ మే 10 ఆదివారం
ఆ॥ త్రయోదశి ప. 9-22; రేవతి ఉ. 5-50; అశ్విని తె. 3-25; వర్జ్యం రా. 11-48 ల 1-14 కు. బ॥ చతుర్దశి మే 11 సోమవారం సో॥ చతుర్దశి ఉ. 6-5; అమావాస్య తె. 2-32; భరణి రా. 12-42; వర్జ్యం ప. 11-55 ల 1-20 కు

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియము; తన మనంబునకగు దా
నొరులకు నవి సేయుకునికి
పరాయణము; పరమధర్మపథములు కెం.వీ.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ నిజవైశాఖ బ॥ త్రయోదశి
ఆదివారం

మద్యనిషేధం

దేశంలో మద్యనిషేధాన్ని గురించి పరిశీలించడానికి ప్రణాళికా సంఘంచే నియమింపబడిన శేక్‌చంద్ సంఘం, మద్యనిషేధాన్ని ఇప్పటికన్నా గట్టిగా అమలుజరపాలని, వెంటనే కాకపోయినా కనీసం నాలుగు అంచెలమీద పదిపన్నెండు ఏళ్ళలో మద్యనిషేధాన్ని దేశవ్యాప్తం చేయాలని సిఫార్సు చేసింది. వీలైతే ఈ నాలుగు అంచెలను కుదించి 1970 నాటికే మద్యనిషేధాన్ని దేశమంతటా అమలుజరిపేట్లు రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పించాలని కూడా ఈ సంఘం సూచించింది; మద్యనిషేధం పరిస్థితి ఎలా ఉన్నదీ, దానిని కట్టుదిట్టంగా అమలుజరపడానికి తీసుకోతగ్గ చర్యలేమిటి అన్నవే ఈ సంఘం విచారించవలసిన అంశాలైనప్పటికీ, మద్యనిషేధం పూర్తిగా విఫలమైందని, ఏ చర్యలు తీసుకున్నా లాభం లేదని తీర్పు ఇవ్వడానికి అవకాశం లేకపోలేదు. ఈ సంఘం అలాంటి తీర్పేమీ ఇవ్వలేదు. పైపెచ్చు మద్యనిషేధాన్ని దేశవ్యాప్తం చేయాలని సూచించింది. అంటే మద్యనిషేధంవల్ల ఇప్పుడు అమలులో ఉన్న ప్రాంతాలలో ప్రయోజనం కలిగిందని, అది లేనిచోట్ల చెరుపు వాటిల్లుతోందని సంవత్సరం పాటు పరిశీలన జరిపిన తరువాత ఈ సంఘానికి గట్టినమ్మకం కుదిరిందన్నమాట. కాగా మద్యనిషేధంవల్ల ప్రయోజనం ఉందా లేదా, దానిని కొనసాగించాలా మానాలా అని ఇటీవల చెలరేగిన వాదోపవాదాలు శేక్‌చంద్ నివేదికతోనైనా సద్దుమణిగి పోవడం మంచిది.

అసలు ఈ వాదోపవాదాల దృష్ట్యా తప్ప, అసలు మద్యనిషేధాన్నిగురించి ఇవాళ కొత్తగా తెలుసుకోవలసిన విషయాలుగాని, అందుకు ఒక సంఘాన్ని నేయవలసిన అవసరంగాని లేవు. మద్యనిషేధమన్నది అనాదిగా కాంగ్రెస్ సిద్ధాంతాలలో ఒకటి; దేశవ్యాప్తంగా మద్యనిషేధాన్ని అమలు జరపాలని భారత రాజ్యాంగంలోని ఆదేశసూత్రాలలోకూడా ఉదహరింపబడింది; 1956 మార్చిలో అంచె ద్వితీయప్రణాళిక ప్రారంభ సమయంలో లోక్‌సభ ఆమోదించిన తీర్మానం ప్రకారం మద్యనిషేధాన్ని అమలుజరపడానికి ప్రణాళికా సంఘం తోడ్పడిన అంశాలతో ఒక కార్యక్రమాన్ని రూపొందించి రాష్ట్రాలకు సిఫార్సుచేయడం జరిగింది. రాష్ట్రప్రభుత్వాలు ఈ కార్యక్రమాన్ని అమలు జరపడానికి పూనుకునిఉంటే మద్యనిషేధం చాలామటుకు సానుకూలమయ్యే దేకాని రెండవ ప్రణాళికకేగాదు, మూడవ ప్రణాళికకూడా పూర్తి కావస్తున్నా, మద్యనిషేధం మొదటి ప్రణాళికాకాలంలో ఎలా ఉన్నదో ఇప్పుడూ అలాగే ఉంది. ఏనో ఒకటి రెండు రాష్ట్రాలలో తప్పితే అనేక రాష్ట్రాలలో ఇది ఏదో కొంత భాగంలోనే అమలైంది. ప. బెంగాల్, పంజాబ్ మొదలైన రాష్ట్రాలలో అసలు అంకురార్పణే కాలేదు.

ఇందులో ఆదాయం నష్టపోతామేమో నన్న భయానికి అర్థం ఉండవచ్చుకాని, దీన్ని అమలుజరపలేమని అనడం ప్రభుత్వ అశక్తతను ఒప్పుకోవడమే అవుతుంది.

శేక్‌చంద్ సంఘంగాని, మరే సంఘంగాని మద్యనిషేధం అమలుకు ఎటువంటి చర్యలు సూచించినా రాష్ట్రాలలో ప్రభుత్వాలకు పారధ్యంవహించి నడిపేవారు కాంగ్రెస్ సిద్ధాంతాలలో ఒకటైన మద్యనిషేధాన్ని మనస్ఫూర్తిగా అంగీకరించి, దానినెలాగైనా అమలుజరిపి తీరాలన్న పట్టుదల పెంచుకోందే లాభంలేదు. ఇంతవరకు కాంగ్రెస్ నాయకులకు అటువంటి నమ్మకం లేకపోబట్టే, మద్యనిషేధం పూర్తిగా అమలులో ఉన్న మహారాష్ట్రంలో దానిని సడలించి పర్మిట్ పద్ధతి ప్రవేశపెట్టడం, యు. పి. లో 11 జిల్లాల్లో పూర్తిగా ఎత్తివేయడం, పశ్చిమ బెంగాల్, పంజాబ్ ననేమీ మద్యనిషేధం వల్లకాదనడం జరుగుతోంది. జాతీయ విధానం పట్ల రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వాల ధోరణి ఇలా ఉన్నప్పుడు మద్యనిషేధాన్ని విమర్శించే ప్రతిపక్షాలను అనవలసిన పనిలేదు. కాంగ్రెస్ మంత్రులలోనూ, కాంగ్రెస్ పార్టీకి చెందిన యావన్మందిలోను ఈ ఊగిసలాటవైఖరి పోయి, మద్యనిషేధాన్ని ఒక ఉద్యమంగా వారు నడపగలితే ఉద్యోగులలోకూడా తప్పకుండా మార్పువస్తుంది; ప్రజా సహకారంకూడా లభ్యమవుతుంది, సందేహంలేదు.

ఇక కేంద్రానికి సంబంధించినంతవరకూ మద్యనిషేధంవల్ల రాష్ట్రాలకోల్పోగలిగే ఆదాయం ఎలా భర్తీచేయాలన్నది ఆలోచించాల్సినవిషయం. శేక్‌చంద్ సంఘం ఇలా కోల్పోయే ఆదాయం 80 కోట్లని, అమ్మకం పన్నుద్వారా భర్తీ చేసుకోవచ్చని అన్నది. కాని ఈ నష్టం ఇంకా ఎక్కువే ఉండవచ్చు. రెండవది నష్టంలో సగభాగం ఇవ్వడానికి ఇదివరకే కేంద్రం సిద్ధపడ్డప్పుడు అమ్మకం పన్నుద్వారా భర్తీచేసుకుని, మద్యనిషేధభారాన్ని రాష్ట్రాలే పూర్తిగా భరించాలనడం కూడా భావ్యంగా లేదు. మద్యనిషేధం సాగవడానికే ఇది తోడ్పడుతుంది అలాకాకుండా కేంద్రమే ఏదో పద్ధతి రూపొందించి, సాధ్యమైనంతవరకు ఈనష్టాన్ని తామే భరించేట్లయితే, అన్ని రాష్ట్రాలు ముందుకు వచ్చి వీలైనంత త్వరలో మద్యనిషేధాన్ని దేశవ్యాప్తం చేయగల అవకాశ మేర్పడుతుంది.

రాబాట్, మే 8: శ్రీ సాలిక్ ఆలీ నాయకత్వంలో అరబ్‌దేశాలతో వర్యటిస్తున్న భారత పార్టీ ప్రతినిధివర్గం నేడు మొరాక్కో విదేశాంగమంత్రి శ్రీ అహ్మద్ రెదాను కలుసుకున్నది.

ఆర్థికశక్తి కేంద్రీకరణ

మహాలనోబిస్ నివేదికాంశాల పరిశీలన

శ్రీ కె. రంగాచారి

ఆర్థిక సంవత్సరాల ప్రణాళికాకాలంలోను దేశంలో ఆదాయ వ్యత్యాసాలలోని అసమత్వంలోను, ఆర్థికశక్తి కేంద్రీకరణలోను గోచరించిన వెబరులపై మహాలనోబిస్ సంఘం శాస్త్రసిద్ధమైన వివేచనాసమీక్షను తయారు చేయలేదు.

అయితే ఈ సంఘం, అసలు విషయాలను తేటతెల్లం చేసి, ఈ సమస్యకు సంబంధించిన వివిధ సమీకరణలనుంచి చాలా స్పష్టమైన కొన్ని నిశ్చితాంశాలను రూపొందించింది.

మొదటి రెండు ప్రణాళికలలోను ఆదాయము, ఆస్తిపాస్తుల వంపిణీలో పెద్ద మార్పు లేవీ కనిపించలేదని మహాలనోబిస్ సంఘం భావిస్తున్నది. ప్రణాళికలు అసమత్వాలను మరింత వృద్ధి చేశాయనే కొందరు సుమర్కుల దృక్పథాన్ని ఈ సూచన వ్యతిరేకిస్తూ ఉండగా, అభివృద్ధి సాధనకు ఉద్దేశించబడిన ప్రస్తుత యంత్రాంగం చాలినంతగా లేదనటానికి ఇది దృష్టాంతాలు మాత్రమేనని ఈ సంఘం భావిస్తున్నది. అయితే అసలు సత్యం వేరు విధంగా ఉంది. హెచ్చు తగ్గుల తారతమ్యాన్ని తగ్గించటం, ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి లక్ష్యాలలో ఒకటైనప్పటికీ, సత్వర ఆర్థికాభివృద్ధిని సాధించాలనే ప్రధాన ఆశయంతో పోల్చినప్పుడు, దీనికి ఎప్పుడూ అంత గణనీయమైన స్థానం లభించి ఉండలేదు.

ఉదాహరణకు— ద్రవ్యోల్బణ సంబంధమైన వత్తిడులు అసమానత్వాన్ని వృద్ధి పరుస్తాయన్నది అందరకూ తెలిసినదే. అయితే ప్రణాళికా పెట్టుబడి పథకంలో ద్రవ్యోల్బణ ప్రమాదాలు కొన్ని వస్తుతః ఇమిడి ఉంటాయి. సత్వర అభ్యుదయ సాధనకు వీటిని బుద్ధిపూర్వకంగా స్వీకరించటం పరిపాటిగా జరుగుతున్నదే. వాటి ఫలితాలు దుస్సహంగా ఉంటూ ఉన్నాయి. ధరల పెరుగుదల, విస్తృత లాభావకాశాలు, నాయిదా వ్యాపార లాభాలు, జమా ఖర్చుకు రాని డబ్బు — ఇవన్నీ ప్రజాభిప్రాయాన్ని చికాకు పరచేటట్లు, ఆదాయాల వంపిణీ నానాటికీ మరింత అసంతృప్తీకరంగానే సాగుతున్నదనే భావాన్ని కలిగించాయి. అయినా ద్రవ్యోల్బణను నిరోధించేందుకు ప్రణాళిక క్రింద వార్షిక పెట్టుబడులను తగ్గించటానికి ప్రభుత్వం సుముఖంగా లేదు.

ఈ రెండు ప్రణాళికల కాలంలోను కంట్రాక్టర్లు, ఒక వర్గంగా తమ పరిస్థితిని మెరుగుపరచుకున్నారని మహాలనోబిస్ సంఘం సూచిస్తున్నది. అదేవిధంగా స్వంత వ్యాపారస్థులు ఉత్పత్తిదారులు, రవాణా నిర్వాహకులు, ఆర్థికసంబంధమైన వ్యాపారం చేసుకునే వారు గూడా. అయితే ఈ నిర్ణయాలు, ప్రకటించబడిన ఆదాయాల ప్రాతిపదికపై చేయబడ్డాయి. ప్రకటించబడిన ఆదాయాలు, ఈ వర్గాల పరిస్థితిని నిర్ణయించటానికి మరింత అనుగుణంగా ఉన్నాయి. అయితే ఇక్కడ పరిమ్మైన నిర్ణయాలు చేయటం సాధ్యంకాదు. ఇక ఇతర వృత్తులవారు, ఈ వర్గాలవారితో సమానంగా రాణించలేదనే సూచన, అనుమానాస్పదమైన వన్ను వివరాలు ఆధారంగా చేయబడ్డది. ఆస్తిద్వారా తమ ఆదాయాన్ని రాబట్టుకుంటున్నవారు రాబడులు తగ్గించబ్రతికినారనే అభిప్రాయాన్నిగూడా నమ్మటం కష్టం.

పన్ను చెల్లించే ఉద్యోగుల ఆదాయ రీతులను కొలవటానికి గట్టి ప్రాతిపదిక ఉంది. జీతాలు తీసుకునే ఈ ఉద్యోగుల సంఖ్య హెచ్చటంతో వారి వాటా గూడా పెరిగింది. గని కార్మికులు, తమ ఆర్జనలను రెట్టింపు చేసుకున్నారు. ఫ్యాక్టరీ కార్మికుల సంపాదన 44 శాతం అధికం అయింది. కైలే ఉద్యోగులు 37 శాతము, కేంద్ర ప్రభుత్వోద్యోగులు 27 శాతము అదనంగా ఆర్జిస్తున్నారు. ఉపాధ్యాయులు, నిపుణులైన గ్రామీణ కార్మికులు తమ వాటాను 23 శాతం వృద్ధి పరచుకున్నారు. పోతే ఒక్క భూమిలేని వ్యవసాయ కూలీలు మాత్రం తమ వెనుకటి దుర్భర స్థితిలో ఉండిపోయారు. ప్రస్తుత ఆర్జనలలోని ఈ వ్యత్యాసాలు నిజమైన ఆదాయంలో వచ్చిన మార్పులను తగినంతగా ప్రతిఫలించటం లేదు. వాటి సంక్లిష్టస్వరూపం వల్ల బచ్చితంగా కొలవటానికి ఈ సంఘం యత్నించలేదు.

సౌకర్యాలకు నోచుకోని వర్గాలకు కల్పించబడిన సంక్షేమ సేవాకార్యక్రమాలు, అధిక ధరల పరిణామాలను తట్టుకోటానికి ఎంతవరకు సహాయ పడ్డదీ చర్చనీయమైన విషయము. అయితే బీదవర్గాల ప్రజలకు తిండి, బట్ట, కొంచెం బాగానే అమరుతున్నాయన్న విషయం అన్వారులు అంతగా కనిపించకపోవటంవల్ల ధృవపడ్డట్లే చెప్పారు. వన్నుల ఎగవేత, ఆదాయగోపన లతో పాటు, ఈ హెచ్చు తగ్గుల సమన్వయ కార్యక్రమం పని చేస్తున్న దనటానికి స్వల్పమాత్రపు వేలయినా వీటిని దృష్టాంతాలుగా పేర్కొనవన్ను.

ఆస్తి యాజమాన్యం

ఈ ప్రణాళికలలో ఆస్తి వంపిణీ అంతగా మార్పు చెందలేదు. దేశం యొక్క నికర సౌభ్యర్యంలో ప్రభుత్వ రంగం మాత్రం ఇప్పుడు ఎక్కువ వాటాను 25 శాతం—గుప్పిట్లో పెట్టుకున్నది. భూసంస్కరణ, భూ కమతాల కేంద్రీకరణపై ఏ మాత్రం పని చేయనట్లు కనిపిస్తుంది. అగ్రస్థాయికి చెందిన పది శాతం, ఈ కమతాల్లో 58 శాతం వరకు ఇప్పటికీ ఇంకా తమ అదీనంలోనే పెట్టుకొని ఉన్నారు. అట్టడుగున ఉన్న 20 శాతం గోష్పాదమంత భూమి గూడా లేకుండా ఇంకా అట్లాగే ఉన్నారు. అయితే ఈ కేంద్రీకరణ పట్టణాల్లో ప్రబలంగా ఉంది. అక్కడి గృహాల్లో 20 శాతం, 93 శాతం భూమికీ యజమానులుగా ఉన్నారు. ఈ క్విట్టీ వాటాల్లో పెట్టుబడి పెట్టేవారు మామూలుగా మధ్యతరగతి వారని వ్యాపారస్థులు చెపుతూ ఉండగా, ఈ సంఘం ఈవాదాన్ని వ్యతిరేకిస్తున్నది. దివిడెండు ద్వారా వచ్చే ఆదాయంలో 55 శాతాన్ని అగ్రస్థాయిలోని ఆదాయపు వన్ను విధించబడే పది శాతము పంచుకుంటున్నారని మహాలనోబిస్ సంఘం సూచిస్తున్నది. క్రింది స్థాయిలోని పది శాతానికి 2 శాతం మాత్రం లభిస్తున్నది. ఇక బ్యాంకు డిపాజిట్లు, వాణిజ్య సంబంధమైన ఆస్తిపాస్తులు సెక్యూరిటీలు లాంటి ఇతర రకాల స్వంత ఆస్తులను గురించిన సమాచారం అంతగా లభ్యం కాలేదు. ముఖ్యంగా పట్నాల్లో ఆదాయాలు, ఆదాయం కంటె, ఐశ్వర్యమే ఎక్కువ అసమానంగా పంపిణీ అయి ఉన్నదనే న్యూనమైన నిర్ణయాన్ని ఈ సంఘం ఉదహరించిన అంచనాలు బలపరుస్తున్నాయి.

చాలా దేశాల్లో అగ్రస్థాయిలోని ఆయిదు శాతం ధనికులు మొత్తం ఆదాయంలో 1/3వ వంతును కైవశం చేసుకోవటం కొంత వరకు తప్పని సరి అని పరేటో అనే ఇటాలియన్ ఆర్థిక శాస్త్రజ్ఞుడు ఈ శతాబ్ది ఆరంభంలో ఒక ప్రముఖ సిద్ధాంతాన్ని ప్రతిపాదించి ఉన్నారు. భారత దేశంలో ఆదాయపు పంపిణీని, ఇతర బడుగు దేశాలతోను, కొన్ని ప్రగతి దేశాలలోను పోల్చినప్పుడు అంత అననుకూలంగా కనిపించదని, రిజర్వు బ్యాంకు ఇటీవల జారీ చేసిన ఒక సమీక్ష నిరూపించింది. భారత దేశం యొక్క దారిద్ర్యాన్ని రాజ్యాంగం యొక్క ఆదేశ సూత్రాల్లో ప్రతిపాదించ బడిన సామ్యవాద ఆశయాలను దృష్టిలో పెట్టుకొని చూచినప్పుడు అది అసాధారణంగా సమంచటం వల్ల ఇంకా కలవర పరుస్తున్నది.

అయితే ఈ లక్ష్యాలు, కేవలం దీర్ఘకాలిక వైఖరులకు మాత్రమే వర్తిస్తాయి. ఈ సంఘం సూచిస్తున్న విధంగా, భారత ఆర్థిక వ్యవస్థలో కేంద్రీకరణ అనేది, పంపిణీకి సంబంధించిన వ్యవస్థాత్మక అసమానత్వాలకంటె, దిగువ భాగంలోని నిరుద్యోగము, తగినంత ఉద్యోగ భృతి లభించక పోవటము— వీటి ఫలితంగా కార్మికులలో ఉత్పాదన శక్తి సన్నగిల్లటము మూలంగా ఏర్పడుతున్నది. ఇక ఎగువ స్థాయిలో వన్నుల ఎగవేత, వాయిదా వ్యాపార అవకాశాలు కారణమైనంతగా, తగినంత హెచ్చుతూ పోని వన్నుల విధానం కాదు.

ఆర్థిక శక్తి

ఆర్థిక శక్తి కేంద్రీకరణపై మహాలనోబిస్ నివేదిక, కంపెనీల రంగపు పోకడలను పరిశీలించటం వరకే పరిమితి పొంది. ప్రైవేటు రంగంలో పారిశ్రామిక ఉత్పత్తి మొత్తం జాతీయ ఉత్పత్తిలో 16 శాతం మాత్రమేనని, అందులో సగ భాగం మాత్రమే కంపెనీల రూపంలో వ్యవస్థీకృతమై ఉన్నదనీ ఈ నివేదిక తెలిపింది. పెద్ద కంపెనీలు, ప్రభుత్వం నుంచి, బ్యాంకుల నుంచి ఆర్థిక సహాయాన్ని రాబట్టుకొన గలుగుతున్నందువల్ల అవి విస్తరింప బడి, విదేశీ సహాయ సహకారాలను పొందిన గల స్థితిలో ఉన్నాయి. విస్తారమైన నాట ఆంతరంగిక సాధన సంపత్తి గూడా ఇందుకు దోహదం కలిగించింది.

అయితే ఈ కంపెనీలు ప్రణాళికల క్రింద ప్రాధాన్యం ఇవ్వబడిన పరిశ్రమలను నెలకొల్పగల స్థితిలో ఉండటాన్ని బట్టే, ఈ విషయాలు ఉపయోగకరమైనవిగా నిరూపింపబడ్డాయి. రక్షణ కల్పించబడిన విస్తృత మార్కెట్టు, హెచ్చు ధరలు వాటికి అనుకూలించాయి. వన్నుల విషయంలో గూడా అవి ప్రోత్సహించ బడ్డాయి.

పెద్ద కంపెనీల విస్తరణ, భారీ ఉత్పత్తి దోహదం కలిగించే ఆర్థిక వ్యవస్థ సాధన లక్ష్యానికి అనుగుణం మాత్రమే కాకుండా, పెట్టు బడులలో పొదుపు, పరిమితంగా ఉన్న సాంకేతిక, తదితర ప్రతిభావంతులైన నిపుణులను ఉత్పత్తి పద్ధతిలో ఉపయోగించుకోటానికి గూడా అవసరము. 12 పరిశ్రమలలో పెద్ద కంపెనీలు, మొత్తం ఉత్పత్తిలో సగ భాగాన్ని సాధిస్తున్నట్లు తేలింది. నాలుగు సందర్భాలలో మాత్రం ఒక కంపెనీ, మొత్తం ఉత్పత్తిలో సగభాగానికి పూచీ ఇవ్వగలదని తెలిసింది కాబట్టి మామూలు అర్థంలో గుత్త పద్ధతి లేదని తేలుతున్నది.

ప్రణాళిక ప్రారంభమైనప్పటి నుంచి ప్రభుత్వ కంట్రోళ్ళు విస్తృతంగా ఉంటున్నాయి. అనేక పరిశ్రమల ధరల పద్ధతిని టారిఫ్ కమిషన్ దర్యాప్తు చేస్తున్నది. ప్రజాశ్రేయస్సుకు, హానికరమని భావించబడుతున్న విధానాలను దర్యాప్తు చేయవలసిన బాధ్యత గుత్తపద్ధతుల నిరోధక సంఘంమీద ఉంది. వాటిని నిరోధించే అధికారాన్ని ఉపయోగించటం ప్రభుత్వం చేయవలసిన పని. అయితే అలాంటి సందర్భాలు, సూచించబడినదానికంటె తక్కువగానే ఉండవచ్చు.

అవాంఛనీయ పద్ధతులు

పరిశ్రమలకు, బ్యాంకులకు మధ్యగల సన్నిహిత సంబంధము, పరిశ్రమల మధ్య పెట్టుబడులు, అనేక కంపెనీలకు ఒకే డైరెక్టర్లు, ఏర్పాటు కావటం— ఈ మొదలైన పద్ధతులకు దారితీయక పోవటం ఆశ్చర్యకరమైన విషయం. వివియన్ బోస్ సంఘం సూచించినట్లు, ఒక వ్యాపార సంస్థ, అనేక పరిశ్రమలపైన, కంపెనీలపైన అజమాయిషీ చేయటం, కేవలం స్వంత ప్రయోజనాల కోసమే కావచ్చు అలాంటి అజమాయిషీ, దానికి లోబడిన కంపెనీల తాలూకు మెజారిటీ షేర్ల యాజమాన్యంపై ఆధారపడినప్పటికీ గూడా అవాంఛనీయమే అవుతుంది. మేనేజింగ్ ఏజన్సీ విధానంలో అయితే సమర్థనీయంగా కాజాలదు.

ప్రైవేటు కంపెనీ రంగంలోని మొత్తం పెట్టుబడి, నికర స్థిరాస్తులు, మొత్తం వాటాల పెట్టుబడులలో మూడవ వంతును సుమారు 20 పారిశ్రామిక వర్గాలు అజమాయిషీ చేస్తున్నట్లు చూపించబడ్డవి. చిన్న మధ్యరకపు పరిశ్రమలు ఇతోధిక పురోభివృద్ధికి లక్ష్యంగా నిర్దేశింపబడే వరకు, ఈ దోరణిని సమర్థంగా నిరోధించటం సాధ్యం కాకపోవచ్చు. కంపెనీ చట్టం క్రమంగా సవరణలు అవుతున్నది. ఇంకా అనేక నిర్బంధాలు రాబోతున్నాయి. ప్రభుత్వ కంపెనీలు గూడా, సుమారు 44 గురు అనధికార డైరెక్టర్లను తమతో కలుపుకోవటం అవసరమని భావించటం చూస్తే ప్రగతిశీలమైన ఆర్థిక వ్యవస్థలో అలాంటి పరస్పర సంబంధాల ఆవశ్యకత స్పష్టపడుతుంది. ఈ సమస్యకు ప్రభుత్వ రంగం విస్తరణ నిజమైన పరిష్కార మార్గం కాదు.

ప్రభుత్వంలో ఆర్థిక శక్తి మరింతగా కేంద్రీకృతం కావటానికి చాలా మంది అంగీకరించరు. అయితే భారీ పరిశ్రమ ప్రయోజనాలను కొన్నిటిని కాపాడుతూ, ఈ కేంద్రీకరణ యొక్క దుష్ప్రభావాలను నిరోధించటానికి కీలకమైన అజమాయిషీని నిర్వహించటంలో ప్రభుత్వాన్ని ప్రజాభిప్రాయం తప్పక బలపరుస్తుంది. మహాలనోబిస్ సంఘం సదభిప్రాయంతోటే నుంచి దర్యాప్తు ప్రారంభించవలసిన బాధ్యత గుత్తవ్యాపార పద్ధతుల నిరోధక సంఘం మీద ఉంది.

'స్టేట్స్‌మన్' సౌజన్యంతో''

సోవియెట్ కూటమిలో పెట్టుబడిదారీ వ్యవస్థ

క్రమేపీ ఏర్పడుతున్న సూచన

సమితి కార్యాలయం, మే 8: పారిశ్రామికోత్పత్తిలో కనబడుతున్న తగ్గుదలను నివారించే యత్నంగా సోవియెట్ కూటమి రాజ్యాలు క్రమేపీ 'పెట్టుబడిదారీ సంస్కరణలు' ప్రవేశపెడుతున్నాయి.

అర్థికరంగంలో జరుగుతున్న కృషికి లాభాలను గీటురాయిగా చేస్తూ ఇటీవల తూర్పు జర్మనీలో ప్రవేశపెట్టిన పద్ధతినిగూర్చి రష్యన్ దౌత్యనిపుణులు ఈ విధంగా వ్యాఖ్యానిస్తున్నారు. తూర్పు జర్మనీ ధరల వ్యవస్థాన్ని సవరించే పథకాలను, 'వ్యాపారం మాదిరి అక్కౌంటింగు'ను ప్రవేశపెట్టే పథకాలను కూడా వాల్టర్ ఉల్‌బిక్ట్ లేక కేంద్ర సంఘాన్ని ఉద్దేశించి యిచ్చిన దీర్ఘోపన్యాసంలో ప్రకటించారు.

ఈ ఉద్దేశాలలో ఒక్కటికూడా కొత్తది కాదని రష్యన్ నిపుణులు భావిస్తున్నారు ఇంతమీద 1957లోనే శ్రీ నికితా క్రుశ్చేవ్ వాటిని రష్యాలో ప్రవేశపెట్టారని వారు సూచిస్తున్నారు.

'స్టాలిన్‌వాది'మ్మైన ఉల్‌బిక్ట్ ఈసంస్కరణలను సమర్థించటమే ఈ నిపుణులకు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది.

జెకోస్లవాకియాలోని పవాతను లైన స్టాలిన్‌వాదులు ఇట్టి 'పెట్టుబడిదారీ సంస్కరణ'లను వ్యతిరేకిస్తున్నారు. అయితే అక్కడి ఆర్థికశాస్త్రవేత్తలుమాత్రం ఇట్టి సంస్కరణలను సిఫార్సు చేస్తున్నారు.

సోవియెట్‌కూటమి రాజ్యాలలో, అన్నిటికన్నా ఎక్కువ పారిశ్రామికమైన జెకోస్లవాకియాలో క్రీడిపేడు ఉత్పత్తి తగ్గిందని తాజా అధికారలెక్కలు తెల్పుతున్నాయి.

రుమేనియా, బల్గేరియాల్లో మాత్రమే ఉత్పత్తి పెరిగిందని, రష్యాలోను 'రామెకాన్' ఆర్థిక కూటాలలోని ఇతర రాజ్యాలలోను ఉత్పత్తి తగ్గిందని ఈ చెక్కుల ద్వారా వెల్లడైంది.

పారిశ్రామికోత్పత్తి తగ్గుదలకు 'సమర్థతలేని నిర్వహణ' కారణమని 7వ జనవరిలో ప్రేగ్‌లో కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం బహిరంగంగా తీర్మానించింది. కాని అప్పటి నుండి ఆ విషయమై ఎటువంటి చర్యలను తీసుకోలేదు.

సోవియెట్ కూటమి ఆర్థిక వ్యవస్థకు పట్టిన క్షీణదశ, దానికితోడు 'పెట్టుబడిదారీ సంస్కరణ'లను ప్రవేశపెట్టడం రష్యా—చైనా వివాదంలో మరొక వివాదాంశమని సమితిలోని కమ్యూనిస్టు కూటమి పరిశీలకులు నిపుణులు కొందరు భావిస్తున్నారు.

(నాఫెన్)

అప్పులు మంజూరైనా వాడుకోలేనిస్థితి

బొంబాయి, మే 7: మహారాష్ట్ర, గుజరాతు రాష్ట్రాలలో గృహనిర్మాణ సహకార సంఘాలు అప్పులు ఇచ్చేందుకుగాను ఎల్. ఐ. సి. మంజూరు చేసిన 3 కోట్ల బుణం జరిగిన నాలుగు మాసాలుగా వాడకం కాకుండా అట్లాగే మిగిలి ఉన్నట్లు తెలుస్తున్నది.

ఆ రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ఈ అప్పులకు పూచీపడని కారణంచేత ఇది ఇట్లా జరిగినట్లు తెలియ వస్తున్నది.

ఈ గృహనిర్మాణ సహకార సంఘాలకు అప్పులు చేకూర్చేందుకు మహారాష్ట్రకు రెండు కోట్లు, గుజరాత్‌కు ఒక కోటి ఎల్. ఐ. సి. మంజూరు చేసింది. ఆ రాష్ట్రాలలో ఇందుకు సంబంధించిన రెండు 'ఎపెక్సు' సంఘాలు ఈ మొత్తాలను తీసుకోవడంగాని, గృహనిర్మాణ సహకార సంఘాలకు అప్పులను సమకూర్చడం గాని చేయలేకపోయినాయి.

సోషలిస్టుపార్టీల విలీనానికి నిర్ణయం

అక్టోబర్‌లో యునైటెడ్ సోషలిస్టుపార్టీ అవతరణ: మెహతావర్గం జూన్‌లో కాంగ్రెస్‌లో చేరే సూచన

న్యూఢిల్లీ, మే 9: ప్రజాసోషలిస్టు, సోషలిస్టుపార్టీలు సంవిలీనమై ప్రజాస్వామిక సామ్యవాద స్థాపనకై కొత్త ప్రతిపక్షంగా వ్యవహరించేందుకు నిర్ణయం జరిగినది. యునైటెడ్ సోషలిస్టు పార్టీగా కొత్త పక్షాన్ని వ్యవహరిస్తారు.

పార్టీ ప్రథమ జాతీయ మహాసభ వచ్చే అక్టోబర్‌లో జరుగుతుంది. అప్పుడే కొత్త పార్టీ ఉదయానికి సంబంధించిన వివరాలను ప్రకటిస్తారు.

నేడుజరిగిన ప్రజాసోషలిస్టు సోషలిస్టుపార్టీల ప్రతినిధుల సంయుక్త సమావేశంలో ఈ పక్షాల సంవిలీన విధానంపై ఏకాభిప్రాయం కుదిరినది.

పి. ఎస్. పి. ప్రతినిధిగా శ్రీ ప్రేమ్ భాసిన్, సోషలిస్టు పార్టీ ప్రతినిధిగా శ్రీ రాజ్‌నారాయణ్ సంకలం చేసిన ప్రకటన బట్టి రెండు పార్టీల జాతీయ మహాసభలు విలీనీకరణ నిర్ణయాన్ని ధృవపరచిన 15 రోజులలో కొత్త పార్టీ జాతీయ అడ్‌హాక్ కమిటీ నియమించబడుతున్నది. అందులో 14 మంది పి. ఎస్. పి. నామినీలు, 11 మంది సోషలిస్టు పార్టీ నామినీలు వుండగలవని తెలుస్తున్నది. మధ్యే కాలంలో సమన్వయ సాధన సంస్థగా వ్యవహరించే జాతీయ అడ్‌హాక్ కమిటీ విధులను నిర్వహిస్తూ ఒక వంద సూత్ర ప్రతిపదనను వేటి సమావేశంలో రూపొందించారు.

తమ దృక్పథంలో ఏకీభవించే ఇతరపార్టీల సహకారాన్ని, మద్దతును సంపాదించి కొత్త పార్టీ ప్రాతిపదికను విస్తృతం చేసేందుకు కూడా జాతీయ అడ్‌హాక్ కమిటీ కృషి చేస్తుంది.

పి. ఎస్. పి. జాతీయ మహాసభ మే 16 వ తేదీ నుంచి రాయ్‌పూర్ (బీహార్) లోను, సోషలిస్టు పార్టీ జాతీయ మహాసభ ఈ మాసాంతంలోను జరుగగలవని తెలుస్తున్నది.

తమ తమ పార్టీలను రద్దుచేసి కొత్త యునైటెడ్ పార్టీ స్థాపించాలని జాతీయ మహాసభలు నిర్ణయించగలవు.

రెండు రోజులపాటు జరిగి నేడు సమాప్తమైన సంయుక్త సమావేశంలో క్రింది వారు పాల్గొన్నారు.

శ్రీయుతులు ఎస్. ఎమ్. జోషి, ఎస్. ఎస్. ద్వివేది, శిశిర్‌కుమార్, బి. ఎమ్. తూపాన్, ప్రేమ్ భాసిన్ (పి. ఎస్. పి.); రాజ్‌నారాయణ్, మధులిమాయి, రామ్‌సేవక్‌యాదవ్, జి. మురారి, గోవ్ బర్యోరా (సోషలిస్టు పార్టీ)

గత సాధారణ ఎన్నికలలో పై రెండు పక్షాలు ఫారమ్ నింపి ఓటములను చవిచూచినప్పటినుంచి పార్టీల సంవిలీనానికి కృషి జరుగుతూ వున్నది.

మెహతావర్గం వైఖరి

పి. ఎస్. పి. లో శ్రీ అశోక్ మెహతానాయకత్వంలోని వర్గం తమ నాయకునితోపాటు కాంగ్రెస్‌లో జూన్ రెండవవారం ప్రాంతాల చేరవచ్చునని ఆశించుకొంటున్నారు.

పి. ఎస్. పి. కి 1,77,000 కు మించి సోషలిస్టుపార్టీకి 1,25,000 కు మించి సభ్యత్వం కలదు. ఉత్తర్‌ప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో వాటికి మంచి బలం కలదు. కొత్తపక్షం ఏర్పడేలోగా శాసన సభలలో ఉభయపక్షాలమధ్య మరింత సాన్నిహిత్యం వుండగలదు.

లోక్‌సభలో పి. ఎస్. పి. సభ్యులు 13 మంది, సోషలిస్టు పార్టీ సభ్యులు ఆరుగురు కలరు. రాజ్యసభలో వారి బలం, ఏడు, మూడు

పి. ఎస్. పి. పార్లమెంటు ఉభయ సభలలో తమపార్టీ సభ్యులు ముగ్గురుంటూ తమనీడన వుండకపోవచ్చునని కొందరు అనుమానిస్తున్నారు. అయితే లోక్‌సభలోని ఫెజంట్స్ అండ్‌వర్కర్స్ పార్టీ సభ్యులిద్దరు, వారుకాక మరుగురు గురు స్వతంత్రులు కొత్తపార్టీలో చేరవచ్చునని ఈ వర్గాలు ఆశిస్తున్నవి.

పార్లమెంటు సభ్యుల జీ

ఆంధ్రపత్రిక సాంధ్యస్వతంత్రానుబంధం

ఆంధ్రపత్రిక - ఆదివారం మే 10, 1964

షేక్ అబ్దుల్లా ధోరణి

ఒక రచయిత

షేక్ అబ్దుల్లా ఢిల్లీకి తెచ్చిన సమస్య నల్వురి హాశాత్పరిష్కారాన్నిచ్చేది కాదు. సర్వ జనామోదయోగ్యమైన పరిష్కారము కాదు. కారణ మేమంటే షేక్ అబ్దుల్లాయే చెప్పినట్లుగా 'రోగ నిర్ణయము' ఇంకా జరుగుతున్నది 'రోగనైజం' విషయంలో ఏకాభిప్రాయము కుదిరేవరకు ఇదమిత్థమైన 'చికిత్స' ఏమిటో తెలియరాదు. షేక్ అబ్దుల్లా కాశ్మీర్ కనుక మాత్రమే ముందుకు లేవడము లేదు. భారత ఉపఖండము యొక్క సమస్యలపై మిక్కిలి శ్రమ పడుతున్నారు. గాంధీజీ వలె శాంతి స్థాపకునిగా తన్ను తానే వూహించుకుంటున్నారు. ప్రస్తుతపు భారత నాయకత్వములో లోట్టు, అసమర్థత ఉన్నట్లు ఆరోపణ యిందులో ధ్వనిస్తున్నందున, షేక్ అబ్దుల్లా ధోరణి పట్ల కలిగే అభిప్రాయము సహజంగా కలగావులగంగా ఉంటుంది. సానుభూతి కంటే ఎక్కువ ఆగ్రహమే కల్గుతుంది.

అబ్దుల్లా ప్రధానకోర్కె

ఈ 16 ఏండ్లూ కాశ్మీర్ ఉనికి అసాధారణ మైనదనీ, మామూలుగా ప్రశాంత జీవితానికి కాశ్మీర్ స్థిరపడవలసిన సమయ మొచ్చిందనీ అబ్దుల్లా ప్రారంభించారు. ఈ ప్రాథమిక కోర్కె పట్ల ప్రతి ఒక్కరికీ సానుభూతి ఉంది. ఈ కోర్కె ఎలా సాధించబడగలదో వ్యాకరించుటకు పూనుకున్నప్పుడే వ్యతిరేకతను, ఆగ్రహాన్ని ఎదుర్కొంటున్నారు భారత—పాకిస్తాన్ సంబంధాలు మెరుగైతే తప్ప కాశ్మీర్‌కు శాంతిలేదనియూ చెబుతారు. భారత—పాకిస్తాన్‌ల మధ్య ఘర్షణకు కాశ్మీర్ మూలమని ఆయన వాదిస్తారు. ఆ తర్వాత ఉపఖండంలోని అల్ప సంఖ్యాకుల రక్షణను ఉపఖండానికి సమష్టి రక్షణావసరాన్ని ఆయన ప్రస్తావించారు. వ్యక్తిగతంగా తీసుకుంటే ఈ అంశాలలో చాలావాటి పట్ల భారత నాయకులలో సానుభూతిని, మద్దతు ఉంది కాశ్మీర్ భవిష్యత్, భారత—పాకిస్తాన్‌ల సంబంధాలు మెరుగు చేయటం, ఉపఖండంలోని అల్పసంఖ్యాకుల రక్షణ ఒకదానితో ఒకటి ఎలా ముడిపడి ఉన్నాయో ? కాశ్మీర్ సమస్యకు తాను వెల్లడించిన అభిప్రాయాలను వెంతప్రక పరచగల షేక్‌అబ్దుల్లా హేవూన్నత్వ పరిష్కార మేమిటి? షేక్ అబ్దుల్లాయే తన మనస్సులో ఉండేదానిని బయటకు వెల్లడించుకున్నారు. ఇదమిత్థమైన ఒక మార్గాన్ని రూపొందించడంలో శ్రీ రాజగోపాలాచారి సలహా తీసుకునేందుకు ఆయన మద్రాసు వెళ్లారని భావించవచ్చు.

భారత—పాకిస్తాన్‌ల మధ్య ప్రధాన వివాదాంశము కాశ్మీర్ అని షేక్ అబ్దుల్లా అనడం పూర్తిగా నిజమని భారత నాయకులు అంగీకరించలేదు. భారత—పాకిస్తాన్‌ల మధ్య అవరిష్కృతంగా ఉన్న పెక్కు సమస్యలలో కాశ్మీర్ ఒకటి. పాకిస్తాన్‌తో తనకున్న వివాదాల నన్నిటిని శాంతియుతంగా పరిష్కరించుకునేందుకు భారత్ చేయవలసినదంతా చేసిందనీ, చేస్తున్నదనీ, ఇకముందు కూడ చేస్తుందనీ షేక్ అబ్దుల్లాకు శ్రీ నెహ్రూ చెప్పినట్లు విశ్వసించబడుతున్నది నిర్యుద్ధ ఒప్పందానికి భారత్ చేసిన ప్రతిపాదన ఇంకా ఉండనే ఉంది. ఈ ఒప్పందాన్ని అంగీకరించేందుకు పాకిస్తాన్ కాస్త కూడా యిష్టాన్ని కనబరచలేదు. అంతే కాకుండా పాకిస్తాన్ వ్యతిరేక భావంతో ఉంది.

భారత్ పట్ల ద్వేషంపైనే పాకిస్తాన్ స్థాపన జరిగినది. ఒక వివాదాన్ని పరిష్కరించనంత మాత్రాన, అది భారత్ పట్ల పాకిస్తాన్ కున్న ద్వేషాన్ని తొలగించదు. సమష్టి రక్షణను రూపొందించుకోవడంలో భారత్‌తో చేతులు కలిపేందుకు పాకిస్తాన్ ఆతురతతో ఉన్నదనుకోవడం అవాస్తవికంగా ఉంటుంది. భారత్ పట్ల పాకిస్తాన్‌కు ఎంతటి ద్వేష ముందంటే, చైనాతో మైత్రి చేసుకునేందుకు ఏమాత్రం వెనుదీయనంతగా ఉంది. కాశ్మీర్ భూభాగాన్ని కూడా చైనాకు పాకిస్తాన్ అప్పగించింది. కాశ్మీర్ భూభాగంలో సువిశాల ప్రాంతాన్ని చైనాకు ఇచ్చివేసినందుకు పాకిస్తాన్‌ను షేక్ అబ్దుల్లా ఇంతవరకు ఖండించకపోవడము ఇక్కడి నాయకులకు ఆశ్చర్యాన్ని కల్గించింది.

ఉపఖండంలోని అల్పసంఖ్యాకుల రక్షణను గురించి షేక్ అబ్దుల్లా ప్రస్తావించినప్పుడే భారత నాయకులకు 'చర్చ' మనిపిస్తుంది మనస్సు చివుక్కుమంటుంది కూడా. అల్పసంఖ్యాకుల రక్షణ విషయంలో షేక్ అబ్దుల్లా వరకున భారత్‌ను పాకిస్తాన్‌తో సమానము చేస్తున్నారు. పూర్తి వాక్ స్వాతంత్ర్యం కల స్వతంత్ర ప్రజాస్వామ్య దేశంగా ఉంటున్నందున శ్రీ జయప్రకాశ్ నారాయన్ లాంటి నాయకులు భారత్‌లో ముస్లింల పై హిందువులు జరిపిన దురంతాల గూర్చి మాట్లాడటము ఆశ్చర్యకరము కాదు భారత్‌లో జరిగిన మత సంఘటనలను షేక్ అబ్దుల్లా కూడా ఖండించారు. అల్ప సంఖ్యాకులైన ముస్లింలను వెళ్లగొట్టేందుకు ఒక క్రమ పద్ధతిలో ప్రయత్నించడం జరుగుతున్నదని కూడా మాట్లాడారు శ్రీ జయప్రకాశ్ నారాయన్ ఆరోపణలు వెలువడ్డప్పుడు పట్టించేవిగాను, అతిశయోక్తులతో కూడుకొన్నట్టివనీ దేశీయుల ప్రత్యేక ప్రసంగ సమస్త్రంలో చేశారు భారత ఎలుగులు దేశంలోని మత శక్తులను ఖండించటమే గాక, మత దురభిమానాన్ని అరికట్టేందుకు సరిపోలనా యంత్రాంగము ద్వారాను, యితర విధాలా తీవ్ర చర్యలు తీసుకుంటున్నారు కూడా. భారతను ఖండించేందుకు పాకిస్తాన్ శ్రీ జయప్రకాశ్‌నారాయన్ ప్రకటనను పూర్తిగా ఉపయోగించుకున్నది. కాని పాకిస్తాన్‌లోని పరిస్థితి ఏమి టన్నది పూర్తిగా ఎవ్వరికీ తెలియదు. వాస్తవానికి, సైనిక నియంతృత్వాన్ని ధిక్కరించి, అల్ప సంఖ్యాకులైన హిందువులపై జరిపిన దుష్కృత్యాలను బయటపెట్టే ధైర్యంకల నాయకులు తమలో ఉన్నారని పాకిస్తానీలు చెప్పవచ్చు. అలాంటప్పుడు ఉపఖండంలోని అల్పసంఖ్యాకులకు తిరుగులేని రక్షణ కల్పించడ మెలా ? కాశ్మీరు మతాతీతమైన రాష్ట్రము. ఈ మతాతీత లక్షణాన్ని పరిరక్షించాలని షేక్ అబ్దుల్లా కోరుతున్నారు. కానీ, ఇస్లామిక్ సైనిక నియంతృత్వాన్ని కల్గి ఉన్న పాకిస్తాన్‌తో కాశ్మీర్ సంసర్గమువల్ల ఈ 'మతాతీతలక్షణము' పరిరక్షింపబడుతుందా ?

1953 లో తాను అరెస్టయ్యేవరకూ, "మతాతీతమైన భారత్‌కు, మత తత్వపు పాకిస్తాన్‌కు మధ్య సమాధాన ముండదు" అని షేక్ అబ్దుల్లాయే పలుమార్లు ప్రకటించారు. పాకిస్తాన్ 'ద్విజాతి సిద్ధాంతాన్ని' నిరాకరిస్తూ 1950 లో షేక్‌అబ్దుల్లా యిలా అన్నారు :"భారత్ మత తత్వాన్ని పూర్తిగా విసర్జించలే దనటం నిస్సందేహంగా నిజము—భారత్‌లో మత తత్వాన్ని అణచివేసేందుకు సర్వ ప్రయత్నాలు జరుగుతుండగా, పాకిస్తాన్‌కు మత తత్వమే వునాది అయింది. గనుక పాకిస్తాన్‌తో ఎలాంటి సంబంధమైనా పెట్టుకొనే విషయమయి కాశ్మీర్ ఆలోచించడ మంటూ ఉండదు."

భారత్‌లోని ముస్లింలకు షద్దతుగా కాశ్మీర్ పాత్రను షేక్ అబ్దుల్లా వూహించుకొన్నారు. ఆ 'పాత్ర'ను ఆయన మాటల్లోనే బాగా అభివర్ణించవచ్చు. 1950 లో కలకత్తాలో బహిరంగసభలో ఉపన్యసిస్తూ అబ్దుల్లా ఇలా చెప్పారు :

కాశ్మీర్ ప్రజల జీవిత గౌరవాలను రక్షించేందుకు, భారత్‌లోని అన్ని ప్రాంతాలకు చెందిన యువకులు తమ రక్తాన్ని చిందించారు. ప్రకటనసీయమైన ఈ సంఘటనానంతరము కాశ్మీర్ ముస్లింలు పాకిస్తాన్‌కు పోదలిస్తే, ఇక్కడ నివసిస్తున్న 4 కోట్ల ముస్లింలపై ఆధారపడజాలమని భారత్‌లోని హిందువులు సహజంగా ఆలోచిస్తారు. ఇక్కడి ముస్లింలకు పాకిస్తాన్‌తో సంబంధము ఉందనీ, గనుక ముస్లింలు పాకిస్తాన్‌కు పోవాలనీ హిందువులు భావిస్తారు. కాశ్మీర్‌లోని 30 లక్షల ముస్లింల కోసం పాకిస్తాన్ ఎంతో ఆందోళనను కనబరుస్తున్నదని. కాని, భారత్‌లోని 400 లక్షల ముస్లింల పట్ల ఏమాత్రం ఆసక్తి చూపడంలేదు. గనుక భారత్‌లోని ముస్లింల శ్రేయస్సుకై కాశ్మీర్ భారత్ భాగంగా ఉండాలి." అల్ప సంఖ్యాకుల సమస్యకు సంబంధించిన ఈ అంశాన్ని కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా, భారతదా మండలి సమావేశానికి హాజరయ్యే నిమిత్తము బయలుదేరి వెళ్లడానికి ముందు షేక్ అబ్దుల్లాకు గట్టిగా వివరించారని తెలిసింది.

పాకిస్తాన్‌తో కాశ్మీర్ సంబంధాలు

షేక్ అబ్దుల్లా కోరుతున్న దేమంటే—భారత—పాకిస్తాన్‌ల మధ్య కాశ్మీర్ వివాదాస్పదంగా ఉండటము పోవాలని. అంటే, ఇప్పటివలె కాశ్మీర్ భారత్‌లో ఒక భాగంగా ఉన్నంత కాలమూ భారత—పాకిస్తాన్ విభేదాలు ఉంటాయని అర్థము. కాశ్మీర్ భారత్‌లో భాగంగానే ఉంటే ప్రతి ఒక్కరికీ ప్రయోజనకరంగా ఉంటుందని దేశీయాంగ మంత్రి శ్రీ నందా చెప్పగా, అది "పూర్తి పరిష్కారము కాద" ని షేక్ అబ్దుల్లా చెప్పారు. కాశ్మీర్ వివాదాన్ని తొలగించడానికి రెండు మార్గా లున్నాయనీ, కాశ్మీర్‌ను పాకిస్తాన్‌లో భాగంగా చేయటము ఒక మార్గమనీ, కాశ్మీర్‌ను స్వతంత్ర రాష్ట్రంగా చేయటము రెండవ మార్గమనీ షేక్ అబ్దుల్లా చెప్పారు. ఏమైనప్పటికీ, సైనిక నియంత పాలనలో ఉన్న ఇస్లామిక్ దేశమైన పాకిస్తాన్‌లో మతాతీత, ప్రజాస్వామ్య కాశ్మీర్‌కు చోటు ఉండదని షేక్ గ్రహించారు. పాకిస్తాన్‌తో కాశ్మీర్ చేరితే, కాశ్మీర్ నుండి హిందువులు, సిక్కులు, బౌద్ధులు భారత్‌కు వలస రావటం తప్పదు. అందుచే ఉపఖండ మంతటా తత్సంబంధ పరిణామాలు రావచ్చు. ఈ చర్యవల్ల కాశ్మీర్ ముస్లింల రక్షణకు బాగా జరుగక పోవచ్చు. అయితే షేక్ అబ్దుల్లా కాశ్మీర్ ముస్లింల గూర్చి మాత్రమే ఆలోచిస్తున్నారా ? లేక భారత ముస్లింల గూర్చి కూడా ఆలోచిస్తున్నారా ?

'స్వతంత్ర కాశ్మీర్' అన్న అభిప్రాయము కూడా చాలా యిబ్బందులతో కూడుకొన్నట్టిది. వాస్తవానికి, భారత, పాకిస్తాన్‌లతో కుదుర్చుకున్న 'యథాస్థితి ఒప్పందం'తో కొద్ది మాసాలు పాకిస్తాన్ స్వతంత్ర రాష్ట్రముగా ఉండినది. యథాస్థితి కొనసాగింపు ఒప్పందాన్ని ఉల్లంఘించినదీ, 1947 లో కాశ్మీర్ లోయపై దాడి జరిపేందుకు సరిహద్దు గిరిజనులను అనుమతించినదీ పాకిస్తానే నని షేక్ అబ్దుల్లా గ్రహించారు. కాశ్మీర్ స్వాతంత్ర్యానికి భారత్ ఎందుకు హామీ యివ్వాలి ? పాకిస్తాన్ తన పౌరులను కాశ్మీర్‌లోకి వలస పంపేందుకు చూచినప్పుడల్లా, తన సైన్యంతో రంగంలోకి దిగేందుకు ఎందుకు భారత్ సిద్ధంగా ఉండాలి ? దారుణమైన ఒక అనుభవము భారత్‌కు దశాబ్దాలపాటు, శతాబ్దాలపాటు గుణపాఠంగా ఉంటుంది. కాశ్మీర్ లోయను భారత్ వదలుకోవడమే సమస్య అయితే,

(6 వ పేజీ చూడుడు)

ఎవరెస్టు శిఖర దృశ్యం: కుంభసదిమీద ఏర్పడిన మంచుగడ్డల సానువులను దీనిలో చూడవచ్చు.

[7-వ పేజీలో దేశంలో పర్వతారోహణ ప్రగతిపై ప్రత్యేక వ్యాసం.]

కలకత్తాలో అద్భుతమైన కృత్రిమ నభోమండలం

శ్రీ ఛార్లెస్ న్యాటన్

భారతీయులు అనాదినుండి ఖగోళశాస్త్రములో నిపుణులు. భారత్ నేడు సముచిత పరికరాలతో ప్రయోగశాలలను, అనుబంధ సంస్థలను ఏర్పాటు చేసి శాస్త్ర రంగంలో ముందడుగు వేయటానికి పూనుకోవటం తగిన పని.

ప్రాచీన భారత ఖగోళ శాస్త్రజ్ఞులు చాంద్ర మానం నిడివి 29.530588రోజులని లెక్క కట్టారని, అది ప్రస్తుత శాస్త్రజ్ఞులు లెక్క చేసిన సంఖ్యతో సరిపోతున్నదని అందరికీ తెలియదు. సెకండులో ఒకవంతు మాత్రమే వారి లెక్కలో తేడా వచ్చింది. వారు కనిపెట్టిన ఇతర విషయాలు కూడా ప్రస్తుత ప్రమాణాలకు తగ్గటం లేదు.

భారత్‌కు నైనిటాల్, కొడైకెనాల్, హైదరాబాదు, సివాలిక్ హిమాలయ లోయ వద్ద ముఖ్యమైన ప్రయోగ శాలలు ఉన్నాయి. అవి ఖగోళశాస్త్రానికి సంబంధించిన పరిశోధనలు చేస్తున్నాయి.

కలకత్తాలో బిర్లా కృత్రిమ నభోమండలం (ప్లానిటోరియం) నిర్మింపబడటంతో ఖగోళ శాస్త్రం ఒక్క నిపుణులకు మాత్రమే కాకుండా అందరికీ అందుబాటులోనికి వచ్చింది. ఇది ప్రపంచంలోని కృత్రిమ నభోమండలాలన్నిటికన్నా పెద్దది. భారత దేశంలో ఇటువంటి ది ఇదొక్కటే. ప్రజలు దీని సహాయంతో భారత దేశానికి సంబంధించిన భూగోళ విషయాలను ఎంత సులభముగా నేర్చుకోగలరో అంత సులభంగా ఖగోళ చరిత్రను పరిచయం చేసువకుంటున్నారు.

బిర్లా విద్యా సంస్థ దీనిని దేశానికి కానుకగా ఇచ్చింది పశ్చిమబెంగాల్ ప్రభుత్వం దీని నిర్మాణానికి స్థలాన్ని ఇచ్చింది. దీని నిర్మాణం పూర్తి అయి 1962 సెప్టెంబరు నెలలో ప్రజలకు తెరవబడింది.

ఇందులో బ్రహ్మాండమైన ప్రొజెక్టరు ఒకటి ఉన్నది. ఇది ఆకాశంలో కంటికి కనబడే భాగాన్నంతటినీ చూపిస్తుంది. నక్షత్రాల తాలూకు 'ఫిల్ము' లను ప్రదర్శించే సినిమా వోలు ఇది.

సూక్ష్మంగా చెప్పవలసిందంటే ఇందులో అనేక చిన్న ప్రొజెక్టర్లు ఉన్నాయి.ఒక్కొక్కటి ఆకాశాన్ని వివిధ కోణాలలో చూపిస్తుంది.

దీనిని ఒక ఎయిర్ కండిషన్డ్ ఆడిటోరియం మధ్యలో ఏర్పాటు చేశారు. హాలు ప్రక్కగా ఒక లెక్చరర్ కూర్చుని ప్రొజెక్టరును విద్యుచ్ఛక్తి సహాయంతో నడుపుతూరు ప్రేక్షకులు సర్కస్‌లో మాదిరిగా దాని చుట్టూ కూర్చుంటారు. సైభాగం 'తెర'గా మారుతుంది. ప్రేక్షకులకు రాత్రి పూట ఆకాశాన్ని చూస్తున్నట్లుగా అనిపిస్తుంది.

ఉక్కు చట్రం, చిన్న ప్రొజెక్టర్లతోకూడిన ఈ పరికరం బరువు 2 టన్నులకు సైగాఉంది. ఇందులో 29,000 విడి భాగాలు ఉన్నాయి. జర్మనీనుండి ఈ ఖగోళ ప్రొజెక్టరును దిగుమతిచేసుకున్నారు.దీనిఖరీదు రు.7,00,000.

కంట్రోలు డెస్క్‌వద్ద ఒకమీట నొక్కితే మనకు కృత్రిమ ఉప గ్రహాలు కనబడతాయి మరొక దానిని నొక్కితే తోక చుక్కలు కనబడతాయి. అందులో గత శతాబ్దం మధ్య ప్రాంతంలో ఆకాశంలో కనబడిన ప్రఖ్యాత డోనతి తోకచుక్క సైతం కనబడుతుంది. ఇంకొక దానిని నొక్కితే గ్రహణాలు కనబడతాయి. ఈ విధముగానే గ్రహాలు, నక్షత్రాలు ఉండే స్థానాలను పెద్దవిగా చేసి చూసుకోవచ్చును.

కృత్రిమ నభోమండలంలో సుమారు200 స్లైడులున్నాయి. వీటి సహాయంతో పాలపుంత, ఉల్కలు మున్నగు వింతలను చూడవచ్చును.

కొండకూలకుండా

జర్మనీలో హాస్సీ రాష్ట్రంలో ఉన్న హోహెమెయిసర్ కొండపై 720 మీటర్ల ఎత్తున ఉన్న పీటభూమి దించుకుపోతోంది. ఇది చాలా అందంగా ఉండడం వల్ల, దానిని చూడడానికి చాలామంది పర్యాటకులు వస్తారు. అందుచేత హెస్సీ రాష్ట్ర ప్రభుత్వం, అది కూలిపోకుండా చూడడం కోసం ఉక్కుతీగలతో ఒక చట్రం 1200 చదురపు మీటర్ల వైశాల్యంతో తయారు చేస్తున్నారు. దీనికి ఖర్చు, 2,50,000 మార్కు లవుతుందని అంచనా అది ఎంత వరకూ లాభిస్తుందన్నసంగతి, ఇంకా చెప్పలేకుండా ఉన్నారు. —"ఇన్‌బ్యూ"]

వేలుతంబి వీరగాథ

ప్రప్రథమంగా పాశాత్యులు కేరళ గడ్డపైన అడుగిడి, క్రమేపి తమ ప్రాభవాన్ని భారతదేశం నలుగడలా పెంచుకున్నారు. పచ్చని అకులతో విలసిల్లే ఎర్రయినన కొబ్బరితోటల సంపద వార్ని ఆహ్వానించింది. కేరళ దేశస్థులు వార్ని వ్యాపారస్థులుగా స్వీకరించారు. కాని కాలం మార్పులో వారే అధినేతలుగా మారారు.

అయినప్పటికీ కొలది దశాబ్దాల చరిత్ర తిరక్క ముందే ఆంగ్లేయుల కర్కశహస్తాల కా న్యాన్ని గ్రహించింది కేరళీయులే. విదేశీయుల ఇనుప సంకెళ్లను చెదరగొట్టటానికి ప్రయత్నించిన భారత వీరుల్లో వేలుతంబి మొదటివాడు. ఆతర భావికాలంలో దేశానికి పరదేశీయుల వల్ల కల్గే దౌర్భాగ్యాన్ని అర్థం చేసుకొని, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడినాడు. ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం జరుగుటకు 50 సంవత్సరాలకు పూర్వమే దేశీయ శక్తుల్ని ఐక్యపరచి విదేశీయులపై తిరగబడిన స్వాతంత్ర్య పిపాసి. 1801 నుండి 1809 వరకు తిరువాన్కూరు రాజ్యానికి ప్రధానమంత్రిగా పని చేశాడు.

మన దేశచరిత్ర పుటల్లో ఇటువంటి మహావీరులందరూ మరుగు పడిపోయారు. వేలుతంబి 6-5-1765న కేరళ దేశంలోని థక్కలిమ్‌లో ఉన్నత వంశమందు జన్మించాడు. మేనెల 6తో ఈ మహావీరుడు జననమొంది ఒక సంవత్సరం తక్కువగా రెండు శతాబ్దాలు నిండాయి.

చిన్నతనమునందే దేశీయ భాషలగు మలయాళి, సంస్కృతం, హిందూస్థానీ భాషలందే కాకుండా, పరభాషలగు పారశీ, అరబ్బీలందు మంచి ప్రావీణ్యాన్ని పాండిత్యాన్ని సంపాదించాడు. తన 12వ యేటనే సైనిక పాఠశాలల్లో ప్రవేశించి, యుద్ధ శాస్త్ర నిపుణుడైనాడు. గుర్రపుస్వారీలో ప్రత్యేకతను పొందాడు.

అంతఃపుర నగలపేటిక చోరుంచే తస్కరింపబడగా వేలుతంబి చాకచక్యంతో, చోరుల్ని బంధించి, రాజమన్ననలు బడిశాడు. రాజబహుమానంగా 19వ యేటనే ప్రాంతీయాధికార పదవి లభించింది. అంత చిన్న వయస్సునందే పాలనా, న్యాయ నిర్వహణాధికారాల్ని కల్గి, నిష్పక్షపాతంగా వినియోగించి వ్యక్తిత్వాన్ని వెలుగొందజేసుకొన్నాడు.

అప్పటి రోజుల్లో తిరువాన్కూరును పాలిస్తున్న రామవర్మ, 1798లో కాలధర్మం పొందాడు. ఆతని కుమారుడు బలరామవర్మ రాజ్యాని కొచ్చాడు. పాలనా బాధ్యత స్వార్థపరులు, సుఖ లోలురలగు మంత్రుల చేతుల్లో పడింది. ప్రజకు న్యాయభిక్ష కరువైంది. పన్నుల భారం పెరిగింది. రాజ్యంలో ప్రజలందరూ వేలుతంబి నాయకత్వాన రాజుపై తిరుగబడ్డారు. విసిమించిన పరిస్థితుల్ని గ్రహించిన మహారాజు అనమర్థులగు మంత్రులను తీసివేసి, వేలుతంబికి 1801 లో ప్రధానమంత్రిత్వాన్నప్పగించాడు.

వేలుతంబి అధికారానికి వచ్చినదేతడవుగా ప్రజోపయోగములగు సంస్కరణలను చెక్కించాడు. దేశంలోని ఆర్థిక వ్యవస్థ చక్కబడింది. ధైర్యంతో, దక్షతతో వేలుతంబి చేసిన పరిపాలనా కృత్యాలు ఒక కేరళ దేశానికే కాకుండా, ప్రతి నాగరికతా దేశానికి మార్గదర్శకాలు.

పెరిగి పోతున్న వేలుతంబి ప్రాభవానికి కొంతమంది రాజబంధువులు ఈర్ష్యపొందారు. దేశంలో కలుపోల్పి రెచ్చగొట్టారు వేలుతంబి బలంచే విప్లవం తుదముట్టించబడింది. దేశంలో పరిస్థితి ఇలా వుండగా 1805లో తిరువాన్కూరు — ఆంగ్లేయులకు వున సంధి జరిగిన ఫలితంగా, మహారాజు ఎక్కువగా కప్పాన్ని ఆంగ్లేయులకు కట్టాల్సి వచ్చింది.

దేశాన్నే మరచి, స్వయంగా వెలుతంబియే ప్రాతినిధ్యం వహించి, మద్రాసు చేరి ఆంగ్ల రాష్ట్రాధికారిని కప్పం తగ్గించాల్సిందిగా విన్నవించుకొన్నాడు. మేలుకు బదులు కీడు జరిగింది. వేలుతంబి సంభాషణ ఆసక్తి హేతుకోబడింది ఆంగ్లేయులు అవసరమైతే కేరళలో అత్యాచారాల్ని ప్రారంభించ నిర యించుకొన్నారు

మితిమీరిన పరిస్థితులలో ఆంగ్లేయులతో యుద్ధం అనివార్యమని తెలుసుకొన్న వేలుతంబి రాజకీయతంత్రాల్ని గూర్చి ఆలోచించాడు. ఆంగ్లేయులపై విజయ శంఖం పూరించి, కేరళదేశాన్ని విముక్తి చేయాలనుకున్నాడు అవే దినాల్లో ఉత్తర హిందూస్థానంలో మహారాష్ట్రులకు, ఆంగ్లేయులకు యుద్ధం వాసగనున్నది. ఫలితంగా ఆంగ్ల సైనికశక్తి సన్నగిల్లక మానదని నిశ్చయించుకున్నాడు దీనికి తోడు పాలియత్ అచ్చన్ (కొచ్చిన్ ప్రధాన మంత్రి) వేలుతంబికి సాయం చేస్తానని వాగ్దానం చేశాడు. సైగా వేలుతంబి నిర్విరామ కృషితో ప్రాంతీయ నాయకుల్ని కూడగటు కొని పరదేశీయ ప్రభావానికి అడ్డుకట్టవేయ సంకల్పించాడు.

27—12—1808 న అశుభమైన దేశీయ సైన్యాన్ని తీసుకొని వేలుతంబి "ఆలప్పీ" మండీ కి, లన్ కు ప్రయాణమయ్యాడు. స్వదేశ సైన్యం కిల్లన్‌కు చేరకముందే ఆంగ్ల సైన్యం అచటుకుచేరి, ప్రజలను నానా హింసలపాలు జేశారు. ప్రతిఫలగా ప్రతి పౌరుని మనస్సు భగ్గుమంది కక్షతో కదనరంగాని కురికారు ప్రజలు కత్తులు కటార్లు చేతబట్టారు. పరదేశీ ధ్వజాన్ని తగలబెట్ట ఉత్సుకులయ్యారు. కాని క్రమశిక్షణలేని దేశీయ యోధులు నిర్దయగా ఆంగ్లేయులచే నరక బడ్డారు. ఆ వార్తలు విన్న వేలుతంబి విషాదంతో కంపించి పోయాడు కాని ధృడనిశ్చయాన్ని మార్చుకోలేదు. దేశ స్వాతంత్ర్యమో, వీరస్వర్గమో తేల్చుకోవాలనుకున్నాడు.

16—1—1809లో వేలుతంబి ఆంగ్లేయుల కుతంత్రాల్ని తన ప్రజలకు విశద పరిచాడు. మాతృదేశ సంరక్షణార్థం, సనాతన భారత ధర్మం కోసం ప్రతి పౌరుణ్ణి యుద్ధ కంకణం కట్టుకోవాల్సిందిగా ప్రకటించాడు ఆతని మాటలకు ప్రజావెల్లువ ఉప్పొంది. కదనరంగాని కురికింది. ఆంగ్లేయులపై తిరుగుబాటు జరిగింది. ఎవ్వరినోట విన్నా దేశభక్తి ప్రపూరితాలైన గానా లే వినవచ్చాయి. స్వాతంత్ర్యోత్సాహం ఎల్లెడల నెల్ల విరిసింది.

19—1—1809లో వేలుతంబి సైన్యాలు, ఆంగ్ల సైన్యాలు ఢీకొన్నాయి. భయంకర యుద్ధం జరిగింది వేలకొలది సైనికులు ఇరుసైపుల హతులైనారు ఆంగ్లేయులకే మిక్కుటంగా నష్టం జరిగింది. మద్రాసు నుంచి మరికొంత ఆంగ్ల సైన్యం బయలుదేరింది. మూడవ సైన్య వాహిని వస్తున్నదన్న వార్తవిని వేలుతంబి పాలియత్ అచ్చన్‌ను మధ్యలో వార్తి ఆపి, ఆంగ్ల సైన్య జక్కాన్ని వమ్ముచేయమని కోరాడు కాని అచ్చన్ తన వాగ్దానానికి తిలోదకాలొసంగి దేశ మాత యెదలో బాకును గుచ్చాడు చరిత్ర మరొక్కసారి నిర్దయగా పునరావృత్తమైనది. పృథ్విరాజునకు జయచంద్రుని వలన జరిగిన అన్యాయమే విక్రతంగా తలెత్తింది ఇలా వంచింప బడ్డ దేశ భక్తులు కోకొల్లలు బిర్సా, వీరపాండ్యన్, కేరళవర్మ ఆదిగా వున్నారు మన చరిత్రలో. వేలుతంబికి అదే దుస్థితి వట్టింది.

అచ్చన్ వేలుతంబికి అనుసరించిన ప్రకారం సాయం చేయకపోగా, ఆంగ్లేయులకు ఎదురొత్తుగా నిలవంగాడు.దేశీయసైన్యం21-2-1809లో వోడిపోయింది. వేలుతంబి తన సైన్యాలకు సురక్షిత స్థానానికు చేరవలసిందిగా ఆజ్ఞ ఒసగాడు. ప్రధానమంత్రిత్వానికి రాజీనామా చేసినట్లు, మహారాజుకు కబురు పంపాడు. ముఖ్యానుచరుల్ని తీసుకొని తిరువాన్కూరు విడిచి వచ్చి, దేశ స్వాతంత్ర్య సర్వస్వోత్సాహం కోసం పథకం నేసుకొని బయలుదేరాడు

వేలుతంబి రాజీనామా ఇచ్చిన తరువాత తిరువాన్కూరు మహారాజు ఆంగ్లేయులతో సంధి ప్రసంగాలు జరిపాడు. ఆంగ్లేయుల ఆదేశానుసారంగా వేలుతంబిని బంధించిన వారికి 50వేల రూకలు బహుమతి అని ప్రకటించబడింది.

ఆత్మత్యాగం

వాడవాడలా వేలుతంబి పర్యటిస్తూ, ప్రజల మన్నన్ని పొందుతూ ముందుకు పోతున్నాడు. చివరకు నన్నాడి గ్రామంలోని ఒక భవనంలో అనుచరులతో బసా విడిది చేశాడు. ఆంగ్ల సైన్యం ఆతని ఉనికిని పసికట్టి భవనాన్ని చుట్టు ముట్టారు. తలుపులు బద్దలు కొట్టారు. తీరా చూస్తే వేలుతంబి శవం రక్తపు మడుగులో పడిపోయి వుంది. శత్రువుల చేతుల్లో మరణించకుండే ఆత్మత్యాగమే మిన్నయని, తన పొరుగునే ఖడ్గాన్ని ఛళ్ళి, పొడవి వధించుకున్నాడు. తుమ్మెద పట్టుదాలన్ తన అగ్రజుని చేతుల్లో నలిపేశారు, వేలుతంబి అభిమానాన్ని నిలబెట్టారు.

వేలుతంబి కుటుంబం తిరువాన్కూరు నగర సీమల్లో నుండుటయే గల్గింగా ప్రదర్శనబడిబడిపోకుండేందుకు ఇతను బోటులో ఉల్లాసంగిస్తూ కాలాన్ని చేశారు. ఆ రోజు ఖడ్గపోటు అతని ఎదలో గ్రుచ్చబడింది. నేటికీ ఆ అవశేషాలు తాగారా మ్యూజియం నందు ప్రజలు చూడవచ్చును.

—మహేష్.


Ripley's— నమ్మ నమ్మక పో ....'రిప్లీ' !
EDMUND JORDAN (1594-1662) of London, England, WAS A MASTER OF THE BENCH OF THE LONDON BAR ASSOCIATION EMPOWERED TO PASS ON THE FITNESS OF ALL NEW ATTORNEYS WHEN HE WAS ONLY 17 YEARS OF AGE
ENGINEERING BATS (Uroderma bilobatum) of Africa BUILD NESTS THAT ARE SAFE, WATERPROOF AND COOL BY CHEWING THE MIDRIBS OF PALM LEAVES - WHICH THEN DROOP INTO THE FORM OF A CYLINDRICAL ENCLOSURE
THE MUSICAL BATON USED BY LEADERS OF THE CHOIR OF THE SACRED CHAPEL OF THE KING OF FRANCE, Paris, France, FOR SEVERAL HUNDRED YEARS, WAS ORIGINALLY THE IMPERIAL SCEPTER OF THE ANCIENT ROMAN EMPIRE
© King Features Syndicate, Inc., 1964, World rights reserved.
EBONY IS NOT ALWAYS BLACK
IN JAMAICA IT IS GREEN
IN THE MASCAREHE ISLES IT IS WHITE
ON MAURITIUS IT IS RED
IN THE ANTILLES IT IS YELLOW
AND IN SOUTH AMERICA IT IS BLUE!
A RAILROAD on Viti Levu, in the Fiji Islands, MUST CARRY EVERY RESIDENT OF THE ISLAND ON A 120-MILE ROUND TRIP BETWEEN Sigatoka AND Tawua TWICE EACH WEEK - WITHOUT CHARGE
DIEGO QUIROGA, a Spanish aristocrat, WHO HAD BECOME SEPARATED FROM HIS WIFE WHILE FLEEING MADRID DURING THE FRENCH INVASION OF 1811, HEARD A NEWBORN INFANT WHIMPERING IN A SNOW-COVERED FIELD
HE WRAPPED THE BABY GIRL IN A BLANKET AND CARRIED HER ON HIS HORSE TO THE VILLAGE OF VENTA DE PINAR - WHERE HE LEARNED THE INFANT WAS HIS OWN DAUGHTER, BORN TO MRS. QUIROGA ONLY A FEW HOURS EARLIER AND ABANDONED BY A NURSEMAID IN THE CONFUSION OF FLIGHT!

జ్యోతిష్యము

జ్యోతిష చక్రర్షి, లిఖితాలేది, ప్రొఫెసర్ అంజి అంజన్ సలహా 1964 పం.7 ప్రశ్న రు.3; సం॥10 జాతకం రు 100లు 500లు వెం. 83, సుబేదారు పేట, నెల్లూరు.

పరిశ్రమలు

తెలుగులో కొత్త కాటేజీ ఇండస్ట్రీస్ పుస్తకం ఇంట్లో పరిశ్రమ తరువాత లాభసాటి పరిశ్రమల వివరింపబడ్డవి. 854 పేజీలు. రు. 13/- ఇంగ్లీషులో రు. 12-50 పోస్టేజి రు. 1-61
COTTAGE INDUSTRY (AN-28)
P.b. 1262 Jumna Road Delhi.

ఉబ్బసము
దగ్గుకు మాత్రం
వల్ల మాలమట్టు చేతమందు8-6-64తేదీన తినవలెను. తేనెమందు, చిన్న మాత్రలు, పెద్ద మాత్రలు,ముఖ్య అలెహ్యాం. వెరశి 5 మందులు వెల రు. 20-25 నష్టే. 1-75 బుకింగ్ పోస్టే జి రు.22-00 మనిఆర్డరు పంపవలెను
యం. భాజాజేగ్, R. I. M. P.
M. V. Street. కడప (A. P.)

రవి గ్లిజరిన్ సోప్

మీ ముఖవర్ణమును, అందమును పెంపొందించుటకు, మీ శరీరమును ముఖ్యముగా చేతివేళ్లలో మృదుత్వముగా నుంచుటకును రవి గ్లిజరిన్ సోపును వాడండి. పసిపాపలకైనను వాడదగినది ఒక సబ్బు బిళ్ల కొనువారికి ఒక క్యాలండరు ఉచితం. బిల్లా ఏజెంట్లు కావలెను.
ది న్యూ స్టార్ & కో.,
మద్రాసు - 21.
Swastik

వైద్యము

నతి యిందా? డా॥ సూరత్‌కర్ "అంటిప్లామర్ సెట్" వాడి చక్కగా మాట్లాడండి. అనేకులు లాభపడ్డారు. Ramakant Bros. 480 Shanwarpeth, Poona-2. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

శూలహారిణి



పరిణామ శూలలకు(లేక) కడుపునొప్పులకు ప్రభావం తిగాంచిన ఔషధము.
వ్యాధి లక్షణములు: గర్భనోశములోను, పైన్నెముక యందును భరించరాని నొప్పి, గుండెభాగములో నొప్పితోకూడుకొన్న మంట—పేగులు అరగుట—కడుపు ఉబ్బసము — పులితేపులు — వెక్కిళ్ళు—వాంతులు—మలబద్ధకము—అన్నము జీర్ణముకాకపోవుట— యీ లక్షణములుండును. పైవ్యాధి ఎన్ని సంవత్సరాలనుంచి యున్నను, ఎంత పాడఉన్న సేవించియున్ననూ, ఏ వయస్సులోయున్ననూ బాగు అగును. ఆపరేషన్ అవసరములేదు. రు. 23/- ముందుగా ఎం.ఒ. చేయవలయును. 15 రోజులు ఔషధం సేవించు లేకుండా పంపెదము. ముందుగా ఎం.ఒ. చేయుటయెడల రు. 2/-జాస్తి అగును. అడ్రస్సు వివరముగా యుండవలయును.
అనుభవ వైద్యశాల,
నెల్లూరు - 2.
ఫోన్ : 71
SWASTIK

అంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు
కావలెను
వాల్తేరు, యూనివర్శిటీ కాలేజీల రీడర్ అర్బన్ డిపార్టుమెంటులో 27,210-15-300 బేసిక్ గ్రేడులో క్లర్క్-అఫ్ అర్బన్ ఉద్యోగులకు నిర్ణీత ఫారములో దరఖాస్తులు 22-5-64 లేదా గాని లేక అంతకు ముందుగా గాని చేరునట్లు కోరబడుచున్నది.
అర్హతలు 1. ఈ యూనివర్శిటికి చెందిన మెట్రిక్యులేషన్ పరీక్ష లో ఉత్తీర్ణులై యుండవలెను. లేక దానికి సమాన అర్హత కలిగి యుండవలెను.
2 గుర్తింపబడిన ఇన్స్టిట్యూషన్ ద్వారా షార్ట్-అఫ్-టర్మ్ మరియు కామర్షియల్ డిప్లమో పరీక్షయు యుండవలెను. లేదా ఈ ఫీల్డు నందు కనీసము 5 సంవత్సరముల ప్రత్యక్షానుభవము వుండవలయును.
దరఖాస్తులు, యితర వివరములకు రిజిస్ట్రారు అంధ్రా యూనివర్శిటీ వాల్తేరు వారికి వ్రాయవలెను.
ఎమ్. వి. రాజగోపాల్, ఐ.పి.ఎస్.
రిజిస్ట్రార్.

వేలం నోటీసు

ది గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్ తెనాలియొక్క 1959 సం॥ పు మోడల్ మంచికండిషన్‌లో గల స్టాండర్డు వాన్‌గారు మోటారుకారు ది 17-5-64 ఆదివారం సా॥ 5 గంటలకు తెనాలిలో బ్యాంకు ఆవరణయందు బహిరంగ వేలము చేయబడును. పాటదారులు రు. 1000 దరావతు చెల్లించి పాటలో పాల్గొనవలెను. మామూలుగా హెచ్చుపాటదారు పేర పాట కట్టివేయబడును. హెచ్చుపాటదారు పాట లేదినుండి 10 రోజులలోనే పాట మొత్తమును చెల్లించనియెడల డిపాజిటు వారము యిచ్చబడదు. సరియైన ధర రానిచో పాట నిలిపివేయబడును. శ్రీ కటారి.
ది గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్, తెనాలి.

వారఫలాలు

1964 మే 10వ తేదీ మొదలు 16వ తేదీ వరకు

గ్రహస్థితి

కుజ, బుధ, గురులూ 14 ఉదయం 8 గం—46 ని.ల వరకు రవి, (మేషం తరువాత రవి (వృషభం రాహువు, శుక్రులు (మిధునం) శని (కుంభం, చంద్రుడూ (మేష— వృషభ, మిధున, కర్క రాసులో).

గ్రహరాశ్యంతరి యోగములు

10 చంద్ర, బుధ, చంద్ర మంగళ, చంద్ర గురు— బుధ మంగళ (యుతి) 13 శుక్ర వరమ తేజస్సీ దర్శనం. (సాయంత్రం పశ్చిమ దిశన) 14 చంద్ర శుక్ర (యుతి) కుజ (సూర్యోదయం).

శ్రీ క్రోధి వైశాఖ ప్రథమ చంద్రదర్శనం

మే 13వ. తేదీ బుధవారం సాయంత్రం అల్పల్ప ఉత్తర శృంగోన్నతి గల చంద్ర దర్శనం సామ్రాజ్యాన్ని సూచిస్తుంది.

వాతావరణము -

వర్షయోగములు

మాసాది— మాసాంతం వరకును చంద్ర నాడీ యోగము ఎక్కువగా నుండుటచే మధ్య భారతమునను— ఆంధ్ర దేశమున నాయావ్య ప్రాంతమునను ఉష్ణ ప్రాబల్యము తగ్గి తొలకరి పడును. సింధు, గంగా, బ్రహ్మపుత్రలలో ప్రవాహ వేగము హెచ్చును.

అగ్నివిచారము

బుధవారం చంద్రదర్శనం సమశృంగోన్నతి ధరలలో స్వల్ప మార్పులను సూచిస్తుంది. బియ్యము, గోధుమలూ నూల్చలులూ శంభలులూ, వస్త్రములూ, కొంత తగ్గు ముఖము కలిగియుండును.

లోకవిషయములు

ఆగ్నేయాసియా లోని పరిస్థితులు నివారమును కలిగించును. పాకిస్తాన్‌లోని అంతరంగిక పరిస్థితులు కొంత విషమించును. ప్రజలు అసంతృప్తి కలిగి యుండుదురు. భారత శత్రుశ్యా ప్రాంతమున రక్షణ శక్తి ప్రబలము చేయబడును. కృష్ణపక్షంలో దేశ పరిపాలక వర్గంలో కొన్ని మార్పులు జరుగును. వాహనోత్పత్తి (రైళ్ళ, విమానాది)పై ఎక్కువ ప్రయత్నములు చేయబడును.

వ్యాపార భవిష్యం

ప్రత్తీ, నూలూ, పస్త్రాలూ

11 అశ్విని, 12, 13తేల్లో సామాన్య తేజీ 14 నుండి వారాంతంవరకు ఇరుపైపులూ.

వెండి-బంగారములు

వెండి వారాంతంలో కొంత తగ్గును.

విత్తనములూ-నూనెలూ

వారం ప్రథమంలో ఉన్న ధరలు వారాంతంలో ఉండవు. 13, 14తేల్లో సరకు విడుదలకు మంచి అవకాశం.

వాటాలు

11 తగ్గి మరల హెచ్చును. 12 అశ్విని. 13, 14 హెచ్చినచో అమ్ముట వలన వారాంతంలో లాభం.

సుముహూర్తములు

13 తేదీ బుధవారం రాత్రి (14 ఉదయం) 2 గం. 40 ని. లకు మృగశిర్షా యుక్త మీనలగ్నమున వివాహములకు (మార్తాండ రహితం, శుభం.

మీ లగ్న (రాశి) ఫలం

మేషం (అశ్విని, భరణి, కృత్తిక, 1 వ పాదం)

ఈ వారంలో శని, శుక్రులు అనుకూలురు. వాతావరణ పరిస్థితులు ఆరోగ్యాన్ని సరిగా ఉంచవు. పలుమారు అలసట, శిరోబాధ, కంటి, పంటి నొప్పులూ మొదలైన అనారోగ్య బాధలు కలుగుతవి. కుటుంబంలో 13 తర్వాత శుభ కార్య ప్రయత్నములు కలసి వచ్చును. శుభ పుణ్య కార్యములందు ఆసక్తి ఎక్కువగా ఉంటుంది. ఉద్యోగ వృత్తుల్లో చిక్కులు తగ్గుతవి. ఆదికారుల ఆదరణ లభిస్తుంది. అన్ని ప్రయత్నాలకూ 14, 15, 16 తేదీలు ఎక్కువ అనుకూలమైనవి.

వృషభం (కృత్తిక, 2, 3, 4, పాదాలు రోహిణి, మృగశిర 1, 2, పాదాలు)

ఈ వారంలో శుక్రుడు మాత్రం అనుకూలుడు. కుటుంబంలోని ఆర్థిక పరిస్థితుల్లో చెప్పుకోదగిన మార్పులేమీ అగపడవు. ఉద్యోగంలో ప్రయత్నాలు మాత్రం ఆలస్యంగా నెరవేరుతవి. భూ గృహసంబంధమైన వ్యవహారాలలో చిక్కులు ఎక్కువగానే ఉంటవి. వ్యాపార పరిస్థితులు ఆశాభంగాన్ని కలిగించవచ్చు. పెట్టుబడుల మానడం మంచిదనిపిస్తుంది. విద్యార్థులు చదువులకు స్వస్తి చెప్పుతారు. 12, 13తేల్లోని ప్రయత్నాలు ఎక్కువ ప్రోత్సాహకరంగా ఉంటవి

మిధునం (మృగశిర, 3 4, పాదాలు ఆర్ద్ర, పునర్వసు, 1,2,3, పాదాలు)

ఈ వారంలో కుజ, బుధ, గురు, శుక్రులూ 13 వరకు రవీ అనుకూలురు ఏది మాట్లాడిన ఇతరులకు విడ్డూరంగా అగుపడుతుంది. ఇతరులకేది అశుభమో అదే ఈరాశి వారికి శుభంగా పరిణమిస్తుంది. విచిత్ర మార్పులు ఈ రాశి వారిలో చాలా మందికి అనుభవానికివస్తవి. విద్యా విజ్ఞాన సంపదలకి చేసే కృషి విశేష ఫలితాన్నిస్తుంది. తల్లి దండ్రులకు ఆరోగ్యం సరిగా ఉండదు. 12, 13తేల్లోని ప్రయత్నాలు అంత ప్రయోజన కరం కాకపోవచ్చు. 14, 15తేల్లో మిత్రులతో విందు, వినోదాలు, సంతృప్తి.

కర్కాటకం (పునర్వసు 4 వ పాదం పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో రవి, కుజ, బుధ, శుక్రులు అనుకూలురు. ప్రస్తుతం ఈ రాశి వారిలో చాలా మందికి ఆడే మాట కొంత కటువుగా ఉంటుంది. కాని యథార్థంగా నడుచుకొనడం వల్ల అప్పులమద్దతు ఏర్పడి వ్యవహారరంగంలో విజయం సాధించ గలుగుతారు. వైజ్ఞానిక — కళా రంగాలలో ప్రసక్తి కల వారికి అవకాశాలు ఎక్కువగా ఉంటవి. ఆర్థికాభివృద్ధికి మంచి అనువైన కాలం. 14, 15, 16 ఉదయం 7 గం.ల వరకు అన్ని ప్రయత్నాలలోనూ కొంత జాగ్రత్త అవసరం.

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర, 1 వ పాదం)

ఈ వారంలో గురు, శుక్రులూ 14 నుండి రవీ అనుకూలురు. ముఖ్య గ్రహ చలనం శుభాప్తికతనే చూపుతుంది. వార ప్రథమంలో ఉన్న మాంద్యం వారాంతంలో ఉండదు. 14, 15తేల్లో జరిగే మార్పులను గమనించడం అవసరం. ఏ మార్గం అనుసరిస్తే ఫలితం సుముఖంగా ఉంటుందో సుభంగా గ్రహించవచ్చు. 12, 13, 14, 15తేల్లో చేయు ప్రయత్నాలలో శుభ ఫలితం ఎక్కువ. 10, 11తేల్లో ఆశాభంగంకలుగవచ్చు.

కన్య (ఉత్తర 2, 3, 4, పాదాలు హస్త, చిత్త, 1, 2, పాదాలు)

ఈ వారంలో బుధుడూ, శని అనుకూలురు. పలుమారు (తిప్పలు— అలసట, శరీరమున ఉష్ణ బాధ శిరో బాధ మొదలైన అనారోగ్యాలు పలుమారు అగుపడుతవి. ఆర్థిక పరిస్థితులు ప్రోత్సాహకరంగానే ఉంటవి. 14 తర్వాత తండ్రి ఆరోగ్యంలో కొన్ని ప్రతికూల మార్పులు కలుగవచ్చు. వ్యవహార తొందరలు కూడా కొన్ని కలిగే సూచనలున్నవి. 15, 16 తేల్లోని ప్రయత్నాలలో అనుకూలత ఎక్కువ.

తుల (చిత్త 3, 4, పాదాలు, స్వాతి విశాఖ 1,2,3 పాదాలు)

ఈ వారంలో గురు, శుక్రులు అనుకూలురు. శుభ గ్రహ సీక్షణం అన్ని విధాలా ప్రోత్సాహాన్నిస్తుంది. శుభ పుణ్య కార్యాలు కలసి వస్తవి. నిలాసాలకూ, విందులకూ దుబారాగా ఖర్చులు చేస్తారు. కాని సన్నిహిత కుజవారం (మిత్రులతో చేరియున్నా) అప్పుడప్పుడూ కొన్ని మానసిక వ్యధలను కలిగించవచ్చు. బిడ్డల ఆరోగ్య విషయంలో అశ్రద్ధ చూపుతారు. వారాంతంలోని ప్రయత్నాలు ఎక్కువ ప్రోత్సాహంతో కూడియుంటవి.

వృశ్చికం (విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో కుజ, బుధ, శుక్రులూ 13 వరకు రవీ అనుకూలురు. ముఖ్య గ్రహస్థితి శుభాదికతనే ఇస్తుంది. ముందు జీవితంలో ఉపకరించగల పథకాలకు పునాదులువేస్తారు. కాని ప్రతి ప్రయత్నంలో కాలవిసినంత ఆలస్యం ఏర్పడుతుంది. ఆర్థిక పరిస్థితులు ఎక్కువ ప్రోత్సాహకరంగా ఉంటవి. వారాంతంలో విశాఖ వారికి ప్రయాణ తొందరలు ఎక్కువ. 10, 11తేల్లో ఈ రాశి వారు సాధించలేనిదేమీ ఉండదు.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 వ పాదం)

ఈ వారంలో శని, గురువులూ 14 నుండి రవీ అనుకూలురు. పరిస్థితులు ఎక్కువ ప్రోత్సాహాన్నిచ్చేవిగానే ఉంటవి. అల పెట్టిన శుభ కార్యాలు కలసి వస్తవి. గురు వీక్షణం అన్ని ప్రయత్నాలలోను రక్షణ నిస్తుంది. ఆధ్యాత్మికంగా, దైవచింతయందు శ్రద్ధ చూపుతారు. వార ప్రథమంలో వ్యవహారాలలో కొన్ని తారుమారు పరిస్థితు లేర్పడవచ్చు. కాని వారాంతానికి సర్దుకో కలుగుతుంది. 12, 13 అస్థిర మార్పులూ, ముఖ్య పరిష్కారాలూ అనుకూలం.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు)

ఈ వారంలో బుధుడు అనుకూలుడు. పరిస్థితుల్లో చెప్పుకోదగిన మార్పు లేమీ అగుపడవు. నిరుత్సాహంలో, ఆయాసంలో, బలహీనతతో కాలం గడుపుతారు. ఆర్థిక రంగంలో విషమ పరిస్థితులు అగుపడతవి. బంధువర్గంలోని సుముఖ్యులకు మీ విషయంలో కొన్ని దురభిప్రాయాలు కలగవచ్చు. యుక్తత నల్ల పేలు కలుగుతుంది. మంచి రోజులవైపే వేచియుండడం మంచిది.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం. పూర్వాభాద్ర 1, 2, 3, పాదాలు)

ఈ వారంలో కుజ, శుక్రుడూ 13 తేదీ నుండి రవీ అనుకూలురు. పరిస్థితులు అనుకూలంగా మారుతవి. ఆర్థిక పరిస్థితులు ప్రోత్సాహకరంగా ఉంటవి. ఇతరులకు విడ్డూరంగా అగుపడుతుంది. ఇతరులకేది అశుభమో అదే ఈరాశి వారికి శుభంగా పరిణమిస్తుంది. విచిత్ర మార్పులు ఈ రాశి వారిలో చాలా మందికి అనుభవానికివస్తవి. విద్యా విజ్ఞాన సంపదలకి చేసే కృషి విశేష ఫలితాన్నిస్తుంది. తల్లి దండ్రులకు ఆరోగ్యం సరిగా ఉండదు. 12, 13తేల్లోని ప్రయత్నాలు అంత ప్రయోజన కరం కాకపోవచ్చు. 14, 15తేల్లో మిత్రులతో విందు, వినోదాలు, సంతృప్తి.

కర్కాటకం (పునర్వసు 4 వ పాదం పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో రవి, కుజ, బుధ, శుక్రులు అనుకూలురు. ప్రస్తుతం ఈ రాశి వారిలో చాలా మందికి ఆడే మాట కొంత కటువుగా ఉంటుంది. కాని యథార్థంగా నడుచుకొనడం వల్ల అప్పులమద్దతు ఏర్పడి వ్యవహారరంగంలో విజయం సాధించ గలుగుతారు. వైజ్ఞానిక — కళా రంగాలలో ప్రసక్తి కల వారికి అవకాశాలు ఎక్కువగా ఉంటవి. ఆర్థికాభివృద్ధికి మంచి అనువైన కాలం. 14, 15, 16 ఉదయం 7 గం.ల వరకు అన్ని ప్రయత్నాలలోనూ కొంత జాగ్రత్త అవసరం.

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర, 1 వ పాదం)

ఈ వారంలో గురు, శుక్రులూ 14 నుండి రవీ అనుకూలురు. ముఖ్య గ్రహ చలనం శుభాప్తికతనే చూపుతుంది. వార ప్రథమంలో ఉన్న మాంద్యం వారాంతంలో ఉండదు. 14, 15తేల్లో జరిగే మార్పులను గమనించడం అవసరం. ఏ మార్గం అనుసరిస్తే ఫలితం సుముఖంగా ఉంటుందో సుభంగా గ్రహించవచ్చు. 12, 13, 14, 15తేల్లో చేయు ప్రయత్నాలలో శుభ ఫలితం ఎక్కువ. 10, 11తేల్లో ఆశాభంగంకలుగవచ్చు.

కన్య (ఉత్తర 2, 3, 4, పాదాలు హస్త, చిత్త, 1, 2, పాదాలు)

ఈ వారంలో బుధుడూ, శని అనుకూలురు. పలుమారు (తిప్పలు— అలసట, శరీరమున ఉష్ణ బాధ శిరో బాధ మొదలైన అనారోగ్యాలు పలుమారు అగుపడుతవి. ఆర్థిక పరిస్థితులు ప్రోత్సాహకరంగానే ఉంటవి. 14 తర్వాత తండ్రి ఆరోగ్యంలో కొన్ని ప్రతికూల మార్పులు కలుగవచ్చు. వ్యవహార తొందరలు కూడా కొన్ని కలిగే సూచనలున్నవి. 15, 16 తేల్లోని ప్రయత్నాలలో అనుకూలత ఎక్కువ.

తుల (చిత్త 3, 4, పాదాలు, స్వాతి విశాఖ 1,2,3 పాదాలు)

ఈ వారంలో గురు, శుక్రులు అనుకూలురు. శుభ గ్రహ సీక్షణం అన్ని విధాలా ప్రోత్సాహాన్నిస్తుంది. శుభ పుణ్య కార్యాలు కలసి వస్తవి. నిలాసాలకూ, విందులకూ దుబారాగా ఖర్చులు చేస్తారు. కాని సన్నిహిత కుజవారం (మిత్రులతో చేరియున్నా) అప్పుడప్పుడూ కొన్ని మానసిక వ్యధలను కలిగించవచ్చు. బిడ్డల ఆరోగ్య విషయంలో అశ్రద్ధ చూపుతారు. వారాంతంలోని ప్రయత్నాలు ఎక్కువ ప్రోత్సాహంతో కూడియుంటవి.

వృశ్చికం (విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో కుజ, బుధ, శుక్రులూ 13 వరకు రవీ అనుకూలురు. ముఖ్య గ్రహస్థితి శుభాదికతనే ఇస్తుంది. ముందు జీవితంలో ఉపకరించగల పథకాలకు పునాదులువేస్తారు. కాని ప్రతి ప్రయత్నంలో కావల

పర్వతారోహణం

—దశాబ్దంలో సాధించిన ప్రగతి

1953 మే 2 ఉదయం 11—30 గంటలకు ఎడ్మండ్‌హిల్లరీ, టెన్సింగ్ నార్కే ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి, ఘన విజయాన్ని సాధించారు. హిలరీ న్యూజిలాండు వాసి టెన్సింగ్ భారతీయుడు. వారిద్దరు బ్రిటిషు పర్వతారోహక దళానికి చెందినవారు ఈ మహోన్నత శిఖరాన్ని 2,028 అడుగుల ఎత్తు అధిరోహించడానికి అంతకు పూర్వం అనేక ప్రయత్నాలు జరిగాయి. అనేకమంది ప్రాణాలు కోల్పోయారు వారిద్దరూ ఆ శిఖరాన్ని అధిరోహించి మానవుడు అంతకు ముందెన్నడూ కనివిని ఎరుగని అపూర్వమైన ఘనవిజయాన్ని సాధించి, నిఖిల ప్రపంచంయొక్క ప్రశంసలను పొందారు

బ్రిటిషు దేశస్థుడైన హిల్లరీకి ఈ విజయం కొత్తగా ప్రారంభమైన ఎలిజిబెత్ శకానికి శుభశకునమైన టెన్సింగ్ సాధించిన ఈ ఘనవిజయం భారతదేశానికి గర్వకారణం. ఈ విజయాన్ని పురస్కరించుకొని ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్‌నెహ్రూ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ శ్రీ బి.సి. రాయ్ దార్జిలింగ్‌లో ఒక పర్వతారోహణ శిక్షణ పాఠశాలను నెలకొల్పాలని నిర్ణయించారు.

బ్రిగేడియర్ గ్యార్‌సింగ్

టెన్సింగ్ నెలిగించిన దీపశిఖ కాజ్వల్య మానంగా ప్రకాశిస్తూ, అజేయమైన ఉత్తుంగ హిమాలయ శిఖరాలను అధిరోహించాలన్న ఆకాంక్షను దిప్తిమంతం చేసింది

హిమాలయ పర్వతారోహక శిక్షణసంస్థ దార్జిలింగులో 1954 నవంబరులో నెలకొల్పారు భారత పర్వతారోహకులలో ప్రముఖుడైన శ్రీ॥ శ్రీ॥ మేజర్ యన్.డి. జయాల్ సు తొలి ప్రిన్సిపాల్‌గా ఎంపికయ్యారు. రెండేళ్ళు తిరగకుండే అయిన భారత దేశంలో పర్వతారోహక కళకు సముచితస్థానం కల్పించారు.

క్రిందటి మేనెలలో బ్రిటిషు ఎవరెస్టు ఆరోహక సంస్థ తమ దశకు వార్షికోత్సవాన్ని జరుపుకొన్నది సర్‌జాన్‌హంట్ ఆ సందర్భంలో మాట్లాడుతూ, తాము అనేక వేడుకలు జరుపుకున్నామనీ, టెన్సింగ్ సాధించిన విజయం అతి మహత్తైనదనీ ప్రస్తుతించారు

దార్జిలింగ్‌లోని హిమాలయపర్వతారోహక శిక్షణ ఒక దశాబ్దంగా ప్రశంసనీయమైన కృషిని నిర్వహిస్తున్నది 1964 లో నాటికి ఆరు ప్రాథమిక కోర్సులు, ఆరు ఉన్నతకోర్సులు నిర్వహించడంతో పాటు, వచ్చే వేసవిలో విద్యార్థులకోసం రెండు ప్రయోగపూర్వకకోర్సులను నిర్వహించడానికి తలపెట్టింది. జయాల్ స్మారకనిధివారు చిన్నచిన్నవి పర్వతారోహక జట్లకు అవసరమైన పరికరాలను సమకూర్చారు ఆ సంస్థ తాలూకు బోధకులు షెర్పాలూ భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో క్లబ్బులకు వెళ్లి పర్వతారోహణలో శిక్షణ ఇస్తి వచ్చారు

విజ్ఞానశాస్త్రంపట్ల అభిరుచి గల వారికి ఈ సంస్థ అనేక మహదవకాశాలను కల్పిస్తున్నది ఆ సంస్థకు సమీపంలో 200 ఎకరాల స్థలంలో హిమాలయ ప్రాంత జంతు ఉద్యానవనం పెంచుతున్నారు. హిమాలయ ప్రాంతంలో సంచరించే జంతువులు, పక్షులు ఆ ప్రదర్శనశాలలో ఉంచుతారు.

ఎత్తుప్రాంతాలలో గాలిలేనిచోట మానవుడు మనగలిగేందుకు ఈ సంస్థతాలూకు పరిశోధనా కేంద్రం పరిశోధనలను నిర్వహిస్తున్నది 1962 జనవరిలో ఇందుకు సంబంధించిన ఒక అంతర్జాతీయగోష్ఠి ఇక్కడ ఏర్పాటు చేశారు ప్రపంచంలో మూలలనుంచీ వైద్యులు, భౌతికశాస్త్రవేత్తలు సుమారు 200 మంది ఆ గోష్ఠికి హాజరైనారు. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, జర్మనీ, జపాన్,రష్యాల నుంచి ప్రతినిధులు వచ్చారు.

హిమాలయ పర్వతశిఖరారోహణ ఒక క్రీడ వంటిది మాత్రమే కాదు అదొక జీవన విధానం అక్కడ శిక్షణ పొందుతున్న ఒక యువకుడు "మానవుడు నృప్తుంచిన ప్రపంచంనుంచి ప్రకృతిమాత ఒడలోకి వచ్చాను" అన్నాడు. దార్జిలింగులోని ఈ శిక్షణ సంస్థ ప్రపంచానికంతకీ ఒకే ఒక సంస్థ ఆ రీత్యా అది భారతీయులకు గర్వకారణం అందులో శిక్షణ పొందినవారు ఈ దశాబ్దంలో అనేక శిఖరాలను అధిరోహించి, అనేక విజయాలను సాధించారు. మన యువతీయువకులు పర్వతారోహణ రంగంలో అనేక కొత్తపుంతలను తొక్కి దేశానికి కీర్తిప్రతిష్ఠలు వర్షించిపెట్టారు. 1962 లో మేజరు జాన్‌డయాస్ బృందం ఎవరెస్టు శిఖరారోహణ విషయంలో చేసిన ప్రయత్నం అపూర్వమైనది

వాతావరణం ఎరిస్థితులు అనుకూలంగా లేనందున ఎవరెస్టు శిఖరం 400 అడుగుల మేరం ఇవతలవరకూ వెళ్లి తిరిగి రావల్సి వచ్చింది

మోహన్‌కోహ్లీ కొంగ్యాట్సే, హరిదాంగ్‌లు 27,650 అడుగుల ఎత్తైయిన శిఖరం పక్క ఏర్పాటు చెసిన శిబిరంలో, వరుసగా మూడు రాత్రులు గడుపగలగడం ఆశ్చర్యమే. అందులో సగం కాలం ప్రాణవాయువును సరఫరా చేసే యంత్రాన్ని వారు వాడుకోనేవేదు. ఈ శిబిరాన్ని చేరుకోక పూర్వం వారు సౌర్‌కోల్ వద్ద అంటే 25,850 అడుగులఎత్తున వారు వరుసగా రెండు రాత్రులు గడిపారు. అనేక పర్వతారోహక బృందాలకు తోడ్పడిన సిర్దార్ ఏభై మూడేళ్ల వయస్సుగల ఆంగ్ తార్కే ఈ బృందం సాధన సామగ్రులను ఇతర సరుకులను, 27,650 అడుగుల ఎత్తు వరకూ వెళ్లాడు. గుర్‌దయాల్‌సింగ్, ఒక షెర్పా— వీరిద్దరూ 25,750 అడుగుల ఎత్తున ఉన్న సౌర్‌కోల్ వద్ద వరుసగా ఆరు రాత్రులు గడిపారు. అందులో ఆరవ భాగం వారికి అస్వస్థత వచ్చింది. మామూలు మోసాం నుమన్‌దుబే 19 ఏళ్ల యువకుడు సౌర్‌కోల్ వరకు పర్వతారోహణ చేసి, అక్కడ మూడురోజు లున్నాడు, ఈ బృందంలో వెళ్లిన వెద్యుడు, కేప్టెన్ సార్కీ 21,200 అడుగుల ఎత్తునఅంటే మూడో శిబిరం వద్ద 45 రోజులు గడిపారు.

భారత దేశంలో పర్వతారోహణ జనరంజకత్వాన్ని పొందుతోంది. అనేక మంది భారత యువకులు పర్వతారోహణకు ఉద్యుక్తులవుతున్నారు. దేశంలో అన్నీ ప్రాంతాలలోను దాదాపు నలభై పర్వతారోహణ క్లబ్బులుఏర్పాటు చేయబడ్డాయి. భారత యువతులు కూడా యువకుల పేమి తీసిపోక పర్వతారోహణకు నడుం కట్టారు. భారత బాలికల బృందం హిమాలయా పర్వతాలను దాదాపు 22 వేల అడుగుల ఎత్తు వరకూ ఆరోహించగలిగాయి

హిమాలయా పర్వతారోహణ శిక్షణ సంస్థ పని ప్రారంభించిన కొద్ది సంవత్సరాలలోనే శిక్షణార్థుల రద్దీనీ తట్టుకోలేక పోయింది. పర్వతారోహణలో శిక్షణ పొంద గోరుతున్న యువకుల ప్రయోజనార్థం పంజాబు ప్రభుత్వం 1961 లో మనాలీవద్ద పర్వతారోహణ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. కులూలోఒక పర్వతారోహణ శిక్షణ కేంద్రాన్ని స్థాపించేందుకు కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ ఒక పథకాన్ని రూపొందించింది. జమ్మూ కాశ్మీరు రాష్ట్రం కూడా పర్వతారోహణాభిలాషను రాష్ట్ర ప్రజలలో పెంపొందించేందుకు తగు చర్యలు తీసుకుంటోంది. పర్వత ప్రాంతాలు గల ఉత్తర ప్రదేశ్, అస్సాం రాష్ట్రాలుకూడా ఇట్టి చర్యలనే గైకొనగలవనీ,పర్వతారోహణను సర్వవిధాలా ప్రోత్సహించగలవనీ, ఆశించబడుతోంది.

అయితే పర్వతారోహణ రంగంలో రాజకీయాలు ప్రవేశించకుండా చూడడం మన విధి. అందుకే, పర్వతారోహణ ప్రచారకులు 'గుజరాత్' పర్వతారోహక బృందం,' పంజాబ్' పర్వతారోహక బృందం వంటి పర్యటనను మానివేయాలి. ఇట్టి పర్యటనలు ప్రాంతీయ తత్వాన్ని రేగగొడతాయి. జాతీయ సమైక్యతను దెబ్బతీస్తాయి. పర్వతారోహణ విద్య ఏ ఒక్కరి గుత్త సొత్తూ కాదు. వివిధ బృందాల మధ్య పోటీ ఉండనక్కర లేదు.పర్వతారోహకులంతా ఒకే వరానికి చెందినవారు. వారి ఏకైక లక్ష్యం పర్వతాలను అధిరోహించడమే.

పర్వతారోహణ వివిధప్రాంతాల వారిని సమైక్యపరుస్తుంది. పర్వతాలలో రెండు బృందాలు ఒకదానిలోదాకటి కలుసుకోవడం సంభవించినప్పుడు తాము వేరే వర్గానికి చెందినవాడమని వారెవరూ అనుకోరు, లేదా తాము అస్సాంకు చెందిన వారు కాబట్టి, బెంగాలుకు చెందినవారితో గానీ, కేరళకు చెందినవారితో గానీ సంబంధం ఉంచుకోకూడదని వారనుకోరు. పర్వత సానువుల మధ్య వారంతా ఒకరికొకరు సోదరులే కుల, మత బేదాలుగానీ, భాషా బేదాలుగాని వారి ఐక్యతకు అడ్డురావు. ఇట్టి సంకుచిత భావాలు పెట్టుకొని కూర్చోవడం తెలివి తక్కువ తనమనీ అట్టి భావాలు అర్థరహిత మైనవి పర్వతాలు బోధిస్తూ ఉంటాయి. వివిధదేశాలకు చెందిన యువకుల పర్వతారోహక బృందాలకు నాయకత్వం వహిస్తూ అంతర్జాతీయ మైత్రిని పెంపొందించడానికి సర్‌జాన్‌హంట్ ఎంతో కృషి చేస్తున్నారు.

భారత దేశంలో పర్వతారోహణ భారత ప్రజల భావసమైక్యతకుదోహదంచేసిందనడంలో అతిశయోక్తి లేదు. అనేక పర్వతారోహక బృందాలను పంపిన భారత పర్వతారోహణ సంస్థ బృందం సభ్యులను ఎంచుకోవడంలో ప్రాంతీయ, మత తత్వాలకూ ఇతర సంకుచిత భావాలకూ తావులేకుండా తగు జాగ్రత్త వహిస్తూ వచ్చింది. ఎవరెస్టు శిఖరారోహణకు పంపిన రెండు బృందాలలోను సభ్యులుఅయిదు మతాలకు చెందినవారు. ఆరేడు రాష్ట్రాలకు చెందినవారూను.

పూర్వకాలంలో యాత్రికులు మాత్రం ఉన్నత పర్వతప్రాంతాలలోఉన్న బదరీనాథ్ అమరనాథ్‌లలోని దేవాలయాలను సందర్శించేందుకు పర్వతారోహణం చేసేవారు. కాని గత పదిహేనేళ్లనుంచి భారతీయ యువకులందరిలోను పర్వతాలను అధిరోహించాలన్న కోరిక ప్రబలమయింది. స్వర్గీయ డాక్టర్ రాయ్, మన ప్రియతమ ప్రధానమంత్రి, శ్రీ నెహ్రూల ప్రోత్సాహ, ప్రోద్బలాలతో భారత దేశంలో పర్వతారోహణ శిక్షణ సంస్థ నెలకొల్పబడింది. ఆ సంస్థ కృషి ధర్మమాలని పర్వతారోహణ అంటే ఆసక్తిగల అనేక మంది యువకులకు ఇప్పుడు అవకాశాలు వొచ్చాయి.

గత పదేళ్లలోనూ ఈ సంస్థ అనేకమంది కాకలుదీరిన పర్వతారోహకులను తయారు చేసినది. ఈ రంగంలో ఇంకా అభివృద్ధి సాధించవలసిఉంది. ఇతోధికంగా మన యువకులు హిమాలయాల పిలుపునందుకుని పర్వతాలను అధిరోహించి మనోల్లాసాన్ని, మనోత్తేజాన్ని పొందగలరని ఆశ.

ఎవరెస్టు అధిదేవత టెన్జింగ్ నార్కే.

భూమి వయస్సు

"భూమి వయస్సెంత?" అనే ప్రశ్న పైకి సుష్టమైనదిగానే కనిపించినా అది అస్పష్టమైనదే.

ఖనిజాలను గురించి, రాళ్లను గురించి చెప్పేటప్పుడు, అవి ఎప్పుడు ఏర్పడ్డాయనే కాలనిర్ణయంచేసే సమస్య పరిష్కరించడం తేలికే. స్ఫటికరూపం ధరించి నప్పటినుంచి చెప్పడానికి తగిన ఆధారాలున్నాయి.

మనం వివరించే భూగోళపు వయస్సు విషయానికి వస్తే దాని పుట్టుక, ముఖ్యంగా దాని నిర్మాణక్రమం ఎప్పుడు ఆరంభమైనదీ మనకు తెలియదు. భూమి ఏర్పడినప్పుడు పదార్థం ఏ దశలో ఉందో కూడ మనం ఊహించలేం.

సూర్యునిచుట్టూ వున్న వాయు—ధూళి మేఘంనుండి భూమి ఏర్పడిందనే సిద్ధాంతం

శ్రీ

వెయోసిఫ్ స్టారిక్
[సోవియట్ విజ్ఞాన పరిషత్తు సభ్యుడు]

మీద ఆధారపడితే, ఏ సమయంనుంచి మనం భూమి వయస్సును లెక్కకట్టాలో నిశ్చయంగా చెప్పలేం. అంటే భూమి ఒక ఇమిడికగల ఘనపదార్థంగా ఎప్పుడు అవతరించినదీ "భూగోళపు పదార్థం" ఎప్పుడు ఏర్పడి వివిధ పొరలుగా ఎప్పుడు ఏర్పడ వారంభించినదీ నిశ్చయంగా చెప్పలేం.

సూర్య కుటుంబం ఎలా ఏర్పడినదీ వివరించే నిశ్చితమైన సిద్ధాంతం లేనంతకాలమూ, మనం భూమియొక్క కనీస వయస్సును గురించి మాత్రమే చెప్పగలం. అంటే, అత్యంత పురాతనమైన భూమి పైబెరడు యొక్క వయస్సును చెప్పగలం. దాన్ని స్ట్రాంటియమ్, సీసము, లేక ఆర్గన్—పొటాషియమ్‌పద్ధతి ననుసరించి అది నిర్ణయించవచ్చును.

భూమిమీద అతిపురాతనమైన రాళ్ల ముక్కలు వాలాచోట్ల కనుగొనబడ్డాయి. ఉదాహరణకు కోలా ద్వీపకల్పంలో స్ఫటికపు వయస్సు 360 కోట్ల సంవత్సరాలని తెలుసుకోబడింది. యుక్రెయిన్ రాష్ట్రంలో డ్నీపర్ పెట్రోవాస్క్ నగర సమీపంలోనున్న కొండలు 320 కోట్ల సంవత్సరాల వయస్సుగలవి.

భూమి అంతకంటే ఎక్కువ వయస్సే కలిగి ఉండాలి. కాని ఎంత తక్కువ?

భూగోళపు పదార్థం ఎప్పుడు ఏర్పడింది?

భూగోళపు పదార్థాన్ని నిర్మించే మూల పదార్థాలు ఎప్పటినుంచి ఉన్నాయో తెలుసుకోవడం ద్వారా భూమియొక్క అత్యధిక వయస్సు ఎంతో నిర్ణయించవచ్చును. భూమి పైబెరడులో ఉండే రేడియోజనిక్ ఐసోటోపుల శాతం కాలంతోపాటు పెరుగుతూ ఉంటుంది. అంటే, వాటికి తల్లి అయిన మూలపదార్థం రేడియో రసాయనిక విభజన పొందడంద్వారా ఉత్పత్తియయే ఐసోటోపుల సంఖ్య కాలంతోపాటు ఎక్కువ అవుతూ ఉంటుంది. ఈ క్రమవిధానాన్ని వెనుకకు జాడ తీసుకుంటూపోతే, రేడియోజనిక్ ఐసోటోపులు లేకుండావున్న కాలాన్ని తెలుసుకోవచ్చును.

ఉదాహరణకు, యురేనియా—235 రేడియో రసాయనిక విభజన పొందడంవల్ల సీసం-207 తయారవుతుంది. యురేనియం ఎంత వేగంతో విడిపోతోంది, భూమి బెరడులో ఉన్న సీసం ఎంత ఆనేవాటినిబట్టి—5—6 వదంల కోట్ల సంవత్సరాల క్రితం సీసం—207 లేదు. మరోలా చెప్పాలంటే అంతకుముందు యురేనియము, సీసము, కలిసి ఉండలేకపోయాయన్నమాట. బరువైన ఇతర మూలపదార్థాలు కూడా ఇంచుమించు అప్పుడే ఏర్పడ్డాయి.

కాస్మోజెనిక్ సిద్ధాంతాల ప్రకారం సూర్య కుటుంబంలోనున్న పదార్థాలన్నీ ఉల్కలతోసహా, ఒకే స్వభావాన్ని కలిగి ఉన్నాయి. మరోలా చెప్పాలంటే, అన్ని కాస్మిక్ పదార్థాలలోను సీసం ఒక ఐసోటోపిక్ నిర్మాణాన్ని కలిగి ఉంది. సూర్యకుటుంబం ఏర్పడినప్పుడు వాయు—ధూళి మేఘానికున్న లక్షణమే అది. అందుచేత ఉల్కలనుగురించి చేసే పరిశోధన భూమియొక్క లోపలి భాగపు నిర్మాణాన్ని గురించి తెలుసుకోడానికి సాయపడుతుంది.

ఉల్కలుగాని, వాటిని ఉత్పత్తి చేసిన వస్తువులుగాని భూమితోపాటే ఏర్పడ్డాయనేది స్పష్టం. ఎందుచేత, భూమి పైబెరడులోనున్న సీసపు విస్తారాన్ని, ఉల్కలలోనున్న సీసపు ఐసోటోపిక్ నిర్మాణంతో పోలిస్తే భూమియొక్క వయస్సును ఇంచుమించుగా తెలుసుకోవచ్చును.

ఇనుప ఉల్కలలోనున్న సీసపు ఐసోటోపిక్ నిర్మాణాన్ని మొట్టమొదట తెలుసుకున్నది అమెరికన్ శాస్త్రవేత్త ఎస్. పాటర్సన్. కాని ఆయన తెలుసుకున్న విషయంకూడ ఎక్కువ కాలం నిలబడలేదు. ఈ వ్యాసకర్త, ఆయన సహచరులు ఇనుప ఉల్కలలో రెండు రకాలున్నాయని, వాటిలోనున్న సీసపు ఐసోటోపిక్ నిర్మాణాలు వేరు వేరుగా ఉన్నాయని వాటినిబట్టి భూమి వయస్సును సరిపెట్టుకోవలసి ఉంటుందని రుజువుచేశారు.

రాతి ఉల్కలలోనున్న సీసపు ఐసోటోపిక్ నిర్మాణాన్నిబట్టి, అవి ఏర్పడి ఎంత కాలమైనదీ నిర్ణయించవచ్చును. సీసపు పద్ధతిద్వారా నేను, నా సహచరులు పరిశీలించిన పది రాతి ఉల్కలనుబట్టి వాటి దామాషా వయస్సు 450 కోట్ల సంవత్సరాలని తెలుసుకోబడింది.

వీటన్నిటినిబట్టి భూమియొక్క కనీస వయస్సు 350 కోట్ల సంవత్సరాలని అత్యధిక వయస్సు ఐదారు వందల కోట్ల సంవత్సరాలని చెప్పవచ్చును. భూమి పొరలుపొరలుగా ఏర్పడడమనేది 400—450 కోట్ల సంవత్సరాల క్రితం జరిగింది.

1963 ఫిల్ము అవార్డులలో ఉత్తమ డాక్యుమెంటరీ పరకం పొందిన "హిమగిరి గానం" అనే డాక్యుమెంటరీలోని ఒక హిమాలయ పరమ్పు దృశ్యం.

స్త్రీలు : కాయకష్టం

ప్రపంచవారే ఎక్కువ పనిచేస్తారనీ, ఆడవారు తక్కువ కష్టపడతారనీ అనడం పరిపాటి. అంతేకాదు మనదేశంలో శ్రమతగ్గించే ఆధునిక పరికరాలు లేకపోవడం చేత మన మహిళలు విదేశాలలో దొరసానులకన్న ఎక్కువ కష్టపడుతున్నారనడం తరచు వింటాం. కాని పారిశ్రామికంగా అభివృద్ధి పొందిన దేశాలలో, అంటే విద్యుచ్ఛక్తి సహాయంతో పనిచేసే ఆధునిక పరికరాలున్న దేశాలలో మహిళలు ఎంత కష్టపడుతూ తెలిస్తే మనం ఆశ్చర్యపోతాం. పశ్చిమ జర్మనీలో మేక్స్‌ప్లాంక్ సరిషత్తువారి పరిషయం పై జరిపిన పరిశోధనల ఫలితాలు చూస్తే, ఆ దేశంలో స్త్రీలు గృహనిర్వహణ కోసం, బొగ్గుగనులలో పనిచేసే కార్మికుడు ఎంత కష్టపడతాడో, అంత కష్టపడతారని తెలుస్తోంది. వారు వంటకోసం ఉత్తరాలు వ్రాసుకోవడంకోసం, తేలికయిన దైనందిన కుట్టుపనులకోసం వారానికి 25 గంటలు గడపవల్సి ఉంటుంది. వారి నివేదిక ననుసరించి యితర పనులుకోసం వారానికి 70 గంటలదాకా పని చేస్తారు. అంటే స్త్రీలు ఆఫీసులో పని చేసే చాలామంది ఉద్యోగులకన్నా, ఫాక్టరీ ఉద్యోగాలలో కొన్నిటికన్నా శారీరకంగా ఎక్కువ శ్రమ పడతారన్నమాట.

స్త్రీలు వారి దైనందిన కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించుకోడానికి రోజుకు వారికి కనీసం 3,200 కేలరీల పుష్టిగల ఆహారం కావాలి. ఇల్లు శుభ్రం చేసుకునే రోజులలోనూ సెలవు రోజులలోను ఇంట్లో జబ్బు చేసిన రోజులలోనూ, వారికి 4 వేల కేలరీల ఆహారం కావాలి. బొగ్గుగనులలో పనిచేసే కార్మికునికీ, లేదా కొలిమిపనులుచేసే కార్మికునికీ కూడా అంతే ఆహారం కావాలి.

పశ్చిమ జర్మనీలో ఎవరో మరీ భాగ్యవంతుల యిళ్లలో తప్పితే చాలామందికి పనిమనిషి నియమం లభించదు. వారు ప్రతియోజా చేసే పని చూస్తే వారికే ఆశ్చర్యంవేస్తుంది. ఏదాదికి ఆమె ఆరువేల కప్పులు, గ్లాసులు, 13 వేల కంచాలు, 18 వేల కత్తులు, పోర్కులు, చంచాలు కడిగి శుభ్రం చేయాలి. వంట యింట్లోనుంచి భోజనాల గదికి, తిరిగి వంట యింట్లోకి ఆమె సాలీనా మోసే కంచాలు, గిన్నెలు, వంట పదార్థాలు, యితర వరికరాలు బరువు అయిదు టన్నులకన్నా ఎక్కువ ఉంటుంది.

ఆమె రోజుకి 10 వేలఅడుగులు నడుస్తుంది. భోజన సామగ్రి, కూరలు, బట్టలు కొనడంకోసం బజారుకు వెళ్లే దూరం లెక్కకడితే సాలీనా జర్మన్ గృహిణి 1250 మైళ్లు నడుస్తుంది. నలుగురు పిల్లలుండి రవంత పెద్ద యిళ్లయితే దానికి రెట్టింపువని ఉంటుంది. నలుగురున్న కుటుంబంలో యిల్లాలుసాలీనా6,600పౌనులతిండిసామాన్లు మోసుకు వస్తుంది550పౌనులబంగాళాదుంపలు లొక్కలు వలిచి వండుతుంది. 250 పెద్ద లొట్లని 12 వేల ముక్కల క్రింద కోసి కాల్చి వెన్న రాస్తుంది. వెయ్యి పాట్ల కాఫీ తయారుచేస్తుంది. 1460 సార్లు పక్కలు చేస్తుంది. దుప్పటీలు మారుస్తుంది. 35 వేల చదరపు గజాల స్థలంఅంటే సుమారు ఒక ఫుట్‌బాల్ ఆటస్థలం అంతటిది పాలిష్ చేస్తుంది. కొన్నివేల బొత్తాములు కుడుతుంది. సగటున రెండున్నర మైళ్ల పొడుగు దారంతో కుట్టుపనిచేస్తుంది. ఇంకా యితర పనులనేకం చేస్తుంది. ఆమె కష్టపడలేదనడం, పురుషుడు కష్టపడుతున్నాడనడం పునరాలోచించవల్సిన మాట ఏమో! ఇన్‌బ్యా

ప్రపంచం అంతటిలోనూ చర్మకారులలో పేరుపొందిన స్త్రీ

జోళ్ల మరమ్మత్తుల అంతర్జాతీయ పోటీ ఒకటి ఈమధ్య ఇంగ్లండులోని బ్లాక్‌పూల్‌లో జరిగింది. దానిలో మ్యూనిచ్ నగరానికి చెందిన బిర్జిత్‌స్టిగిల్‌మెయిర్‌కి మొదటి బహుమానం లభించింది. ఈ పోటీలు ఏడాదికి ఒకదేశంలో జరుగుతాయి. వీటిలో మహిళలకి ప్రథమ బహుమానం లభించడం యిదే మొదటిసారి.

ఈ పోటీలో పాల్గొనడం కోసం బిర్జిత్ తన పెళ్లినాటి పాత జోళ్ళు పైకి తీసింది. దాన్నుల ఫలితంగా అరిగిపోయిన మడమలనీ యితర భాగాలనీ చక్కగా మరమ్మత్తు చేసింది. అదినరికొత్త జోడులా తయారైంది. ఈ పోటీ నిర్వాహకులు నియమించిన అంతర్జాతీయ నిర్ణయ సంఘం వందలాది జోళ్లు పరీక్షించిన తరువాత వారు స్టిగిల్‌మెయిర్ పని మెచ్చుకుని ప్రథమ బహుమానం ఇచ్చారు. నిజానికి ఆమె చర్మకారుల జాతికి చెందినదికాదు. ఒక వర్తక ప్రముఖుని భార్య. —"గ్లోబల్"]

అలంకారం అనాదిగా ఉన్నదే

గోళ్లకి రంగు, మొహానికి పౌడరు, వేళ్లకి రంగు మేమే వేసుకుంటున్నామని ఆధునిక స్త్రీలు అనుకుంటే అనుకోవచ్చునుగానీ అవి అనాదిగా ఆడవాళ్లందరికీ తెల్సినవే. సంస్కృత గ్రంథాలు పఠించినవారికి లాక్షారాగం అలక్తికము, పుష్పపరాగం మొదలయినవని పూర్వకాలపు స్త్రీలు వాడేవారన్న సంగతి తెలుస్తుంది.

అంతేకాదు. ఇటువంటివి రాతికాలపు స్త్రీలుకూడా వాడేవారని జర్మనీలో లోవర్ సాక్సనీలో తోగడ దొరికిన పురావస్తువుల వల్ల తెలుస్తోంది. వారికక్కడ లాక్షారాగం వంటి ఎర్రని పదార్థం దొరికింది. దీనిని మొహానికి పేసుకునే వారని తెలుస్తోంది. కాగా దీనిని పురుషుల వలపు చూరగొనడానికి స్త్రీలు ధరించేవారా? తత్పురుల పాగరణచడానికి పురుషులు ధరించేవారా? అని చరిత్రకారులు తుక్కు వాదాలు సాగిస్తున్నారు.

చంటిపాపలకు,
చిన్న బిడ్డలకు
కడుపునొప్పి పోగొట్టును
బెంగాల్ కెమికల్స్
గ్రైప్ మిక్చర్



తేలికగా నివేదనమయ్యే మందులు గలిగి, పసంకు, బిడ్డలకు జీర్ణశక్తిలోపముం నివరించును. అలోగ్య హానికరము లేదియు ఇందులో లేవు.
బెంగాల్ కెమికల్
కలకత్తా * బాంబే
కాన్పూర్

కావలెను!

హైదరాబాదులో బాలసేవిక శిక్షణకోర్సు పొందుటకై స్త్రీఅభ్యర్థినుల దగ్గరనుండి 25-5-64 వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. (ప్రభుత్వము & లోకల్‌బాడీలలో ఉద్యోగమునకు రాష్ట్రప్రభుత్వముచే గుర్తించబడిన కోర్సు)

కోర్సు కాలపరిమితి: 11 నెలలు. వయస్సు: 20—35 సం॥ల మధ్య అర్హతలు: మెట్రిక్యులేషన్ ప్యాసుకావలెను. (శిశుసంరక్షణ పనిలో అనుభవమున్నచో అదనపు అర్హతగా భావించబడును.) స్టయిపెండు: నెలకు రు. 50/- ఇన్‌స్ట్రక్షన్ మీడియం: తెలుగు. హాస్టలులో తప్పక ఉండవలెను.

దరఖాస్తులకు తగిన స్టాంపులుగల తమ స్వంతలఫాఫాలతోగూడిన దరఖాస్తును పంపి హోనరరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఫాక్ చైల్డ్‌వెల్ఫేర్, 6-3-1186, బీగంపేట, హైదరాబాదు వారివద్దనుండి పొందవచ్చును.

చర్మవ్యాధులను పోగొట్టి చర్మమును ఆరోగ్యంగాను, పరిశుద్ధంగాను ఉంచడానికి ఎల్లప్పుడు
చంద్రికా ఆయుర్వేదిక్
టాయిలెట్ సబ్బు
వాడండి. ఇది అసలైన ఆయుర్వేద మూలికలతోను, ఉత్తమమైన శాకాహారనూనెలతోను తయారుచేయబడింది. 'చంద్రిక' శరీర సౌందర్యమును, ముఖ వికాసమును పెంపొందించును.
S. V. PRODUCTS,
IRINJALAKUDA (KERALA)

హార్లిక్స్ చేసే మంచికి ఒక ఉదాహరణ:

పిల్లవాణ్ని పరీక్షచేసి ఆవిడ యిలా అంది "రాజుకి ఒంట్లో ఏమీలేదు. శ్రద్ధగా ఎదుగుతున్న పిల్లవాడు కనుక వానికి ఎంతో పోషణ కావాలి. ఎదిగే పిల్లలకు తగినంత పోషణ లభించకపోతే వాళ్ళు చికాకుగా ఉంటారు. రాజుకి రోజూ హార్లిక్స్ యివ్వండి. వాడు మళ్ళీ చురుకుగా ఆడుతూ పాడుతూ ఉంటాడు."

రాజు మాకు ఒక్కడే కొడుకు. అప్పుడప్పుడు అందరి పిల్లల్లాగ పెంకితనము చేసినా, భయభక్తులు లేకుండా పోలేదు. కాని కొన్నాళ్ళనుండి ఉత్సాహముగా కనపడేవాడు కాదు. ఆకలి లేదనేవాడు. ఎప్పుడూ ఓపిక లేకుండా యింట్లోనే తిరిగేవాడు.

ఒక రోజున మా యింటికి స్నేహితులు వచ్చినప్పుడు రాజు పెంకితనము చేసేడు. "మళ్ళీ పెంకితనము చేస్తే నాలుగు వేస్తాను." అన్నాడు మా ఆయన. యింట్లో అప్పుడు ఉంటున్న మా డాక్టరు పిన్ని "ఉండండీ. నేను వాని ఒంటిని ఒకసారి పరీక్ష చేస్తాను." అంది.

రాజుకి ప్రతి రోజు హార్లిక్స్ యివ్వడం ప్రారంభించేము.

కొన్ని వారాల్లోనే వాడు మామూలుగా తయారయేడు. పెంకితనము అన్న మాటే లేకుండా హాయిగా, చురుకుగా కనపడ్డాడు. దానికి పిన్ని, హార్లిక్స్‌ను చేసిన మేలు మేము జన్మలో మరచిపోము!

హార్లిక్స్ అదనపు శక్తిని కలిగించును!

పదేళ్లుగా కమ్యూనిస్టు పార్టీలో శిఖపట్లు

నంబూద్రి వెల్లడి: కాంగ్రెస్‌పట్ల అనుసరించదగు వైఖరిపై అసలు తగాదా

ఎర్నాకులం, మే 8: భారత కమ్యూనిస్టుపార్టీలో తగాదాలు ఇప్పటివికావని, ఇవి 10 సంవత్సరాల క్రిందటనే ప్రారంభం అయినాయని శ్రీ నంబూద్రిపాద్ కేరళ కమ్యూనిస్టుపార్టీ సభ్యుల ప్రత్యేక సమావేశం అనంతరం పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు.

ఈ తగాదాలు కాంగ్రెస్‌పట్ల కమ్యూనిస్టుపార్టీ అనుసరించుదగు విధానాన్ని గురించి వచ్చాయని, ఇప్పుడుగూడా ఈ తగాదాకు ప్రధానకారణం ఇదేనని ఆయన అన్నారు.

"ఇదిగాక తక్కిన కారణాలు ఏమీలేవనికాదు. అంతర్జాతీయంగా సాగుతున్న కమ్యూనిస్టు సిద్ధాంత వివాదం, భారతదేశంలోనూ పరిస్థితులలో సంఘటనలు ఇవిగూడా భారత కమ్యూనిస్టుపార్టీలో "విపరీతలు" కారణాలే అయినా, ప్రధానమైనవికావు. ఇవి అన్నీకలిసి, తగాదాకు అసలుకారణమైన – కాంగ్రెస్‌పట్ల కమ్యూనిస్టుపార్టీ విధానం ఎట్లాఉండాలి అన్న విషయంపై తగాదా–త్రివంచేశాయి" అని ఆయన చెప్పారు.

ఈ సభ ఇప్పట రెండురోజులపాటు జరిగి గత రాత్రితో ముగింపుకు వచ్చింది. ఆ తర్వాత నేడు శ్రీ నంబూద్రిపాద్ పత్రికా విలేఖరులతో గోష్ఠి జరిపారు. ఆ సందర్భంలో ఆయన కాంగ్రెస్‌పట్ల కమ్యూనిస్టుపార్టీ వైఖరి ఏమిటి ఉండాలో వచ్చిందో వివరిస్తూ ఒకటి రెండు ఉదాహరణలు ఇచ్చారు. శ్రీ మొరార్జీ దేశాయ్ ఎడ్జెట్‌లో పి. డి. ఎస్ స్కీములను అన్నిప్రతిపక్షాలు విమర్శించాయి. వ్యతిరేకంగా ఓటు చేశాయి. కాని కమ్యూనిస్టుపార్టీ వర్గమాత్రం దేశరక్షణ పేర వ్యతిరేకించాలా వోటు చేయలేదు. వోటు చేయకుండా వూరుకుంది. ప్రజలను దెబ్బతీసే ఈ స్కీముల విషయంలో కాంగ్రెస్‌ను ప్రతిఘటించకుండా వూరుకుంది. ఇట్లాగే ఉత్తర ప్రదేశ్‌లో భూమిశిస్తును 25% పెంచినప్పుడు అక్కడి విధాన సభలోని ప్రతిపక్షాలన్నీ దాన్ని ప్రతిఘటిస్తే, యు. పి. శాసన సభలోని కమ్యూనిస్టులు ఆ పెంపుదలను వ్యతిరేకించలేదు. సమర్థించారు" అని చెప్పారు.

ఆయని ఇంకా ఇట్లా అన్నారు: మూడవ జనరల్ ఎన్నికల సమయంలో నేనే కమ్యూనిస్టుపార్టీ ఎన్నికలు, వచ్చినప్పుడు కమ్యూనిస్టుపార్టీ ఎటువంటి వోట్లు వెయ్యాలో, ఉపాయాలను అనుసరించేలో నిర్ణయించబడింది. ఆ జరిగిన నిర్ణయాలప్రకారం అధికారం విషయంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న గుత్తాధిపత్యాన్ని ప్రతిఘటించవలసివుంది. మిత వాదులమీద, అభివృద్ధినిరోధకులమీద, మత పక్షాలమీద, విచ్ఛిన్నశక్తులమీద తీవ్రమైన పోరాటాన్ని సాగించవలసివుంది. వామపక్ష ప్రజాస్వామ్యవాదులను బలపరచవలసివుంది. కాని కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి నాయకత్వం కాంగ్రెస్ గుత్తాధికారాన్ని బలహీనపరిచేందుకుగాని, దేశంలో వామపక్ష ప్రజాస్వామ్యశక్తులను బలపరిచేందుకుగాని ఎటువంటివి చేయలేదు."

మహారాష్ట్ర ముస్లిం నాయకుల ఆందోళన

బొంబాయి, మే 7: భారతదేశంలో కాశ్మీర్ చేరికను భద్రతామండలి ప్రస్తుత సమావేశంలో తిరుగతోడటానికి పాకిస్తాన్ సన్నాహాలు చేస్తున్నట్లు మహారాష్ట్రలోని ప్రముఖ ముస్లిం నాయకులు, శాసనసభ్యులు "తీవ్రమైన ఆందోళన" వ్యక్తం చేశారు.

పాకిస్తాన్ "అడుగుతున్న అట"ను బ్రిటన్, అమెరికాలు సమర్థించి, ప్రోత్సహిస్తున్నందుకు తమ "ఆగ్రహం" వ్యక్తంచేస్తూ వీరు భద్రతామండలి అధ్యక్షునకు, సభ్యులకు ఒక కేబిల్ పంపారు.

భారత్‌లో కాశ్మీర్ చేరిక సమస్య తిరుగతోడేసరికి భారతదేశం "పెట్టుకున్న రాతిమెట్ల అదరాళే దెబ్బతిని పోగల"నని కూడా వీరు స్పష్టం చేశారు.

కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజు రాక

మద్రాస్, మే 8: కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ ఇవాళ ఉదయం ఢిల్లీనుండి తిరిగి వచ్చారు.

పత్రికా ప్రతినిధులు వారిని కలుసుకొని షేక్ అబ్దుల్లాతో జరిపిన సంభాషణలు గూర్చి అడుగగా "కొత్తగా చర్చించింది ఏమీ లేదు అంతా పాతబోనివే" శ్రీ కామరాజు చెప్పారు.

శ్రీ కామరాజు 12 వ తేదీన బయలుదేరి బొంబాయి వెళతారు.

ఎయిర్ ఇండియా ఉద్యోగుల నిరాహార దీక్ష

బొంబాయి, మే 7: ఎయిర్–ఇండియా సంస్థలో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులు సస్పెండు కావడం (వచ్చిన దృష్టికి ప్రజల దృష్టికి తెచ్చేందుకుగాను నిరాహార దీక్ష మొదలైనారు. ఈ దీక్ష 48 గంటలపాటు సాగుతుంది.

కాంటి, మే 7 న 27 బుధవారం [illegible] 1 వ సమావేశం [illegible] వాయిదా వేయాలని ప్రతిపాదించి.

కెనెడీ నెవరు చంపారు?

అమెరికన్ రచయిత కొత్త సిద్ధాంతం

లండన్, మే 8: "కెనెడిని చంపిందెవరుకి ఈవారం ఇక్కడ కొత్తగా ప్రకటించబడిన ఒక పుస్తకానికి పెట్టబడిన శీర్షికయిది. లీహార్వే ఆస్వాల్డ్ హంతకుడనీ, తరువాత జాక్‌రూబీ తనని హత్యచేయటం కేవలం ఆకస్మికంగా జరిగిన విషయమని ప్రపంచంలోని స్వతంత్రంగా వ్యాపించి ఉన్న విశ్వాసాన్ని యీ పుస్తకం సవాలు చేస్తున్నది. ఇప్పుడు లభించిన సమస్త సమాచారాన్ని జరిగినదానినిగురించి వివిధవాదాల మధ్యగల వైరుధ్యాలను జాగ్రత్తగా పరిశీలించిన తరువాత, థామస్ బుచనన్ అనే యీ అమెరికన్ రచయిత, యీ హత్య ఒక వ్యక్తి చేసినవని కాదాలదని నిర్ధరించారు. దక్షిణ పక్షానికి చెందిన ఒక వర్గంవారి కుట్ర ఫలితమనీ యిందులో పోలీసు బలానికి చెందినవారు గూడా కొందరు ఉన్నారనీ శ్రీ బుచనన్ తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు: కనీసం ఏడుగురు వ్యక్తులైనా యీ కుట్రలో ప్రత్యక్ష సంబంధం కలిగిఉన్నట్లు, ఆయన తన గ్రంథంలో సూచించారు. హత్యఅనంతరం నిజాన్ని అణచివేయటానికి సహాయపడినందువల్ల చాలమంది యీ చర్యకు ఉపకరణాలుగా పనిచేసినట్లు అయిందని ఈయన వ్యక్తంచేశారు కెనెడీని చంపినదెవరే 'నది కనిపెట్టటానికి అధ్యక్షుడు జాన్సన్ నియమించిన ఉన్నతాధికారసంఘం, శ్రీ బుచనన్ నిర్ణయాలను విస్మరించదనే ఆశించవచ్చు.

సమితి కార్యదర్శికి జాతీయ ముస్లింల కేబిల్

అలీగర్, మే 7: కాశ్మీర్ సమస్యపై భద్రతామండలిలో జరుగుతున్న బహిరంగ చర్చల మూలంగా, భారతదేశంలోని అల్పసంఖ్యాక వర్గాలవారికి "విపరీతమైన సహనం" కలుగుతోందని తెల్పుతూ దేశంలోని కొందరు ప్రముఖ ముస్లిం నాయకులు సమితి కార్యదర్శికి ఒక కేబిల్ పంపారు.

ఈ కేబిల్ పంపినవారిలో చత్తారీ నవాబు అహమ్మద్ సంగాద్‌ఖాన్, అలిఖాన్ ముస్లిం విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ బదుర్–ఉద్దీన్ తాయ్‌బ్జీ మొదలైనవారు ఉన్నారు.

"భారతదేశంలోని 5 కోట్ల మంది ముస్లింలు తమ స్వదేశంలో శాంతియుతంగా జీవించాలని వాంఛిస్తున్నారు. కాశ్మీర్ సమస్యపై భారత ప్రభుత్వం విధానాన్ని వారు పూర్తిగా బలపరుస్తున్నారు. ఈ సమస్యను భద్రతామండలిలో ప్రస్తావించటం నిరర్థకం" అని వారు వివరించారు.

బి. సి. రాయ్ పేరిట జాతీయ బహుమతి

భారత వైద్యసంఘం నిర్ణయం: బహుమతి పథకం వివరాలు

న్యూఢిల్లీ, మే 8: పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి కీ॥ శే॥ బిధాన్ చంద్రరాయ్ సంస్మరణార్థం ఒక జాతీయ బహుమతిని ప్రవేశపెట్టడానికి భారత వైద్యసంఘం నిశ్చయించింది.

వైద్యసంఘాన్ని శ్రీ రాయ్ వెలికొల్పారు, సంఘానికి ఎన్నుకోబడిన మొట్టమొదట అధ్యక్షుడుకూడా ఆయనే.

డాక్టర్ రాయ్ ప్రముఖవైద్యుడు, గొప్ప విద్యావేత్త, గొప్ప పరిపాలకుడు, ప్రతిభావంతుడైన జాతీయనాయకుడు అని సంఘం కార్యవర్గం తన నిర్ణయాన్ని ప్రకటిస్తూ ఆయనకు జోహార్లు అర్పించింది.

ఈ ప్రాజెక్టును నిర్వహించటానికి ప్రధాని శ్రీ నెహ్రూ అధ్యక్షతన ఒక సంఘం ఏర్పాటు చేయబడింది. సంఘం సభ్యులలో కేంద్ర ఆహార, వ్యవసాయశాఖలు, దేశీయాంగశాఖ, ఆరోగ్యశాఖలమంత్రులు, వైద్య సంఘాధ్యక్షుడు ఉన్నారు.

ఈ బహుమతికి అభ్యర్థులను ఎన్నిక చేయటానికి వైద్యసంఘం సభ్యులనుండి తడవ తడవకు సెలక్షన్ కమిటీలు ఏర్పాటు చేయబడతాయి.

ఈ పథకంయొక్క ప్రాథమికలక్ష్యం వైద్యపరిశోధనలో అత్యుత్తమ ప్రతిభ చూపినవారిని, అత్యుత్తమ వైద్యసేవ చేసినవారిని గురించి సత్కరించటం, వైద్యశాస్త్రం కాక ఇతర శాస్త్రాలు, ఉత్తమ రాజకీయవేత్త, సాహిత్యం, వేదాంతశాస్త్రం, శిల్పాలకు ఈ బహుమతి పరిధిని విస్తరించవలసికూడా వైద్యసంఘం ఆశిస్తున్నది.

పథకం వివరాలు

వైద్యసంఘం ఆధ్వర్యంలో ఏటా ఒక వక్తృత్వపోటీ జరుపబడుతుంది. ఉపన్యాసం యివ్వటానికి ఎన్నుకునే వ్యక్తికి రు 1000 నుండి రు 1500 వరకు ఖరీదుచేసే స్వర్ణ పతకాన్నికాని, ఆ మొత్తానికి సమానమైన నగదు బహుమతినికాని యిస్తారు.

ఈ పథకంక్రింద శ్రీ రాయ్‌ను గూర్చి 'వార్షిక సావెనీరు' సంపుటాలనుకూడా ప్రచురించనున్నారు.

నిధులు లభ్యమైతే ఉత్తమ రాజకీయవేత్తకు శాస్త్రం, సాహిత్యం, వేదాంతశాస్త్రం, శిల్పం, వైద్యశాస్త్రరంగాలలో అత్యుత్తమ ప్రతిభ చూపిన వారికి నగదు బహుమతులను యివ్వాలనుకుంటున్నారు.

ఈ బహుమతుల నిమిత్తం వైద్యసంఘం (పభుత్వం, ప్రయివేటు వ్యక్తుల విరాళాలతో రు 1 కోటినుండి రు 1½ కోట్లవరకు ఒక నిధిని సృష్టించాలనుకుంటున్నది. ఈ నిధిని 'భారత వైద్యసంఘం డాక్టర్ బి. సి. రాయ్ 'జాతీయ బహుమతి నిధి' అని పిలుస్తారు.

బస్సు కండక్టరు డ్రైవర్లకు బహుమతులు

వినయ విధేయతలకు

బొంబాయి, మే 8: ఉత్తమవంతమైన బొంబాయి పురపాలక రవాణాసంస్థలోని బస్సు కండక్టరు శ్రీ శాంతారాం అనంతనాయక్ దేశాయ్‌కి, డ్రైవర్ శ్రీ పి. శంకర్, కె. ఏ. ఆర్. మీనన్‌కు, (ప్రజలయందు ఎంతో 'వినయ విధేయతలుచూపి నడుచుకున్నందుకు' నిన్న రు 100 ల నగదు బహుమతి, ప్రశంసాపత్రాలు యివ్వబడినాయి.

నిన్న ఇక్కడ జరుపబడిన బహిరంగ కార్యక్రమంలో బొంబాయి రోటరీక్లబ్‌వారు ఈ బహుమతులను అందచేశారు.

కండక్టరు శ్రీ దేశాయ్ 11 సంవత్సరాల నుండి పనిచేస్తున్నాడు. అతనికి 28 సార్లు సత్ప్రవర్తనా బోనస్, ఒక రజతపతకం యివ్వబడినాయి.

డ్రైవరు శ్రీ మీనన్ ప్రమాదాలు లేకుండా నడిపినందుకు యిదే బోనస్‌ను 7 సార్లు మంచి డ్రైవింగు బోనస్‌ను 29 సార్లు నాలుగు బాడ్జీలను తెచ్చుకున్నారు.

కరుమారియమ్మ ఆలయం

1957 జూన్ 2న స్వల్పవ్యయముతో ప్రారంభింపబడిన తిరువేర్కాడులో నుండు శ్రీదేవి కరుమారియమ్మవారి దేవాలయ రాజగోపుర నిర్మాణము ఇప్పటికిముగిసినదని తెలియజేయుటకు సంతసించుచున్నాము. రాజగోపుర ధ్వజ స్తంభ మహా కుంభాభిషేకము వచ్చే జూన్ 19 శుక్రవారము నాడు జరుప వలయునని నిశ్చయింపబడినది. గోపుర నిర్మాణ కార్యక్రమము పూర్తియై గోడలపై చిత్రము చిత్రించుట, ధ్వజ స్తంభమునకు రాగి రేకులు తొడుగుట రాజగోపురముపై కలశములను స్థాపించుట (ప్రస్తుతము శీఘ్రగతి జరుగుచున్నది.

1941లో దేవీ ఉపాసకులగు శ్రీ నటేశ స్వాములవారు ఒక పుట్టవర్ణ ప్రాకు నాగుబాము ఆకృతిలో ఉన్న శ్రీ దేవిని దర్శించిరి. పిదప శ్రీ స్వాములవారు దేవి అజ్ఞానుసారము దేవి తనకు ప్రత్యక్షమైన చోటనే ఎట్టి ధన సహాయము లేక ఇప్పటి దేవాలయమును నిర్మింప నిశ్చయించిరి. ప్రజల ధన సహాయముచే శ్రీ స్వాములవారు తగ్గు స్థాయిలో ఇప్పటి దేవాలయమును శ్రీ దేవి కరుమారియమ్మ గర్భగృహమును, ప్రాకారములను, బలిపీఠమును, తక్కిన వానిని ఒక దాని వెనుక ఒక దానిని నిర్మించిరి. అప్పుడే వారు ఇప్పటికి ముగిసిన రాజగోపురమును నిర్మింప తలపెట్టిరి. రాజగోపురము అన్నిటికన్న చాల ముఖ్యమైనది. గోపురమునుండి దర్శించిన దేవుని పూజించిన ఫలము కలుగును. ఈ గోపురము లోపల నుండు దేవియొక్క చిన్నమ్మ వంటిది. ఉదాహర హృదయముతో దానము చేసిన ప్రజల సహకారము వలన ఈ రాజగోపురమును నాలు ద్వారములలో ఏడు కలశములలో శ్రీ నటేశ స్వాములవారు అనుకొనిన ప్రకారము నిర్మించి జరిగినది. రాజగోపురముపై చిత్రము చిత్రించుట, పురాణగాథలు చెక్కించుటకు ఖర్చులు మా అంచనా కన్న ప్రస్తుత అత్యవసర పరిస్థితులలో ఎక్కువ అగును. శ్రీ దేవి కరుమారియమ్మవారి భక్తులను, ఉదార హృదయులను ఇదులు ముందు ఇచ్చినట్లుగనే ఈ సత్కార్యమునకు ధారాళముగ సహాయము చేసి ఈ కార్యమును పూర్తి చేయుటకు నిర్వాహకులు విజ్ఞప్తి చేయుచున్నారు.

విజాతీయ సంపర్కం లేకుండా అభివృద్ధికి కార్యక్రమం

(ప్రణాళికా పద్ధతిలో సహకార యత్నం ఆవశ్యకత: మెహతా వివరణ

బొంబాయి, మే 8: విజాతీయ సంపర్కంఅంటూ ఆట్టే లేకుండా సర్వసమాజము తన అభివృద్ధికోసం ఒక శాస్త్రీయ చరణ విధానాన్ని నిర్ణయించుకోగల విధంగా (ప్రణాళికా పద్ధతిని సహకారి కృషిగా మార్చవలసిన, కొనసాగించవలసిన అవసరత వున్నదని (ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోక మెహతా ఇచ్చట ఉద్ఘాటించారు.

తాతావారు వెలిక్కొన్న సమాజశాస్త్ర పరిషత్తులో 24 వ స్వాతంత్ర్యదినం ఇనూగ్రా మోహతా ఒకానొక ఇట్లా అన్నారు: అభివృద్ధి వ్యవహారం అన్నది ఒకరిద్దరు తెలివికల విదేశీయులైనవారు కార్యాన్ని నిర్వహించగల పనికాదు. సమాజంలో (ప్రతి ఒక్కవర్గంలోను అభివృద్ధిగురించిన ఆసక్తి ఒక జబ్బు విధంగా వ్యాపించేట్లు చెయ్యడం అత్యావశ్యకమైన కార్యం.

"పక్షే 10 ఏళ్లుదాటక్కి క్షామకాలం అని చెప్పనసేనివుంటుంది. ముందుతరాలవారి భవిష్యత్తుకోసం పునాదులు వేయడం నిమిత్తం ఈ తరంవారు చేయవలసిన త్యాగము చేయవలసిన కృషి అపారమైనట్టి విగా వుంటాయి.

"(ప్రణాళికావర్తదిద్వారా ఒక దేశం అభివృద్ధిచెందాలంటే, సమాజంలోవున్న ఆర్థిక భారతమ్యాలను చక్కబెట్టవలసిన అవసరం వుంది. ఈ అసమానత్వాన్నిగురించి మనం ఎప్పుడూ జాగూకులమై వుండవలసి వుంటుంది. లేకపోతేఅసమానత్వం అనేదాటుకు మధ్యచేరి, పొయకుపోతుంది.

"దేశంలో ఇప్పుడు సమాజంలో అన్నివిధాలుగాను వైరుధ్యాలు పనున్నాయి. ఈవైరుధ్యాలు వేగంగా పనున్నాయి. ధనికాదేశాలతో ఇవి పూర్తిగా సాధించబడినాయి. ఆ దేశాలు ఒక శతాబ్దంమీద సాధించినమార్పులను మనం ఒకటిరెండు దశాబ్దాలలో సాధిస్తున్నాము. ఇందువల్ల కొన్నిబాధలు కలుగుతున్నాయి సామాజిక శాస్త్రజ్ఞులు ఈ బాధలు కల్గేటట్లు చేసి పట్టి, వాటి నివారణకు మార్గాలను సూచిస్తూ వుండాలి"

'లండన్‌లో ఏ వ్యాపారంతో నాకు సంబంధంలేదు'

టి. టి. కే. ఖండన

న్యూఢిల్లీ, మే 8: "లండన్‌లో ఎవరి లోనూ నాకు సంబంధం, ఏ వ్యాపారంలోనూ నాకు (ప్రమేయం లేదు, ఏ కంపెనీలోనూ నాకు వాటా లేదు" అని ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఇవాళ రాజ్యసభలో ఖండించారు.

నిన్నపత్రికలకు సంబంధించిన బిల్లులపై చర్చ సందర్భంలో భూపేష్‌గుప్త చేసిన కొన్ని ఆరోపణలకు శ్రీ టి. టి. కె. ఈ సమాధానమిస్తూ, శ్రీ భూపేష్ గుప్తా ఈ ఆరోపణను ఉపసంహరించుకోవాలి లేదా దుష్ప్రచారంలో ఇది ఒకభాగం అని నేను అంటే సహించి వూరుకోవాలి" అన్నారు.

"నేను ఉపసంహరించుకునేదేలేదు. ఆరోపణను సమర్థిస్తున్నాను. నీ కార్యాన్ని చేయి చదివి సిద్ధాంతం" అని భూపేష్‌గుప్త ఎదురు జవాబిచ్చారు.

కాశ్మీర్ భవిష్యత్తు

రాజ్యసభలో ప్రశ్నలపరంపర

న్యూఢిల్లీ, మే 8: కాశ్మీర్ విషయంపై భద్రతామండలిలో జరిగే చర్చలో పాల్గొనేందుకు షేక్ అబ్దుల్లా వెళ్లుతాడనే (ప్రకటన (ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో ఖండితంగా చెప్పారు. పార్లమెంటుకు చెప్పకుండా కాశ్మీర్‌పై ఏ నిర్ణయమూ జరగదని హామీ ఇచ్చారు:

శ్రీ భూపేష్‌గుప్త మాట్లాడుతూ, పార్లమెంటుకు తెలియజెప్పకుండా ఏమీ చేయనని (ప్రధాని ఇచ్చిన హామీని తాను విశ్వసిస్తానని, అయితే ఈ వ్యవహారం అంతా తిరిగి కలగాపులగం చేయబడుతున్నట్లు తోస్తున్నదని అన్నారు.

పార్లమెంటు మధ్యవోటులో కాశ్మీర్‌కు స్వయం నిర్ణయాధికారం (పసాదించి ఒడుదుడుకవున్న మాటలు బయిస్తున్నాయి. మన రాజ్యాంగంలో అందుకు అవకాశం ఎక్కడ లేదు. ఇటువంటి మాటలను ఎందుకు మాట్లాడ మన్నారో తెలియకుండా వుంది. షేక్ అబ్దుల్లాతో సాగుతున్న మంతనాల వెనుక మన దేశంమీద అమెరికా బ్రిటన్‌లు సాగిస్తున్న రహస్యపుకుట్ర కన్పిస్తున్నది" అన్నారు.

దేశంలోని ఒక వ్యక్తి, దౌత్యప్రతినిధి ఆధ్వర్యం చేసుకొని ఇంకో దేశంతో మంతనాలు సాగించడానికి ముందుకు రావడం, అటువంటి పార్కు ఏ వ్యక్తికైనా వుండటం అంటూ వున్నదా అని శ్రీ గుప్త ప్రశ్నించారు.

"భారత పౌరుడైన ఎవ్వడికైనా, కాశ్మీర్ భారతదేశంలో వుండాలా, వద్దా? భారతదేశ సార్వభౌమాధికారం రహితం అయిపోయే విధంగా కాశ్మీర్ (ప్రతిపత్తిని మార్చాలా?– మొదలైన విషయాలనుగూర్చి చర్చించేందుకు ఇతర దేశాలకుపోయే పక్కులేదు. ఆ దేశం పాకిస్తాన్ కావచ్చు. మరి ఇంకొకటి కావచ్చు, ఏవరికైనా ఇందునిమిత్తం విదేశాలకుపోయే పక్కులేదు" అన్నారు.

పాకిస్తాన్ అధ్యక్షునిలో ఉత్తర (ప్రత్యుత్తరాలు జరపడం మర్యాదకాని, పరమ అన్యాయం అక్రమము అని, అది పనికిరాదని ఎవరైనా అబ్దుల్లాకు చెప్పారా? అని శ్రీ గుప్త (ప్రశ్నించారు.

"(ప్రధానమంత్రి ఈ మంతనాల సందర్భంలో వివిధ పార్టీలకు చెందిన (ప్రముఖులను విశ్వాసంలోకి తీసుకోవాలి. అప్పుడు ఈ వ్యవహారంలో జాతీయమైన ఒక విధానాన్ని అనుసరించడము, ఒక్కి జమ్మూ కాశ్మీర్‌లోదనే గాక, ఈ దేశం అంతటిపట్ల నిష్పక్షపాతో దుష్టమైన ఎత్తులు వేస్తున్నవారిని (ప్రతిఘటించడము సాధ్యం అవుతుంది" అన్నారు.

శ్రీ ఎ. ఎం. తారీఖ్ షేక్‌అబ్దుల్లా కాశ్మీర్ (ప్రధానిగా వున్నప్పుడు కాశ్మీర్ రాజ్యాంగరచితులుగా, భద్రతా మండలిలోనూ భారతదేశంలో చేరికను సమర్థిస్తూ చేసిన (ప్రసంగాలనుండి ఉదహరించారు. అటువంటి అబ్దుల్లా ఇప్పుడు కోరుతున్నదేమిటో (ప్రజకు తెలియజేయవలసిందని (ప్రధానిని కోరారు. ఇప్పుడు వాదాన్ని మార్చుకొనే టట్లయితే ఫలితం ఏమి వుండదు.

శ్రీ పి. ఎల్. కురీల్ (సోషలిస్టు) కాశ్మీర్‌పై భారత్‌విధానం మారరాదన్నారు. డాక్టర్ గోపాలసింగ్ (నామినేటెడ్) పరిస్థితి చాలా సున్నితంగా వున్నదనీ కనుక ఇప్పుడు (ప్రకటన నేయవలసిందని (ప్రధానిని అర్థిడి చేయటం భావ్యంకాదనీ అన్నారు.

జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి చెందిన శ్రీ ఘులాంనబీహమ్మద్, (కిష్ణదత్, ఆ రాష్ట్ర (ప్రజలు ఈ సంభాషణలు చూసి అయోమయావస్థలో పడుతున్నారనీ, కాశ్మీర్ చేరికకు భంగంకలుగదనే హామీ వారికి అధికారబద్ధత్వం లభించటం అవసరమనీ అన్నారు.

శ్రీ జి, మురహరి (సో) ఎటువంటి పరిష్కారం అయినా అది భారత్ పాకిస్తాన్ల సమస్య అన్నటికీ, సంబంధించి కాన్ఫెడరేషన్‌ను సాధ్యం చేసేదిగా వుండాలన్నారు. ఇటీవలి 'కాదు కాదు' అని కేకలు పెడుతూండగా, (ప్రస్తుత పరిస్థితిని తిరగదోసి మరే పరిష్కారమూ (ప్రజలకు అంగీకారంకాదని అయన అన్నారు.

శ్రీ (ప్రతాప హనుమఛాత్రి మృతి

గుంటూరు, మే 6: (ప్రఖ్యాత పాత్రికేయులు శ్రీ (ప్రతాప హనుమచ్ఛాస్త్రి (75) ఇక్కడ 'బాడీపేటలోని స్వామివారి మఠం' లో నివసిస్తున్నారు. వీరికి భార్యా పుత్రులు కలరు. (స్వ. వి.)

బందరు రేవు వృద్ధికి ఎక్కువ మొత్తం

4-వ (ప్రణాళికలో సాధ్యమని ముఖ్యమంత్రి హామీ: సహకారబ్యాంకు భవన (ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక (ప్రతినిధి) బందరు, మే 8:

"బందరు రేవు అభివృద్ధికి నాల్గవ (ప్రణాళికలో అధిక మొత్తము కేటాయించి (ప్రత్యేక కార్యక్రమము అమలు చేయ దలచినట్లు" ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు ఇక్కడి కృష్ణా కేంద్ర సహకార బ్యాంకు భవనమును (ప్రారంభిస్తూ హామీ ఇచ్చారు.

ఈ రేవు అభివృద్ధికి మూడవ (ప్రణాళికలో అంతగా పని జరుగకపోవడానికి కారణము రేవు అభివృద్ధికి ఈ (ప్రణాళికలో కేటాయింపు తక్కువగా వుండడమేనని, ఆ లోపాన్ని వచ్చే (ప్రణాళికలో తీర్చదలచామని అయన అన్నారు.

రైతులకు, సంఘంలోని బలహీనులకు సహాయం చేసేందుకు రాష్ట్రంలోని సహకార బ్యాంకులు తమ డిపాజిట సు పెంపొందించుకోవాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తిచేశారు. సన్నకారురైతులకు వడ్డీలేకుండా అప్పుగా ఇవ్వడానికి ఈ ఏడు రు 50 లక్షలు కేటాయించామని ఈ మొత్తమును ఆచే ఏడాదికి కోటి రూపాయలు చేయాలనే అభిప్రాయ మున్నట్లుకూడా ముఖ్యమంత్రి వెల్లడించారు. (ప్రజలకు సహకార రంగము పట్ల విశ్వాసాన్ని కలుగచేయాలంటూ ఇది ఏ కొద్దిమందికి మాత్రమే చేస్తున్నదిగాదని అందువలన సహకార సంఘములో చేరదలచిన ఎవరినికూడా అడ్డుపెట్టడానికి వీలులేకుండా కొత్త చట్టములో నిబంధనలు ఏర్పాటు చేశామనిఆయన తెలిపారు.

సభకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించగా, బ్యాంకును వెలిక్కొల్పిన నాటినుండి చరిత్రను వివరించారు.

"పరిశ్రమలు వెలిక్కొల్పడానికి ముందుకు రావాలని (ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ ఇది ఏ ఒక్కరికో సాధ్యముగాకపోతే కొంతమందికలిసి ఏర్పాటుచేయవచ్చునని అల్లూరి (ప్రయత్నానికి (ప్రభుత్వము ఎంతో (ప్రోత్సాహము ఇస్తుందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చెప్పారు,

బ్యాంకు అధ్యక్షులు శ్రీ పోలవరపు నాగేశ్వరరావు స్వాగతవచనము సమర్పించారు.

ఆరోగ్యశాఖామంత్రి శ్రీ వె. శివరావు (ప్రసాద్, బ్యాంకు ఉపాధ్యక్షులుగా పనిచేసి ఇటీవలచే మరణించిన శ్రీ వీరవనేని బసవయ్య చౌదరి చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

నూతన భవనానికి కీ. శే. కొల్లిపర వెంకట రమణయ్యనాయుడుగారి పేరుపెట్టారు.

కార్యదర్శి శ్రీ శ్రీధరం మాట్లాడుతూ గత వారంలోజరిగిన బ్యాంకు అదనముగా రు 260 వేల డిపాజిట్లను సేకరించినట్లు తెలిపారు.

నైరృతి ఆఫ్రికా సమస్య

భద్రతామండలి పరిశీలించాలని సూచన

ఐక్యరాజ్య సమితి, మే 7: నైరుతి ఆఫ్రికా సమస్యను భద్రతామండలి పరిశీలించాలని నేడు సమితి నిర్వహణ ప్రతినిధి బ్రాలూకు వలనవాద వ్యవహారాల (ప్రత్యేక సంఘ సమావేశంలో కాంబోడియా సూచించింది.

నిర్వహణప్రతినిధి గతంలో చేసిన తీర్మానాలను అమలు జరిపేందుకు సమితిలో సభ్యత్వంకల రాజ్యాలన్నీ చర్యలు తీసుకోవాలని ఈ సంఘం సిఫార్సు చెయ్యాలనికూడా కాంబోడియా (ప్రతినిధి శ్రీ ఓయన్ సామ్‌సన్ సూచించారు.

నానారాజ్యసమితి ఇచ్చిన ఆదేశాన్ని అనుసరించి ఆ (ప్రాంతాన్ని పరిపాలిస్తున్న దక్షిణాఫ్రికా అక్కడ అనుసరిస్తున్న విధానాల దుష్ఫ్యాయ. ఆ దేశానికి సూచన, ఆయుధాలు సరఫరా చెయ్యకుండా ఆంక్ష విధించాలంటూ చేసిన తీర్మానాన్ని ఈ సందర్భంలో అయన (ప్రత్యేకంగా (ప్రస్తావించారు. ఆ (ప్రాంతం వ్యవహారాలలో జోక్యం కలిగించుకునేహక్కును సమితికి దక్షిణాఫ్రికా నిరాకరించింది. (ప్రస్తుత చర్చలో పాల్గొనవలసిందంటూ వచ్చిన ఆహ్వానాన్ని తిరస్కరించింది.

నైరుతిఆఫ్రికా (ప్రజలకు స్వయం నిర్ణయక హక్కు లభించేసే ఏ చర్యనైనా సరే సమర్థించిందానికి కాంబోడియా సిద్ధంగా ఉన్నదని శ్రీ సామ్ అన్నారు.

మధ్యప్రాచ్యంలో బ్రిటిష్ విధానం

లండన్, మే 7: మధ్యప్రాచ్యంలో అనుసరించతగు విధానాలను గురించి తనకు, అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్‌కు మధ్య జరిగిన మంతనాలవల్ల తమ ఇద్దరిమధ్య ఏకీభావం కుదిరిందని బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ బట్లర్ నేడు ఇచ్చట పేర్కొన్నారు.

వాషింగ్టన్, టోక్యో, మనిలా, మొదలైన రాజధానులను చూసుకొని శ్రీ బట్లర్ నేడు తిరిగివచ్చారు. ఈ పర్యటనలో పత్రికా విలేఖరులతో గోష్ఠి జరుపుతూ తాను అమెరికాను ఈబిల్లుపై అర్థికపరంగా ఏర్పించవలసిందిగా కోరిందని బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ బట్లర్ నేడు ఇచ్చట పేర్కొన్నారు.

అయన ఇంకా ఇట్లా అన్నారు: అధ్యక్షుడు శ్రీ నాసర్‌లో తగాదా పడటంగాని పోరాటం తెచ్చిపెట్టుకోడంగాని బ్రిటిష్ విధానంకాదు. మధ్యప్రాచ్యంలో బ్రిటన్‌కు వున్న ఆసక్తులు మొదలైన వాటిని రక్షించుకోవడం, ఇతరులు వాటిని ఏమీచేయకుండా చూడటమే బ్రిటన్ లక్ష్యం. ఇందుకుగాను ఈబిల్లుమీద ఆర్థిక ఆంక్షలు విధించవలసిందిగా బ్రిటన్ అమెరికాను కోరిపుండదేదు.

సుగంధ సమ్మేళన ★ సుపూర్వక మనోల్లాసిని
సంధ్యా పూస్ వత్తులను వాడండి
B. [illegible] & బ్రదర్స్ హోల్‌సేల్ స్టాకిస్ట్స్, బెంగళూరు 2



పూర్వ భాగము

ప్రథమ ఖండము

గత ఆదివారం తరవాయి

ప్రభాకరదేవు డంతట ఛాయాదేవి వైపు చూచి 'నీవు మన బిడ్డలందరి యెడల సమాన వాత్సల్యంతో వ్యవహరించక కేవలం పక్షపాత దృష్టితో ప్రవర్తిస్తున్నావే! దీని కేమి కారణము?' అని ప్రశ్నించాడు. ఆమె దానికి తిన్నగా సమాధానం చెప్పక అస్తవ్యస్తంగా బదులు పలికి నీళ్లు నమిలినది. దానిపై సూర్యదేవుడు భగ్నమని మండిపడి 'యథార్థం వక్కాణించకపోయిన యెడల దారుణ శాపాగ్నిజ్వాలలో నిన్నిప్పుడే భస్మరాశిగా మార్చివేయగలను సుమా!' అని గొంతెత్తి గర్జించాడు. ఛాయ ఆ ధోరణి కెంతో భీతిల్లి సంజ్ఞ పుత్రాంతం యథాతథంగా పూసగుచ్చినట్టు ఏకరువు పెట్టినది.

ఆతడా గాథ ఆలకించి సంతలోనే మరింతగా ప్రజ్వలించి వెనువెంటనే విశ్వకర్మ సన్నిధికి తరలిపోయినాడు. అత డాతని తీవ్ర క్రోధ వైఖరి గ్రహించుకొని యోగదృష్టి వల్ల కుమార్తె అల్లుని సన్నిధికి మరలిపోలేదని ఆకళించుకొని చల్లని ప్రియోక్తులతో ఆతని క్రోధాగ్నిజ్వాల శాంతింపజేసి బ్రతిమాలుకొన్నాడు.

'లోకపూజ్యా! సంజ్ఞ నీ దుస్సహ తేజోజ్వాల భరించలేక నీ ఆకృతి కొకింత ప్రసన్నత్వం సమకూరవలెనన్న భావనతో సమాగమ కాంక్షతో నిశ్చల తపోనిష్ఠ అవలంబించినది. అనుకూలమయిన మనోజ్ఞ రూపంతో ఇప్పటికయినా ఆ సాధ్వి నానందింపజేయవలదా? నీ మహిమ ఇట్టిదని అభివర్ణించగలవా రెవ్వరున్నారు? అది అత్యద్భుతము! లోకాతీతము! ఒకింతక నా కనుమతి కటాక్షించిన యెడల విచిత్రమయిన ఉపాయంతో నీ మూర్తి కెంతో సౌమ్యత్వం కలిగించగలను.'

భాస్కరదేవు డా ప్రార్థన కంగీకరించిన పిదప తన్నిష్ట ఆతని నొక తరిమెనపై అమర్చి దుస్సహమైన తేజస్సు దుళ్లిపోవునట్లుగా చేసి సముచితమయిన సౌమ్య స్వరూపం కలిగినాడు. ఆ ప్రకారంగా నూతన స్వరూపం స్వీకరించిన ప్రభాకర దేవుడు మామ అనుమతి స్వీకరించి యోగదృష్టివల్ల తన పత్ని సంజ్ఞ పరిస్థితి గ్రహించి తా నదేవిధంగా అశ్వరూపం ధరించి అచ్చటికి పోయి అల్లనల్లన సమీపించాడు. అయితే ఆడుగుర్రం రూపు ధరించిన సంజ్ఞ ఆత డెవ్వడో అన్య పురుషుడన్న భావనతో పిరుదులు వంచి సంకోచించినది. అయితే ఆ సమయంలో వారి నాసికాపుటాలు రెండు ఒండొంటితో మేళవించినందువల్ల నాసత్యులన్న వేరొక నామధేయంతో విశ్వవిఖ్యాతులయిన అశ్వినీదేవత లావిర్భవించారు.

ఆదిత్యదేవు డంతట తన తురంగమరూపం విసర్జించి స్వస్వరూపంతో ఇల్లాలి కెంతో ఉల్లాసం కలిగించాడు. సంజ్ఞ వెనువెంటనే ఆడుగుర్రం రూపు విడిచిపెట్టి నిజస్వరూపంతో భర్తతో కలిసి అభీష్ట భోగానుభవించినది. అటుపిమ్మట వివస్వంతుడు తన పెద్ద కొడుకు వైవస్వతునికి సప్తమ మన్వంతరాధిపత్యం ప్రసాదించాడు. యముడు తన అతిలోక ధర్మాధిక్యంవల్ల ధర్మరాజన్న సుప్రసిద్ధ నామధేయంతో ప్రపంచ ప్రఖ్యాతు డయినాడు. సావర్ణ డిక భవిష్యత్కాలంలో ఎనిమిదవ మన్వంతరంలో ప్రజాపతి కాగలవాడై మేరు శిఖరంలో మహనీయ తపోనిష్ఠ స్వీకరించాడు. శనైశ్చరుడు గ్రహోపరి విశాల మార్గంలో తన నెల వేర్పరచుకొన్నాడు. యమున మహానది అయి పరమ పావన స్వరూపంతో ధారుణిపై ప్రవహించినది. ఇక తపతి సంవరణుడన్న భూజానికి పత్ని అయి భారతవంశ కర్తలయిన కుమార కుల జనయిత్రి అయినది. అశ్వినీ దేవత లమరులకు భిషగ్వరులై మహనీయు విద్యాధరిష్ఠు లయినారు. ఇక దేవతిల్పిత్వష్ట తాను తరిగిన సూర్యుని తేజః శకలాల రాశితో బ్రహ్మదేవుని కతృద్భుతమయిన విమానము, హరి కొక చక్రము, పాలాక్షుని కొక భీకరశూలము నిర్మించి ప్రగాఢ భక్తితో సమర్పించాడు. అత్యద్భుతమయిన ఈ పుణ్యగాథ వినినా, ఆకర్ణించినా దీర్ఘాయుర్దాయంతోబా టఖండైశ్వర్యము, సుసంతతి తప్పక సంప్రాప్తించగలవు.

ప్రథమ ఖండము సమాప్తము

ద్వితీయ ఖండము

ఆవిధంగా ప్రసంగించిన పిదప తిరిగి వైశంపాయను డీ ప్రకారంగా హరివంశ గాథ విస్తరించాడు. జనమేజయ మహారాజా! ఆ వైవస్వత మనువునకు ఇక్ష్వాకువు, నాభాగుడు ధృష్టుడు, శర్యాతి, అరిష్యుడు, ప్రాంశువు, అరిష్టుడు, కరూషుడు, పృషధ్రుడు అని తొమ్మండుగురు తనూజలు జన్మించారు. వా రందరు జన్మించక మునుపు వైవస్వత మనువు, నంతానార్థమై పుత్రకామేష్టి శాస్త్రోక్త పద్ధతిలో నిర్వర్తించి మిత్రావరుణులన్న దేవతల నుద్దేశించి అగ్నిహోత్రజ్వాలలో ఒక పుణ్యాహుతి సమర్పించాడు. మరు క్షణంలోనే ఆ కీలలో నుండి దివ్యాంబరాలతో ఆభరణాలతో తరళమూర్తి ప్రమోజ్జాకృతి ఒక కన్యకామణి ప్రాదుర్భవించినది. వె వస్వతు డంతట ఆ సుందరివనికి ఇల అన్న పేరుపెట్టి ఎంతో వాత్సల్యంతో 'అమ్మా! ఇచ్చటికి రావలసినది.' అని ఆహ్వానించాడు.

ఆపైన ఆ రుచిరాంగి ఆతనివైపు చూచి 'పుణ్యమూర్తీ! నేను మిత్రావరుణుల అంశంవల్ల ప్రాదుర్భవించినదానను. కనక వారి సన్నిధికే పోగలను. ఇది నా పరమ ధర్మము'. అని పలికి అదే క్షణంలో వారి సన్నిధికి పోయి 'మహనీయులారా! నేను మీ అంశంవల్ల సముద్భవించిన దానను. కనక మరి నా కర్తవ్య మేమో ఆనతీయవలసినది.' అని వేడుకొన్నది. మిత్రావరుణులా తరుణి అడకువ కెంతో ఆనందించి 'తల్లీ! నీ వెంతో ధర్మాత్మురాలవు! ఇంతటి బుద్ధి ప్రాభవము, సత్యానురక్తి, అడకువ లోకంలో శేషించిన కన్యకలం దెవ్వరి యందు కానరావు! నీ ఈ నడవడిక మా కమందానందం కలిగించినది. ఇక మా కిరువురికి నీవు తనూజవు కాగలవు! ఇటుపిమ్మట నీవు మనుకులం పెంపొందింపజేయగల పుత్రుడవుగా మారిపోగలవు! నీ కప్పుడు సుద్యుమ్నుడన్న సుప్రసిద్ధ నామధేయు మేర్పడగలదు. ఆ పురుషత్వంలో నీకు పరమధర్మ తత్పరత, లోక ప్రియత్వము, మహనీయ కీర్తి, సమృద్ధ పౌత్రాజ్యము సంప్రాప్తించగలవు. మరి ఆలసించక ఆ వైవస్వత మనువును సందర్శించవలసినది' అని హితోపదేశం ప్రసాదించాడు. ఆమె దాని కంగీకరించి వైవస్వతుని సన్నిధికి తరలిపోయినది. ఆ సమయంలో మార్గ మధ్యంలో మిక్కిలి చక్కనివాడు చంద్రుని కుమారుడు బుధుడా సుందరాంగిని కామించి అభీష్టభోగా లనుభవించాడు. వారి సాంగత్యంవల్ల ఐలుడయిన పురూరువు దుదయించి చంద్రవంశం సంవర్ధకు డయినాడు.

ఇల అంతట పురుషుడై సుద్యుమ్నుడన్న నామధేయంతో విశాల సామ్రాజ్యంతో సుప్రసిద్ధురాలై ధర్మ పద్ధతి కావంతయినా పోని కలగనియక అఖండ ధరణీ సామ్రాజ్యం పరిపాలించినది. ఆ సుద్యుమ్నునికి ఉత్కలుడు, వినతాశ్వుడు, గయుడు అన్న కుమారుల ముగ్గురు జన్మించారు. వారిలో ఉత్కలుడు దుత్తరదేశాని కధీశ్వరు డయినాడు. వినతాశ్వుడు పశ్చిమరాజ్యాని కధినాయకు డయినాడు. గయుడు పూర్వ దిశతో గల గయా ప్రదేశానికి ప్రభువయినాడు. వైవస్వత మనువు లోకంలో సర్వత్ర ధర్మం ప్రతిష్ఠించి మార్తాండ లోకం చేరుకొన్న పిదప ఇక్ష్వాకువు మధ్యమదేశం సమస్తము న్యాయ్య మార్గంలో పరిపాలించాడు. సుద్యుమ్నుడు సనిష్ఠుని అనుమతి ప్రకారం ప్రతిష్ఠానపురంలో పట్టాభిషిక్తుడై చిరకాలం పరిపాలించి తాను మహిళగా ఉన్నప్పు డుద్భవించిన పురూరవునికి తన సామ్రాజ్యం సమర్పించి తీవ్ర తపశ్చర్యకై అరణ్య మధ్యంలో ప్రవేశించాడు.

ఇక ఇక్ష్వాకుని ఎనమండుగురు తమ్ములలోను అరిష్యునికి కుమారులు నూరుగురు జన్మించారు. వా భానునికి అంబరీషుడన్న తనయు డొక డుద్భవించాడు. ధృష్టునికి ధార్మిష్ఠులన్న కొడుకులు పలువురు జన్మించారు. శర్యాతికి ఆనర్తుడన్న కుమారుడు, సుకన్య అన్న కుమార్తె ప్రభవించారు. ఆమె భార్య వధ్యవనునికి భార్య అయి మహాపతివ్రత అన్న గొప్ప విఖ్యాతి గడించుకొన్నది. ఇక ఆనర్తుడు ఆనర్తదేశంలో కుశస్థలీ నగరం రాజధానిగా చిరకాలం రాజ్యం పరిపాలించాడు.

రైవతుని రేవతీప్రదానము

ఆతనికి రేవతుడన్న తనూజు డుద్భవించాడు. ఆ నృపతికి నూరుగురు కుమారులు జన్మించారు. వారిలో జ్యేష్ఠుడు రైవతుడు. ఆతని కే కకుద్మి అన్న వేరొక పే రేర్పడినది. ఆ కుద్మి ఒక్కసారి తన కుమార్తె రేవతిని వెంటబెట్టుకొని తన అపార ఐశ్వర్యంవల్ల లభించిన సిద్ధగమనంతో బ్రహ్మలోకం కార్యార్థమై ప్రయాణించాడు.

అయితే ఆ రైవతుడు పరమేష్ఠి శాలువకూటంలో ప్రవేశించిన సమయంలో ఆ మహనీయు డొక్క నిమిషంపాటు సంగీతగోష్ఠిలో పాల్గొనవలసి వచ్చినది. అప్పటి కప్పుడే మానవలోకంలో కొన్ని యుగా లతిక్రమించినవి. కకుద్మి తన కార్యం ముగించుకొని తిరిగి తనదేశం చేరుకొని పరమాశ్చర్య నిశ్చేష్టుడయినాడు! అతని రాజధాని కుశస్థలి ద్వారవతిగా మారినది! వృష్ణి భోజ వంశములు శ్రీకృష్ణదేవుడు రాజుగా ఆ మహా నగరిలో నివసిల్లుతున్నారు. ఆ తడక చేయనిగన చేది రేక తన కుమార్తె రేవతిని బలరాముని కిచ్చి వివాహోత్సవం జరిపి తపశ్చర్యకై మేరుగిరికి తరలిపోయినాడు.

ఆకలి, దప్పిళ, అలత, నుడిసిన, లోనము, కాలగుణాలు ఆదిగా గల దోషాలేవీ వచ్చనివి లోకంలో పాడుచూపజాలవు! అందువల్లనే కకుద్మికిగాని ఆతని తనూజ రేవతికి గాని రవంతయినా యుగయుగాల కాల పరిణామం పొకలేదు. ఆ మహీపతి బ్రహ్మలోకంలో ఉన్నప్పుడు ఆతని తమ్ములు తొంబదిపై తొమ్మండుగురు ఏకీభవించి కుశస్థలీ రాజ్యం సంరక్షిస్తున్న సమయంలో పరమ భయంకరులయిన రాక్షసులు మూకలు మూకలుగా వచ్చి పడి ఆ నగరం దోచుకొన్నారు. కకుద్మి సహోదరులు వారి నెదుర్కొనలేక భయాందోళితులై నలువైపుల చెదిరిపోయి కారడవులలో దాగుకొని ప్రాణాలు దక్కించుకొన్నారు. కకుద్మికి పురుష సంతతి కలగలేదు. కాని మిగిలినవారి కనేకులు కుమారు లుదయించారు. వా రందరు శర్యాతులన్న నామధేయాలతో మహోన్నత్రియులకే పరమపూజ్య లయినారు.

ఇక ఇక్ష్వాకుని సహోదరుడయిన నా భాగుని కులంలో జన్మించినవా రన్ని వర్ణాల వారిలోను కలిసిపోయి కేవలం నామమాత్రావశిష్టు లయినారు. ఇక అరిష్టుని కిద్దరు కొడుకులు కలిగినా వారు వైశ్యులలో కలిసిపోయినారు. కరూషుని కుమారులు కారూషులన్న ప్రసిద్ధితో వేరువేరు రాజవంశాల కాదిపురుషులయినారు. పృషధ్రుడు గురువర్యుని హోమధేనువు నపహరించి ఆతని శాపం వల్ల శూద్రు డయినాడు. ప్రాంశుని కొకే ఒక కుమారు డుదయించాడు. ఇక్ష్వాకు సహోదరుల వృత్తాంతం సంగ్రహంగా, నీ విప్పుడాలకించి ఉన్నావు.

ఇక ఆ ఇక్ష్వాకుని పుణ్యగాథ వివరిస్తున్నాను. ఆలకించవలసినది. ఆత డతిలోక పరాక్రమంతో భూమిపతుల నందరిని లోబరుచుకొని అయోధ్య రాజధానిగా చిరకాలం మహీ సామ్రాజ్యం పరిపాలించాడు. ఆ పరాక్రమశాలికి వికుక్షి మొదలుగాగల నూరుగురు తనూజు లుద్భవించారు. శకుని మొదలయిన తక్కిన కుమారులు పూర్వోత్తర పశ్చిమ దేశాల కధినాథు లయినారు. ఆ వికుక్షి తండ్రి ఆచరిస్తున్న పిత్రుకార్య నిర్వహణార్థమై అడవిలో కుందేలు నొకదానిని పట్టుకొన్నాడు. కాని విపరీతమయిన ఆకలి భరించలేక దానిని మాంసం కొంత భక్షించాడు. అందువల్ల ఆతనికి శశాదుడన్న పే రేర్పడినది. అడవిలో నుండి మరలిపోయిన పిమ్మట గురువు వసిష్ఠుని ఆజ్ఞపై తండ్రి ఆతని నింటినుండి తొలగిపొమ్మని ఆదేశించి పరిత్యజించాడు. కాని, ఆతని అనంతరం వసిష్ఠుడే శశాదునికి అయోధ్యాధిపతిగా పట్టాభిషేకం నిర్వర్తించాడు.

ఆ వికుక్షికి కకుత్స్థ కుమారు డుదయించాడు. ఆ మహనీయుని వల్లనే ఆతని వంశస్థుల కందరికి కాకుత్స్థులన్న నామధేయ మేర్పడినది. ఆపైన క్రమశః ఆతనికి అనేనుడు, ఆతనికి పృథువు, ఆతనికి విష్టరాశ్వుడు, ఆతనికి ఆర్ద్రుడు ప్రాదుర్భవించారు, ఆ నరపతికి యువనాశ్వుడు డుద్భవించాడు. ఆతని తనూజుడయిన శ్రావస్తి శ్రావస్తి నగరం నిర్మించాడు. ఆతని కుమారుడు బృహదశ్వునికి కువలయాశ్వు డుదయించాడు. పుత్రులు పౌత్రులు కలిగిన పిదప తన రాజ్యం వారి కప్పగించి తీవ్ర తపస్సుపక్రమించవలెనని బృహదశ్వుడు నిశ్చయించుకొన్నాడు.

అటుపిమ్మట ఉదంకుడన్న బ్రహ్మర్షి ఆతని సన్నిధికి పోయి ఎంతో అలజడితో విన్నవించాడు.

'మహారాజా! మధుదానవుని కుమారుడు, దుంధువు మహా క్రూరుడు. ఆతడు నా ఆశ్రమం సమీపంలో సముద్రతీరంలో ఇసుకతిన్నెలో పెనుబిలంలో నిద్రించి ప్రతి సంవత్సరము ఒక్కొక్క నిట్టూరుపు విడిచిపెడుతున్నాడు. వెనువెంటనే పెంధూళితో పెద్ద పెద్ద మంటలు బయలుదేరి భూనభోంతరాళంలో అంతట కమ్ముకొంటున్నవి. అంతేకాదు. అరణ్యభూమి ఏడుమారులు గజగజ వణుకుతున్నది. ఇందువల్ల మాతోబాటు సమీపంలో నివసిస్తున్నవా రందరు మాటిమాటికి యమయాతనల పాలవుతున్నారు! కనక కరుణించి ముందా పాపిని సంహరించి అనంతరమే తపశ్చర్యకై అరణ్యంలో ప్రవేశించవలసినది. ఆ ఘోర దైత్యుని వధించవలెనని సంకల్పించిన వీరునికి తపశ్చేజశ్శక్తులను గ్రహించగలనని నారాయణదేవు డొకప్పుడు నాకు వాగ్దానం ప్రసాదించాడు. ఇంకొక్కమాట. నీవు తక్క వేరొక వీరు డెవ్వడు ఆ పాపిని సంహరించజాలడు. కనక సత్వరమే నా కోరిక నెరవేర్పవలసినది.'

బృహదశ్వుడా ప్రసంగం విని ఒకింతసేపాలోచించి 'మహర్షీ! శత్రు సన్నాహంతో తీవ్రంగా తపస్సాచరించవలెనని నిశ్చయించుకొన్నాను. మరి తిరిగి క్రౌర్యవృత్తి స్వీకరించగలనా? అయితే రాక్షసవధకై నే నొక గట్టి ఏర్పాటు చేయగలను.' అని పలికి పుత్రసహితుడయిన కువలయాశ్వునికా గొప్ప పని అప్పగించి ఉదంకుని అనుమతితో తపోవనిలో ప్రవేశించాడు. ఆ రాజకుమారు డంతట పుత్రులతో విజయప్రస్థానం ప్రారంభించి ఉదంకు మహర్షిని ముందుంచుకొని సముద్రతీర భూమిలో ప్రవేశించాడు. ఆపైన 'శతదుధుంధు దానవుని సంహరించి లోకా లన్నిటిలోను ధుంధుమారుడన్న ప్రఖ్యాతి గడించు గాక!' అన్న విజయాభినందన లొక్కమారుగా అమరుల నోళ్ల నుండి వెలువడి ఆకాశంలో నలుమూలల ప్రతిధ్వనించినది. ఎల్లెడల పుష్పవృష్టి కురిసినది. దుంధుభి ధ్వానాలతో దిగంతరాళం ప్రతిధ్వనించినది. ఋషీంద్రు డానందావేశంతో తలమునక లయినారు.

అంతలోనే శ్రీమన్నారాయణుని తేజోరాశి కువలయాశ్వునిలో ప్రవేశించి ఆతనిక పూర్వధైర్యోత్సాహాలు కలిగించినది. ఆ నరేశ్వరు డంతట కుమారులతో మున్ముందుకు సాగిపోయి వారిచే సముద్రతీరంలో గల ఇసుకతిన్నె లోతుగా తవ్వించి దాని లోలోపలి గుహాబిలంలో నిద్రిస్తున్న ధుంధుని కెంతో అలజడి కలిగించాడు. అంతలోనే ఆ దారుణ దానవుని నాసిక నుండి, నేత్రాల నుండి, నోటినుండి వెలువడిన భీకరాగ్నిజ్వాల లొక్కుమ్మడిగా కమ్ముకొని ముగ్గురిని తక్క నేషించిన కుశ, యాశ్వపుత్రుల నసంఖ్యాకుల నొకే క్షణంలో భస్మరాశిగా మార్చివేసినవి! అంతటితో శాంతించక అవి కువలయాశ్వుని మీది మీది కురికినవి. అయితే ఆ మహీజాని దాని కేనూత్రయం అలజడి పడక తన యోగశక్తివల్ల అంతులేని జలరాశి ఉత్పాదించి మరు క్షణంలోనే ఆ అగ్నిజ్వాల యావత్తు చల్లార్చి ఉదంకుని కెంతో ఉల్లాసం కలిగించాడు. తిరిగి మహోత్సాహంతో చెలరేగి బ్రహ్మాస్త్రం ప్రయోగించి దుంధుని సంహరించి అతని భీకర శరీరం మహర్షి ఉదంకునికి చూపుడువేలెత్తి నిర్దేశించాడు.

ఆ ఋషివర్యు డా సంఘటన కెంతో ఆనందించి మహనీయు సామ్రాజ్యము, పుణ్యకార్యశక్తి, శౌర్యవిజయము, అటుపిమ్మట మహోత్తమ స్వర్లోకప్రాప్తి నరులాగా అనుగ్రహించి యుద్ధ భూమిలో మరణించిన అతని కుమారుల కందరికి శాశ్వత స్వర్గ సౌఖ్యం ప్రసాదించాడు. కువలయాశ్వుడా వరా లందుకొని అమందానందభరితుడై ఉదంకుమునిని వీడ్కొని స్వకీయ రాజధానికి తరలి పోయినాడు. ఆతని తనయులు ముగ్గురిలో జ్యేష్ఠుడు వంశకర్త అయి పైతృక సామ్రాజ్యం పరిపాలించాడు. ఆపైన క్రమశః అతనికి పార్యశ్వుడు, అతనికి కుంభుడు, ఆ మహీజానికి సంహితాశ్వుడు జన్మించారు. ఆనరేశ్వరునికి అకృతాశ్వుడనీ కృతాశ్వుడనీ కుమారు లిద్ద రుద్భవించారు. అకృతాశ్వునికి ప్రసేనజిత్తు. ఆతనికి యువనాశ్వుడు ఆ నరపతికి మాంధాత సముద్భవించారు. శశిబిందువన్న నరనాథుని పదికోట్లమంది కొడుకు లుదయించారు. వా రందరికన్న మున్ముందుగా జన్మించిన బిందుమతి అన్న కన్యకామణి ఆ మాంధాతృ చక్రవర్తికి పట్టపురాణి అయినది. ఆ మాంధాత మహనీయు పరాక్రమశాలి. ఉదయార్కునితో తుంగాగణాలిన మహోజ్జ్వల తేజశ్శాలి. ఉదయాస్తమయ శైలాల పర్యంతము వ్యాపించిన అఖండ ధరణీ సామ్రాజ్యం మహనీయు వైభవంతో పరిపాలించిన నిర్వక్ర పరాక్రమఖని. పురుకుత్సుడనీ, ముచికుందుడనీ ఆతని కిద్దరు తనూజులు. వారిలో పురుకుత్సుడు మహిళా స్వరూపిణి నర్మదాదేవిని వివాహమాడిన పిదప ప్రసిద్ధుడన్న కుమారుడు జన్మించాడు. ఆతనికి సంభూతు డుదయించాడు. ఆతని తనూజుడే సుధన్వుడు. ఆతనికి సూర్యారుణుడన్న తనయు డుద్భవించాడు. ఆ మహోదార జత్తర కోసలాల కధీశ్వరుడై జగజ్జేగీయమాన కీర్తి గడించుకొన్నాడు.

సశేషం

పంచమహా పురుషయోగములు :

రుచకయోగము-3

శ్రీ దివాకరుని వెంకటసుబ్బారావు

తులం:—కుజుడు తులయందున్న జాతకులు స్త్రీలకు, మిత్రులకు, గురువులకు అనుకూలు రగుదురు. భార్యా సుఖము గలుగవచ్చును. ధనార్జన యుండునుగాని సద్వినియోగముకాదు. వారు విశ్వాసహీను లగుదురు. దృష్టి ఫలములు పుష్కలమందు వలెనుండును. కుజుడు లగ్న సప్తమ రాజ్యములందున్న రాజయోగము. కోణములందు కొంచెము తక్కువ. దుస్థానములందు యోగింపడు. ధన లాభస్థితి సామాన్య యోగము. రవి, కుజుల సంబంధము సప్తమమందు తప్ప ఇతర కేంద్ర కోణములందు శుభము. గురునితో కలసి కేంద్రగతుడైన శుభము. బుధ సంబంధము కూడ గురునితో కూడిన కుజునకు శుభము. కేంద్ర కోణములందు అందునూ సప్తమ రాజ్యములందు ఛాయాగ్రహ సంబంధము మంచిది. కుజునకు రవి, బుధ, శనుల సంబంధముచే జాతకునకు బహుధనప్రాప్తి గలుగును. వీరితో చంద్రుడు గూడ చేరిన రాజయోగము. కుజ, బుధులు సింహమందుండి శని దృష్టి నొందిన రాజయోగము.

వృశ్చికము:—స్వక్షేత్ర గతుడగు కుజునిచే భూమి, కుటుంబము, వ్యాపారము కార్యదక్షత, పాప కర్మాసక్తి గలుగుచున్నవి. ఇతర గ్రహ దృష్టు లొసగు ఫలములకు మేషమందువలె చూచుకొనవలెను. కుజుడు గురు స్థానగతుడైన యోగింపడు. కేంద్ర కోణస్థితి యోగము. బుధ సంబంధముచే భాగ్యమందుతవ్వ, ఇతర కేంద్ర కోణములందు కుజుడు కొంత తక్కువ యోగమిచ్చినను, బుధదశయందు అధియోగము, ప్రాప్తించును. వీరి కలియికకు దుస్థానములందైన అవయోగ కారణమగుచున్నది. కేంద్రములందు కుజునకు రాహు, కేతువుల సంబంధము అత్యంత శుభప్రదము. గురు చంద్రులకు చుధ్యస్థుడై మూలత్రికోణమందు ఉచ్చ రవితో కూడిన కుజుడు యోగప్రదుడు. ఏకాశదమందున్న కుజుని గురువు చూచిన ఇతని దశ యోగించును.

ధనస్సు:—ధనుర్గతుడగు కుజుడున్న జాతకులు కష్ట సుఖముల సమానముగా ననుభవించుచున్నారు. మిత్రుల నాదరించుచూ శత్రువుల జయింతురు. రవి, కుజుల కలియక పంచమ స. మములందు పాప ఫల మిచ్చును. కేంద్రములందు కొంచెము తక్కువ. వీరికి కోణములందు పరివర్తన గల్గిన పాప ఫలముల నిత్తురు. లాభస్థానములందైన సామాన్య యోగము ప్రాప్తించును. 3, 6, 8 లందు రాజయోగము. ధన స్థానమందు శూన్యము. కుజుని కోణస్థితి యోగ మివ్వదు 6, 8, లందున్న కుజుడు కొంతవరకు యోగప్రదుడు. 12 నందు తక్కువ. కేంద్ర స్థితి ఫల మివ్వదు. శుక్ర, చంద్రులతోకూడి కేంద్రము లందుండుడు మంచిది. కోణములందు ఇతరులతో కలియుట కొంత శుభము. పాప స్థానములందు రవి సంబంధము శుభము. శని సంబంధము పాపము. గురు క్షేత్రము లందున్న కుజుని రవి చూచిన ప్రఖ్యాతి గల్గునుగాని జాతకుడు క్రూర స్వభావుడగును. చంద్ర దృష్టి విద్య నొసగి, రాజ యోగమునకు హేతువగును. బుధ దృష్టిచే విద్యాధిక్యత గల్గును. గురు దృష్టిచే ధనము ప్రాప్తించినను సౌఖ్యములుండవు. శుక్ర దృష్టి ఉత్తమము. శని దృష్టి పాపము. భాగ్యరాధిపతుల సంబంధము గలిగిన కుజుడు కేంద్ర కోణములందున్న అత్యంత అవయోగమిచ్చును. చంద్ర సంబంధముచే కుజ దశ అనుకూలింపరున్నచో సంపదదశ ఫలించును. శుక్ర సంబంధ మైతే సామాన్య యోగహేతువు. పాప స్థానములందైన కుజుడు యోగమిచ్చునుగాని శుక్రు డివ్వడు. కేంద్రకోణములందు రాహు, కేతువుల సంబంధముచే కుజుడు అత్యంత యోగ ము ల నిచ్చుచున్నారని, కుజ, రాహువులు తృతీయ భాగ్యము లందున్న శుభము. కుజ, శుక్రులకు లాభ వ్యయములందు పరివర్తన గలిగిన కుజ దశ బాగుగా యోగించునుగాని ద్వికళత్రయోగము విద్యాక్షీణత, పుత్రహీనత సంభవించును.

మకరము:—స్వోచ్చ నొందిన కుజుడు, ధనము, పూజ్యత, స్వతంత్రము, ఖ్యాతి శ్రమనడవడి, శౌర్యముల నిచ్చి జాతకుని రాజసమానుని చేయును. శని క్షేత్రము లందున్న కుజుని రవి, చంద్రులు చూచిన జాతకుడు సంపన్నుడగును. బుధ దృష్టి అశుభము. గురు, శుక్రుల దృష్టిచే సర్వ సుఖముల నొందును. శని దృష్టి ఆదృష్ట హేతువైనను సుఖమునివ్వదు. వి సంబంధము పాప స్థానములందు అవయోగమిచ్చును, కేంద్ర కోణములందు శుభము. గురునితో కలసి కుజుడు కేంద్రములందున్న మంచిదిగాని మకరమందు గాదు. వీ రిర్వురూ ఉచ్చ నొందిన యోగభంగమగును. కర్కాటము, గురుని కుచ్చస్థానము. పునర్వసు, పుష్యమి ఆశ్లేష నక్షత్ర యుక్తమైన కర్కాటము గురు, శని, బుధుల నక్షత్ర యుక్తమైనది. ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ట యుక్తమైన కుజ ఉచ్చ స్థానమగు మకరము రవి, చంద్ర కుజ నక్షత్ర యుక్తమైనది. మకరమందు స్వనక్షత్ర గతుడైన కుజుడు బలము గలిగి కర్కాటమందు బుధ నక్షత్ర గతుడగు గురునితో పరస్పర వీక్షణ గల్గిన పాపము సంభవించుట అనుభవము. దీని హేతువులు రాబోవు వ్యాసములందు విశద పరుపగలను. గాన కుజ గురుల పరస్పర వీక్షణ వారున్న నక్షత్రాధిపతులు ననుసరించి శుభాశుభముల నిచ్చునని గ్రహింపవలెను. గురు, రవులు మిత్రులని అనేక గ్రంథములందు చెప్పబడి యున్నది. గాని వీరి మిత్రత ఎంత వరకో సమగ్రముగా పరిశీలించిన వీరు చెప్పబడినంత మిత్రులుగారు. ఈ విషయము గూడ రాబోవు వ్యాసములలో విశదీకరింపబడును. అందుచే ఉచ్చ నొందిన గురు, కుజుల పరస్పర వీక్షణ ఎక్కువ శుభప్రదమగాదని మాత్రము గ్రహించిన ప్రస్తుతాంశమునకు చాలును. బుధునితో కూడిన కుజుడు 4, 7, 10 కేంద్రములందు మంచి యోగమిచ్చును. చంద్ర సంబంధముచే ఈ యోగ మదెక సుగును. వక్ర, కుజునకు రాహు సంబంధము శుభము. కుజుని కేంద్ర కోణ స్థితి రాజయోగము. దుస్థాన స్థితి యోగ మివ్వదు. కుజ స్థితి ధనయోగము. రవి, కుజ, గురులు కేంద్ర కోణములందున్న కుజ ఫలములు కొంత తగ్గును. స్వోచ్చనొందిన కుజుని స్వక్షేత్ర గతుడగు చంద్రుడు జూచిన రాజయోగము.

కుంభము:—కుజుడు లగ్నమందున్న జాతకులు దుఃఖము లనుభవింతురు. దుర్జనులచే సేవింపబడుదురు. అవసానకాలమందు కష్టములనుభవింతురు. దుస్థానములందున్న కుజుడు యోగప్రదుడుగాడు. కేంద్ర కోణములందు కుజుడు భాగ్య రాజ్యములందున్నదూ వారికి పరివర్తన గలిగినవూ వీరు ఇతర కేంద్ర కోణాధిపతులతో కలసినవూ, బుధునితో కలసినను మంచి యోగము ప్రాప్తించును. కేంద్రములందున్న కుజునకు చంద్ర సంబంధము గలిగిన అత్యంత రాజయోగప్రాప్తి. దుస్థానములందు వీరి కలియక అవయోగమిచ్చును. ఈ లగ్న జాతకులకు కుజ, రాహు సంబంధము, కుజ, కేతు సంబంధము శుభము. వీన రవితో చేరిన కుజదశయందు అధిక కష్టములు గలుగును. కేంద్రములందు గురుడుండగా మిథునమందు కుజ డుండిన అధిక ధన లాభము. లగ్నమందున్న గురు కేతువులను కుజుడు జూచిన అన్యస్త్రీ సంపర్కము ప్రాప్తించును.

మీనము:—మీగ లగ్న గతుడగు కుజుడు దుఃఖములు, అల్ప సుఖముల నిచ్చును. ఈ లగ్నమునకు కుజుని కేంద్ర కోణస్థితి పాపము. దుస్థానములందున్న రాజయోగము. 3 నందు సామాన్యము. లాభమందున్న రాజయోగ మివ్వడు. మూలత్రికోణ గతుడగు కుజుడు ధనలాభ మిచ్చునుగాని రాజయోగములేదు. ధన లాభములందున్న శని సంబంధము మంచిది. రాజ్యకేంద్ర మందీ సంబంధము తక్కువ యోగమిచ్చును. గురు సంబంధము గల్గిన కుజుడు బుధ, చంద్రులతో కలసి కేంద్రకోణగతుడైన అవయోగము. రవి, కుజుల కేంద్రస్థితి శుభము. కుజుడొక్కడే స్వక్షేత్రములందుగాని, ఉచ్చ యందుగాని, బుధ క్షేత్రములందుగాని అష్టమ మందుగాని యుండుట మంచిది. దివచయ స్థితి గూడ శుభము. స్వద్రేక్కాణ నవాంశ లందు, స్వక్షేత్రములందు, శని క్షేత్రము లందు లగ్నమందు వక్రించినచో దశమ మందు రాశ్యారంభమున నుండినచో బలాధికుడై సుఖముల చేకూర్చును.

రుచక యోగ కారకుడగు కుజుడు తమోగుణమునకు, అగ్నికి అధిపతి, అగ్ని స్వభావముగల పురుషులు శూరులు, కలహించువారు, కృశించిన శరీరము కలవారు, విద్వాంసు, భోజనప్రియులు. కుజుడు బలవంతుడైన, జాతకులు కాంతిగలవారగుదురు. ప్రచండ సేనాపర్యము శత్రుజయము, పరాక్రమము, భూసంపాదన, సర్వ కార్యసిద్ధిగల వారగుదురు. రుచక యోగ ప్రాప్తిగల జాతకుడు స్వచ్ఛమైన కాంతి, ఉదారత, త్యాగము, ధనము, సర్వ సుఖములు గలవాడై 70 సంవత్సరములు జీవించును. వృషభ, కుంభములందు జననమొంది, రుచక యోగ ప్రాప్తి గలిగిన చంద్రునకు కేంద్రములందు 2, 10 11 అధిపతులలో నొకరైనను గల జాతకులు అఖండ సామ్రాజ్యాధిపత్య మనుభవింతురు. వీరిని మండలకులా పురుషులు సేవింతురు. మండలములు మంత్రి విద్యలందు నేర్పరులు. వృద్ధ లక్షణములు గలవారు. సత్య సంధక యుక్తుల నెరిగినవారు. దైవ బ్రాహ్మణ భక్తి గలిగి యోగాభ్యాసము లందు ప్రీతి గలవారు. గొప్ప మేధావులు.

ఈ మహా పురుష యోగ ప్రభావ మరయుటకు (1) లగ్నరాశి తత్వ వివరణ (2)

నాగయ్య షష్టిపూర్తి

మదరాసు, మే 8 : శతాధిక చిత్రాల్లో నటించిన ప్రముఖ నటుడు చిత్తూరు వి. నాగయ్య షష్టి పూర్తి ఉత్సవం, ఇటీవల సుంగంబాకంలోని ఎస్. ఏ. సి. హాలువద్ద జరిగింది.

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా పాదపూజతో ప్రారంభమైన ఈ ఉత్సవం సిద్ధార్థ్ తో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా ఆశీర్వచనాలతో జయప్రదంగా సమాప్తమైంది.

చలంగు భార్యావియోగం

మదరాసు, మే 8 : తెలుగు నటుడు ఎస్. వి. చలం భార్య శ్రీమతి రమణమ్మ ఏప్రిల్ 30 న వళ్లూరి మదరాసు జనరల్ ఆస్పత్రిలో మరణించింది. శ్రీమతి రమణమ్మ వయస్సు 20 సంవత్సరాలు. ముగ్గురు బిడ్డల తల్లి.

* సిటీ సినిమాలు *

ప్లాజా - మద్రాసులో
ఆదివారం నేటి 10-5-64 ఉ॥10 గం॥ లకు
ఎం. ఎల్. ఏ. (తెలుగు)
సావిత్రి, జగ్గయ్య రమణమూర్తి, రమణారెడ్డి
మొదలగువారు నటించిన చిత్రం

కృష్ణవేణి థియేటర్ - మద్రాసు
టి.నగర్ బస్ టర్మినస్‌వద్ద. ఫోన్: 42151
10-5-64 ఆదివారము ఉ॥ 10 గంటలకు
"ఋణానుబంధం"
(తెలుగు)
నాగేశ్వరరావు, అంజలీ, రేలంగి
మొదలగువారు నటించిన చిత్రం

శ్రీ కృష్ణా టాకీస్, పింట్, మద్రాస్-21
10-5-64 ఆదివారం ఉ॥10గం॥కు
భరణీ పిక్చర్సు
'విప్రనారాయణ' (తెలుగు)
నటీనటులు: నాగేశ్వరరావు, భానుమతి, రేలంగి

నేడే చూడండి
మద్రాస్-ప్రభాత్‌లో
3 వ వారం

జగపతి పిక్చర్స్
ఆత్మబలం
నిర్మాత : రాజేంద్రప్రసాద్
డైరెక్షన్: వి. మధుసూదనరావు

షమ్మీకపూర్ మరొక అందాల నటి షర్మిలాటాగూరు తో జంగ్లీ, ప్రొఫెసర్ చిత్రాలను మరిపించే నటనలో మరొక ఈస్టమన్ కలరు చిత్రం
శక్తి ఫిల్మ్స్ వారి "కాశ్మీర్-కి-కలి"

మరియు ప్రాణ్, నజీర్‌హుస్సేన్, ధుమాల్, జనూస్‌కుమార్ వగైరా.
దర్శకుడు: శక్తిసామంత్ - మ్యూజిక్: ఒ. పి. నయ్యర్ - కెమెరా: వి. యన్. రెడ్డి
త్వరలో: విజయవాడ ... శేష్ మహల్
గుంటూరు ... నాజ్ లిటిల్ బిగ్ థియేటర్
—పూర్ణా రిలీజ్—

కాగధ్

ఆధునిక పోకడలలో ఘనాచ్ఛాదన కళ్ళికలతో సరికొత్త కొత్తదనాలతో శోభాయమానంగా జాన్ సంచిక ధర రూ. 20 కే వెలువడుతోంది. అతిథి పాఠకులకు అదనపు మానాలనూ అభ్యర్థనలనూ పురస్కరించుకుని వారి సౌకర్యం కోసం కాపీ వెల 60 న. పై. అనుగు 50 న. పై. లకు తగ్గిస్తున్నాము. జాన్ కాపీలకు ఏజంట్లు ఈ నెల 15 వ తేదీలోగా బుకింగ్‌లో మనీ పైకం పంపారి. అలా పంపనివారికి కాపీలు పంపలేము. ఇదివరకు ప్రాంతాలలో అడ్వాన్సుగా అన్నాయి చేసిన కొత్తవారికి పంపుతాము. కాగా ఏజంటుగారు మరి ఏజంటు ఎవరూ వెంటనే సమాచారించగలరు. సంచిక వెలువడిన తర్వాత కాపీ కూ అదనం కాపీ కూ రెమిట్రెన్సు యివ్వడంవల్ల ప్రయోజనం ఉండదు. కాబట్టి కాపీలు ఒకేసారిగా ముందుగా పైకం చేరాలి. ఏజంట్లు తమ దగ్గర నిలవ కనిపించిన పోను పైకం పంపిన వారికి కాపీలు పంపగలము. శాంపిల్ కాపీలు కావలసిన వారు పంపి మరి రూ. 7-50.

జాగధ్ మద్రాసు - 17.

"రాముడు - భీముడు" లో రామారావు, జమున.

చలనచిత్ర వార్తలు

తమిళంలో నర్తనశాల

మదరాసు, మే 8 : అఖిల భారత స్థాయిలో రెండవ ఉత్తమ చిత్రంగా రాష్ట్రపతి యోగ్యతా పత్రాన్ని సాధించిన 'రాజ్యం పిక్చర్సు' వారి 'నర్తన శాలను' ఉషా ఫిలింసు వారు తమిళంలో డబ్ చేశారు.

సువర్ణ దక్షిణామూర్తి సంగీతం నిర్వహించిన ఈ తమిళ చిత్రంలో సుశీల, జానకీ, సీర్‌తలి గోవిందరాజన్, పాటలు పాడారు.

జెమినీ 'జిందగీ' తెలుగు చిత్రం

మదరాసు, మే 8 : జెమినీ వారు హిందీలో నిర్మించిన 'జిందగీ' తెలుగు అనుకృతి చిత్రానికి వేదాంతం రాఘవయ్య దర్శకత్వం వహిస్తున్నారు.

ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, ప్రభృతులు నటిస్తున్న ఈ చిత్రానికి విశ్వనాథం, రామమూర్తి జంట సంగీతం కూరుస్తున్నారు.

ఉత్తమ ఆంధ్రేషియన్ నటుడు రంగారావు

జకార్తా, మే 8 : తృతీయ ఆంధ్రేషియన్ చలన చిత్రోత్సవాలు అధ్యక్షుడు సుకర్నోచే అవార్డుల ప్రదానంతో గతవారం ఇక్కడ జయప్రదంగా పరిసమాప్తమైనాయి.

ఈ అవార్డులు 1955 లో జరిగిన ప్రథమ ఆంధ్రేషియా మహాసభ, కాంగో ప్రధాని స్వర్గీయ లుముంబా పేర్లమీదుగా ఏర్పాటైనాయి.

అత్యుత్తమ నటునికి ఉద్దేశించబడిన అవార్డు, అఖిల భారత స్థాయిలో రాష్ట్రపతి యోగ్యతా పత్రాన్ని గెల్చుకున్న తెలుగు చిత్రం 'నర్తనశాల' లో కీచకపాత్ర ధరించిన శ్రీ ఎస్. వి. రంగారావుకు బహూకరించబడ్డది. ఈ చిత్రానికి ఉత్తమ సినిమాటోగ్రఫీ బహుమతి గూడా లభించింది.

హైదరాబాదులో తొలి మరాఠీ చిత్రనిర్మాణం

హైదరాబాద్, మే 8 : ప్రప్రథమంగా హైదరాబాదులో తయారు కానున్న మరాఠీ చిత్రం 'ధర్మపత్ని' లో సి. రామచంద్ర సంగీతాన్ని కూర్చటంతోపాటు నటుడుగా గూడా వెండితెరకు పరిచయం అవుతున్నారు. ఈ 6 న ఇక్కడ ప్రారంభించబడిన ఈ చిత్రంలో కామినీకౌదం, కాశీనాథ్ ఘూటేకర్‌లు ప్రధాన భూమికలు నిర్వహిస్తున్నారు.

మరాఠీలో "ఈడు - జోడు"

అనుపమా ఫిలిమ్సువారు తెలుగులో తీసిన "ఈడూ-జోడు" సాంఘిక చిత్రాన్ని మరాఠీలో సిర్డ్ ఫిలిమ్సువారు తీయబోతున్నారు. హైదరాబాదులోని సారథిస్టూడియోస్‌లో ఈ వేసవిలో షూటింగ్ ప్రారంభమవుతుంది. నిర్మాత. బాలా లుల్లా; దర్శకుడు: గోవిందు గనేకర్; సంగీతం: సి. రామచంద్ర; ప్రధాన పాత్రలు: కాశీనాథ్ గనేకర్, కామినీకదం. ఆంధ్రలో మరాఠీ చిత్రం నిర్మించడం ఇదే ప్రథమం.



"నవగ్రహపూజామహిమ" లో నర్తకి లీల

"శ్రీ పరమేశ్వరి"

నెల్లూరు జిల్లా సూళ్ళూరుపేటలో వేంచేసి ఉన్న "శ్రీ వెంగాళమాత పరమేశ్వరీ దేవి" బ్రహ్మోత్సవమును వెప్సర్స్, యస్ కల్యాణరావు అండ్ కంపెనీ, వారు 26—4—64 న తేదీ నాడు శ్రీ పరమేశ్వరీ అమ్మవారిని అతి వైభవంగా అలంకరించి, బ్రహ్మాండమైన "బాణాసంచా" కాల్పుల మధ్య సుందరంగా అలంకరింపబడిన "గజారోహణం" నాల్గు రకముల వాయిద్యముల నడుమ 50 వేలు, జన సమూహంతో, "సింహవాహనం" పై ఎదురుగావస్తున్న "మహిషాసురుని" పది అవతారములను శ్రీపరమేశ్వరి దేవి విచ్ఛిత్తి వధించుట...వేడుకలు, వగైరా 1000 అడుగులు షూట్‌చేశారు. ఫోటోగ్రాఫీ: శ్రీ ఆర్. విజయరాఘవన్, ప్రొడ్యూసర్—డైరెక్టర్: శ్రీయస్. దుర్గారావు.

* * *

'ఏక్ నహీరా ఏక్ ఔరీరా' చిత్రానికి నరేశ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇకను ప్రముఖ నటుడు రాజేంద్ర కుమార్ తమ్ముడు. ఫిరోజ్ ఖాన్—కుంకుం ప్రధాన పాత్రలు ధరిస్తున్నారు.

భారతచిత్రాల ఎగుమతి వ్యాపారమండలి సూచనలు

మదరాసు, మే 8 : భారత సినీ చిత్రాలను ఇతోధికంగా ఎగుమతి చేయటానికి ఎదురొస్తున్న సమస్యలు వ్యాపార మండలి ఇటీవల ఇక్కడ జరిపిన సమావేశంలో సమీక్షించింది. ఫిల్ముల ఎగుమతికి ఎగుమతి దారులచే కుదుర్చు కొనబడిన కాంట్రాక్టుల నన్నిటినీ భారత సినీ చిత్రాలు ఎగుమతి సంస్థ సమీక్షించాలని మండలి సూచించింది. తయారులో ఉన్న ఎన్నిక చేసిన చిత్రాలు ఎగుమతి హక్కులను స్వీకరించటం ద్వారా సమర్థులైన నిర్మాతలకు ఈ సంస్థ మద్దతు ఇవ్వాలని గూడా వ్యాపార మండలి సమావేశం ఒక సూచన చేసింది. ఫిలిం డాక్యుమెంటరీలను ముఖ్యంగా టెలివిజన్ మీద వాణిజ్య ప్రసారాలలోను ఉపయోగించటానికి అనువైన వాటి ఎగుమతికి మంచి అవకాశం ఉన్నట్లు భారత సినీ చిత్రాలు ఎగుమతి కార్పొరేషన్ అధ్యక్షుడు వెల్లడించారు.

1963—64 లో భారత చిత్రాల ఎగుమతి ద్వారా రు. 795 కోట్లు లభించాయనీ, ఇంత మొత్తం ఇదివరలో ఎన్నడూ ఒనగూడలేదనీ ఆయన చెప్పారు.

ఆ క్రిందటి సంవత్సరం ఎగుమతుల కంటె ఇది రు 81 కోట్లు అధికం. అయితే ఆఫ్రికన్ దేశాలకు మన ఎగుమతులు పడిపోయినందుకు అయిన ఆందోళన ప్రకటించారు.

అంతర్జాతీయ వ్యాపార శాఖ మంత్రి శ్రీ మనుభాయ్‌షా ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

థియేటర్లు జాతీయం :

చలనచిత్ర పరిశ్రమలో తెల్కలోచేసిన దొంగదాటు సంపదను నిరోధించాలంటే థియేటర్ల జాతీయం ఒక చక్కని మార్గమని ప్రభుత్వానికి పలువురు ఫిలిం జర్నలిస్టులు ఒక విజ్ఞప్తి చేశారు. అందులో ఇంకా ఇలా సూచించారు.

"థియేటర్లను మూడు రకాలుగా వర్గీకరించాలి. 30 విండ్లుగా నడుస్తున్న వాటికి 20 శాతం 20 విండ్లనుంచి నడుస్తున్న వాటికి 30 శాతం, 10 విండ్లనుంచి నడుస్తున్న వాటికి 40 శాతం—వికర వసూళ్లలో ఇన్సాలి. అంతకు మించరాదు. ఆంధ్రలో సుమారు 300 థియేటర్లున్నాయి. వీటి నిర్వహణకు రిటైర్డు ఉద్యోగుల సేవలను వినియోగించుకోవచ్చు. రోజుకు రెండే ప్రదర్శనలుండాలి. ఆ విధంగా ప్రజారోగ్యం కాపాడాలి. రాత్రి 10 గంటల లోపు రద్దుచేయాలి. దానివల్ల దారికాచి కొట్టడం, ఇతర దుష్టశక్తులు, నివారింపబడవచ్చు."

ఈ విజ్ఞప్తిపై శ్రీయుతులు కుభుమూర్తి, పి. వి. రమణమూర్తి, గొట్టిపాటి శ్రీరామారావు, శ్రీ కృష్ణ, పెద్దమన్నాటి కుటుంబరావు ప్రభృతులు సంతకాలు చేశారు.



సుగంధి పిక్చర్స్
హైదరాబాద్ సమర్పించు



"వాగుడు మూతలు" లో రామారావు - సరోజాదేవి

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Actin gEditor: P. SriRamulu, Phone: Madras: 22244&21747. Hyderabad.42703.